# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 20 నవంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 193 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం ,కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:19 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృధా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఇంటిలిజెన్స్ చీఫ్‌గా తులసీ గబ్బార్డ్

న్యూఢిల్లీ,నవంబర్19(ప్రజాజ్యోతి): త్వరలో అమెరికాలో ఏర్పాటు కాబోయే ట్రంప్ ప్రభుత్వంలో ఓ మహిళ నియామకం పాకిస్థాన్‌ను భయపెడుతుంటే.. భారత్‌ను సంతోషపెడుతోంది. ఆమే తులసీ గబ్బార్డ్. నూతన కార్యవర్గంలో అగ్రరాజ్య నేషనల్ ఇంటెలిజెన్స్ అధిపతి. ఆమె ఉగ్రవాద చర్యలకు పూర్తిగా

## ఫోన్‌ట్యాపింగ్ కేసు..

**హైకోర్టును ఆశ్రయించిన శ్రావణ్ కుమార్**

హైదరాబాద్,నవంబర్19(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు మళ్లీ తెరపైకి వచ్చింది. గత కొంతకాలంగా ఈ కేసులో విచారణ కొనసాగుతూనే ఉంది. తాజాగా పలువురు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు పోలీసులు నోటీసులు ఇవ్వడంతో మరోసారి హాట్ టాపిక్ గా మారింది. ఈ కేసులో ఓ మీడియా ఛానెల్ ఎండీగా ఉన్న

మిగతా 2లో..






# కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

## రెగ్యులరైజ్ జీవో 16 కొట్టివేత

### క్రమబద్ధీకరణ రాజ్యాంగ విరుద్ధమని వెల్లడి

### రెగ్యులరైజేషన్‌కు వ్యతిరేకంగా కోర్టుకు ఎక్కిన నిరుద్యోగులు



తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ జారీ చేసిన జీవోను హైకోర్టు రద్దు చేసింది. సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. ఇప్పటికే క్రమబద్ధీకరణ అయిన ఉద్యోగులను తొలగించ వద్దని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇక ముందు భర్తీ చేసే ఉద్యోగాలన్నీ చట్ట ప్రకారం చేయాలని తెలిపింది. రాష్ట్రంలో ఇక నుంచి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయకుండా నోటిఫికేషన్ల ద్వారా మాత్రమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది

12లో



# అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం

## కిరాయిమూకలతో చెలరేగితే చండాడుతాం

## దుర్బుద్ధి పనులను మారుకోకుంటే జైలుకు తరలిస్తాం

- కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి ప్రజల్లోకిరావాలి
- తెలంగాణను అప్పులతో ముంచారు
- తాగుబోతుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనుడు
- మహిళల అండతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు
- వారి అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం
- వరంగల్‌ను ప్రముఖ నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇక్కడ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం
- వరంగల్ వేదికగా విజయోత్సవ సభలో సిఎం రేవంత్
- మహిళలకు రూ.లక్ష కోట్ల వడ్డీలేని రుణాలు
- సోలార్ పవర్‌ప్లాంట్లను ఏర్పాటుచేసే అవకాశం
- లక్ష్యాధికారులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం
- వరంగల్ వేదికగా మహిళలకు డిప్యూటీ సీఎం వరాలు

భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు.

వరంగల్,నవంబర్19(ప్రజాజ్యోతి): తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తే జైల్లో పెడతాం అని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కుట్రలు కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోలేరని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను దోచుకున్న సొమ్ముతో కిరాయిమనుషులతో అడ్డుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీపై, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే పనులు చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆర్ అనే మొక్కను తెలంగాణ గడ్డపై మళ్ళీ

మిగతా 2లో..


## నింగిలోకి దూసుకుపోయిన జీశాట్-20

**నింగిలోకి మోసుకుపోయిన ఫాల్కన్ 9 రాకెట్**

**విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో రూపొందించిన అత్యంత అధునాతన సమాచార శాటిలైట్ జీశాట్-20 నింగిలోకి దూసుకుపోయింది. స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్ 9 రాకెట్ ఈ జీశాట్-20ను నింగిలోకి మోసుకుపోయింది. అమెరికాలోని ఫ్లోరిడా కేప్ కెనావెరల్ వేదికగా ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. సుమారు 34 నిమిషాల పాటు ప్రయాణించిన తర్వాత ఉపగ్రహాన్ని కక్షలోకి ప్రవేశ పెట్టారు. కాగా, 4700 కిలోల బరువున్న ఈ ఉపగ్రహాన్ని మన రాకెట్‌లు తీసుకెళ్లేందుకు సాధ్యపడలేదు

మిగతా 12లో..



## రష్యాపై ఉక్రెయిన్ క్షిపణులతో దాడులు

న్యూఢిల్లీ,నవంబర్19(ప్రజాజ్యోతి): ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో కీలక పరిణామం సంభవించింది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ రష్యాలోని సుదూర ప్రాంతాల్లో దాడి చేసిందుకు వీలుగా %ూూాజమీా% క్షిపణుల వాడకానికి అనుమతి ఇచ్చాడు. తాజాగా ఉక్రెయిన్ అన్నంత పనిచేసింది. రష్యాలోని పలు ప్రాంతాలపై %ూూాజమీా% క్షిపణులతో దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఈ పరిణామంలో ఉక్రెయిన్ మరింత సంక్షోభంలో చిక్కుకోబోతోంది. రష్యా

మిగతా 2లో..

## అక్రమాలు కూల్చడమే కాదు...

**చెరువుల రక్షణకూ కఠిన చర్యలు**

**హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి**

సంగారెడ్డి,నవంబర్19(ప్రజాజ్యోతి): అక్రమకట్టడాలు కూల్చివేతలే కాదు..కబ్జా చేసిన చెరువులను పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. వెంకరమణ కాలనీ, శంభుని కుంట, అమీన్‌పూర్ పెద్ద చెరువు, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ, పద్మరావు నగర్ సరిహద్దు

మిగతా 2లో..

## ఇందిరకు ఘనంగా నివాళి

**నివాళి అర్పించిన రాహుల్, ఖర్గే**

న్యూఢిల్లీ,నవంబర్19(ప్రజాజ్యోతి): మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం ఉదయం

మిగతా 12లో..



# మహిళా సంఘాల నేతలపై పోలీసుల దౌర్జన్యం

**దుస్తులు చించేసి లగచర్ల వెళ్లకుండా అడ్డగింత**

- రాష్ట్రపతి దృష్టికి లగచర్ల ఘటన
- అపాయింట్‌మెంట్ కోసం బీఆర్ఎస్ ప్రయత్నాలు
- లగచర్ల నిందితుడు సురేశ్ లొంగుబాబు
- కోర్టులో హాజరుపర్చిన పోలీసులు



మహిళా సంఘాల జేఏసీ నేతలపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఫ్యాక్ట్ ఫైండింగ్ కోసం వికారాబాద్ జిల్లాలోని లగచర్లకు వెళ్తుండగా బొమ్రాస్ పేట మండలం తుంకిమెట్ల గ్రామం వద్ద మహిళా సంఘాల జేఏసీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. పెనుగులాటలో మహిళా నేతల దుస్తులను పోలీసులు చించివేశారు. మహిళా సంఘాల జేఏసీ నేతలు సంధ్య, పద్మజా షా, ఝాన్సీ, అనసూయ, సజయ, సిస్టర్ లిస్సి, గీత సహా పలువురిపై

మిగతా 2లో..




# సంపాదకీయం

## హద్దులు దాటుతున్న రాజకీయాలు !

రాజకీయమంటే అర్థం మారిపోయింది. అధికారం కోసం నానాగడ్డి తినేందుకు నేతలు వెనకాడడంలేదు. కేవలం విమర్శలే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నారు. పరస్పర విమర్శల్లో పడి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అటు అధికార పార్టీ..ఇటు విపక్ష పార్టీలు పక్కన పెడుతున్నాయి.ఎంత తీవ్రంగా తిట్టి పోసుకుంటే అంత గట్టిగా రాజకీయాలు చేస్తున్నామని భావిస్తున్నారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు భ్రష్టు పట్టిపోతున్నాయి. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినా అవి హద్దులు దాటడమే వికృత పరిణామానికి పరాకాష్టగా చూడాలి. భాషను ఎలా వాడుకోవాలో తెలియడం లేదు. ఎత్తులు పై ఎత్తులు వేయడం అవసరమే కానీ అలవికాని భాషలో విమర్శలతో దాడులు చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. ఎదుటి వారి ఆస్తులపైనా, కుటంబంపైనా దాడులు చేసే స్థితికి నేతలు రావడం సరికాదు. ఎదుటివారు ఎంతగా రెచ్చగొట్టేలా చేసినా..అంతకు పదింతలుగా అలాంటి పంథానే ఎన్నుకోవాలి. కానీ దాడులతో కట్టడి చేయాలనుకుంటే సరికాదు. నేతలు హుందాతనం కోల్పోతున్నారు. విమర్శలు, ప్రతి విమర్శలు సహజమే అయినా అవి కూడా హద్దులు దాటుతున్నాయి. వాడరాని భాష వాడుతున్నారు. రాయరాని భాషలో మాట్లాడుతున్నారు. రాజకీయాల్లో గతంలో దాడులు, ప్రతిదాడులు ఎప్పుడూ ఉండేవి కావు. అడపాదడపా క్షేత్రస్థాయిలో స్వల్ప ఘటనలు మాత్రమే చోటు చేసుకునేవి. కానీ ఇప్పుడా పరిస్థితి కానరావడం లేదు. అధికార పార్టీ, విపక్ష పార్టీ అన్న తేడా లేకుండా దాడులకు, ప్రతిదాడులకు తెగబడుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. విమర్శలకూ ఓ హద్దు ఉండాలన్న ఇంగితాన్ని మరచి నేతలు ప్రవర్తిస్తున్నారు. తాజాగా మూసీ సుందరీకరణ, లగచర్ల, ఎపిలో రాజధాని, పోలవరం, విశాఖలో జగన్ అక్రమంగా నిర్మాణాలు వంటి విషయాల్లో నడిచిన డైలాగ్ వార్ కాస్తా దాడులకు దారితీస్తోంది. ఇది ముమ్మాటికీ అవాంఛనీయం. ఇలాంటి ఘటనలు జరగరాదు. అలాంటి పరిస్థితులకు రాజకీయ నాయకులు కారణం కారాదు. తెలంగాణలో ఏక్‌నాథ్ షిండే మాడల్ రాజకీయాలు చేస్తున్నారని బీజేపీపై విమర్శలు వస్తున్నాయి. బిఆర్ఎస్ రేవంత్ లక్ష్యంగా ఆయన పదవి ఊడిపోతుందని అంటున్నారు. లగచర్ల విషయంలో సామాన్యులకు నష్టం జరిగితే అడ్డుకోవాల్సిందే. విమర్శలను ప్రజలు ఆలోచించే విధంగా చేయాలి. నిజాలు ఉంటేనే మాట్లాడాలి.ఎలాంటి సంస్కార హీనత సరికాదు. ఎపిలోనూ ఇటీవల వైసిపి నేతల తీరు దారుణంగా ఉంది. ఐదేళ్లపాటు దాడులకు తెబడ్డారు. అక్రమంగా కేసులు బనాయించారు. నాయకులు యాత్రలు చేస్తుంటే అడ్డుకున్నారు. ఎక్కడ కాలు బయటపెట్టినా పోలీసులు నో చెప్పారు. సభలూసమావేశాలు నిర్వహించుకోకుండా చేసారు. కేసులు పెట్టి వేధించారు. విపక్షాలను అడ్డుకోవడం కోసం అనేక దుర్మార్గాల కు పాల్పడ్డారు. ఇప్పుడు ఎపిలో శాంతిభద్రతలు లేవంటూ గగ్గోలు పెడుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసంబ్లీకి వస్తామని అంటున్నారు. ఇంతకన్నా దారుణం ఉ ండదు. ఐదేళ్ల పాటు సిఎంగా చేసిన జగన్ నిబంధనలు తెలయకుండా,తన వైఫల్యాలను గుర్తించకుండా వ్యవహరిస్తున్నారు. గతంలో మల్లన్న సాగర్ విషయంలో నిరంకుశంగా వ్యవహరించి, రైతులపై కేసులు పెట్టిన బిఆర్ఎస్ ఇప్పుడు లగచర్ల విషయంలో నానాగడ్డీ కరుస్తోంది. ఫార్మాసిటీ పేరుతో బలవంతంగా భూములు లాక్కున్న కెటిఆర్ ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారు. అయితే ఎప్పుడైనా, ఎక్కడైనా భూసేకరణ మాత్రం బలవంతంగా సాగరాదు. సామాన్య ప్రజలకు నష్టం జరిగకుండా అడ్డుకోవాల్సిందే. సమస్యలను పెద్దవి చేసిచూపుతూ ..మొత్తంగా రాజకీయాల్లో హింసను జొప్పిస్తున్నారు. ఎవరిది పైచేయి అనేకన్నా అనేక సందర్భాల్లో అధికార పార్టీకి పోలీసులు వత్తాసుగా మారారు. దాడులకు తెగబడుతున్నా చూసీచూడనట్లుగా మిన్నికుంటున్నారు. మొత్తంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు శృతి తప్పుతున్నాయి. హద్దులు మీరుతున్నాయి. దాడులకు నేతలు తెగబడుతున్నారు. ఇది ఫ్యాక్షన్ తరహా రాజకీయం తప్ప మరోటి కాదు. వాంఛనీయం అస్సలు కాదు. ఇలాంటి వాటికి స్వస్తి చెప్పాలి. లేకుంటే ప్రజలు అయినా ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇక లగచర్ల విషయంలో ప్రభుత్వం పునరా లోచన చేయాలి. బలవంతపు భూసేకరణమాత్రంసరికాదు. తెలంగాణలో అనాగరిక రాజ్యం నడుస్తున్నదని, నియంతృత్వ పాలన కొనసాగుతున్నదని, ఏహోదా లేని సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి డిఫాక్టో సీఎంగా వ్యవహరిస్తున్నట్లు బిఆర్ఎస్ ఆరోపిస్తున్నది. తెలంగాణలో అరాచక పాలనపై ప్రధాని మోదీ సహా రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు మొత్తంగా బీజేపీ ఎందుకు స్పందించటం లేదని కేటీఆర్ నిలదీస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ సర్కార్ ఉన్నప్పుడు కూడా ఇలాంటి డిమాండ్‌లే వచ్చాయి. మరి ఆనాటి పాలనపైనా విచారణకు ఆదేశిస్తే మంచిదే. అమాయక పేదల పక్షాన బీజేపీ,బిఆర్ఎస్ నేతలు ఎందుకు సవతి తల్లి ప్రేమను ఒలకబోస్తున్నారన్నే ముఖ్యం. గిరిజనులపై పోలీసులే లైంగిక వేధింపులకు పాల్పడ్డారని బిఆర్ఎస్ చేస్తున్న విమర్శల్లో నిజాలను వెలికి తీయాలి. ఇప్పటికైనా కేంద్రానికి మనసుంటే ఈ ఘటనపై వెంటనే విచారణ చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి సరార్ చేసిన అఘాయిత్యాలపై బాధితులు మానవ హకుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్, మహిళా కమిషన్‌ను కలిసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషన్ల ద్వారా న్యాయం జరుగుతుందని బాధితులకు, తమకు విశ్వాసం ఉన్నదని కేటీఆర్ చెప్పారు. దాష్టీకానికి పాల్పడిన పోలీసులకు నోటీసులు ఇస్తారనే నమ్మకం తమకు ఉందన్నారు. 'లగచర్ల ఘటనను దేశ ప్రజాస్వామ్యం దృష్టికి తెస్తం.. రాజ్యసభలో మా ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులతో వివరించి తెలంగాణలో రేవంత్ బండారాన్ని ఎండగడుతం అని స్పష్టంచేశారు. అయితే సమస్యలను దృష్టికి తెచ్చే క్రమంలో ఎలాంటి అలజడులు, పరస్పర నిందా రోపణలు సరికాదు. రాజకీయాల్లో మంచి వాతావరణం కోసం అందరూ కృషి చేయాలి.

# మహారాష్ట్రలో నేడే పోలింగ్

### 288 స్థానాలకు పోటాపోటీ
### అన్ని ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
### వర్లి నియోజకవర్గంలో ఆసక్తికర పోటీ

ముంబై,నవంబర్19(ప్రజాజ్యోతి): మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒక 'మినీ' సంగ్రామాన్ని తలపించింది. ఆరు ప్రధాన పార్టీలు, ఆ పార్టీలకు చెందిన రాష్ట్ర, కేంద్ర అగ్రనేతల హోరాహోరీ ప్రచారంతో ఇక్కడ తీవ్ర ఉత్కంఠనెలకొంది. 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నవంబర్ 20న బుధవారం పోలింగ్ జరగనుంది. అధికార మహాయుతి కూటమి, విపక్ష మహా వికాస్ అఘాడి మధ్య పోటీ నువ్వా-నేనా అన్న రీతిలో ఉండనున్న నేపథ్యంలో ఓటర్లు తమ ఓటును వినియోగించుకోబోతున్నారు. ఎన్‌డిఎ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తుందని ప్రధాని మోడీ ధీమాగా ఉన్నారు. ఈ క్రమంలో పోలింగ్ కోసం ఎన్నికల సంఘం భారీగా ఏర్పాట్లు చేసింది. ఉద్యోగులు తమ సామాగ్రిని తీసుకుని ప్రత్యేక వాహనాల్లో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాకు చేరుకున్నారు. ప్రధానంగా 5 నియోజకవర్గాల పైనే అందరి దృష్టి నెలకొంది. ఇక్కడ పోటీ మహా సంగ్రామాన్నే తలపించనుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వర్లి నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన అభ్యర్థిగా మిలంద్ దేవర పోటీ చేస్తుండగా, ఉద్ధవ్ థాకరే శివసేన తరపున ఆయన కుమారుడు ఆదిత్య థాకరే బరిలో ఉన్నారు. మహారాష్ట్ర నవనిర్మాణ సేన నేత సందీప్ దేశ్‌పాండే సైతం తన అదృష్టం పరీక్షించుకుంటున్నాడు. సౌత్ ముంబై మాజీ ఎంపీ అయిన మిలంద్ దేవర అర్బన్ మిడిల్ క్లాస్ ఓటర్లపైనే ప్రధానంగా దృష్టి సారించారు. యూపీఏ-2 ప్రభుత్వంలో ఆయన సమాచార, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, షిప్పింగ్ శాఖ సహాయ మంత్రిగా కూడా పనిచేశారు. ఇక ఆదిత్య థాకరే 2019లో ఎన్నికల్లోకి అడుగుపెట్టి వర్లి నియోజకవర్గం నుంచి 89,248 ఓట్ల ఆధిక్యంతో ఘనవిజయం సాధించారు. కోవిడ్-19 సమయంలోనూ ఆదిత్య అందించిన సేవలకు మంచిపేరు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో కోవిడ్ పాజిటివ్ పేషెంట్ల అడ్మిషన్ వ్యవహారాలను స్వయంగా ఆయన పర్యవేక్షిస్తూ వచ్చాయి. వర్లిలో మహా నవనిర్మాణ సేనకు పెద్దగా ఓటర్ల బలం లేకున్నప్పటికీ స్థానిక సమస్యలను పరిష్కరించడంలో సందీప్ దేశ్‌పాండేకు మంచి పేరుంది. ముఖ్యంగా మరాఠీ మాట్లాడే ఓటర్లలో ఆయనకు గుర్తింపు ఉంది.



# మహిళా సంఘాల నేతలపై పోలీసుల దౌర్జన్యం



మొదటిపేజీ తరువాయి..

దాష్టీకానికి పాల్పడ్డారు. మీడియా లేకుండా వెళ్తామని జేఏసీ నేతలు కోరినా పోలీసులు అంగీకరించలేదు. దీంతో జిల్లా ఎస్పీ, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంతో మాట్లాడినప్పటికి అనుమతించలేదు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లగచర్లలో మహిళలు, గిరిజనులపై జరిగిన సంఘటనకు సంబంధించి వాస్తవాలను ప్రజలకు తెలియజే సేందుకు వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని జేఏసీ నేతలు ప్రశ్నించారు. పోలీసులు కూడా తమతో రావచ్చని చెప్పినప్పటికి మహిళా సంఘాల నేతలను అనుమంతిచకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా పోలీసులు మహిళలపై దౌర్జన్యాలు, లైంగిక వేధింపులకు పాల్పడకపోతే మమ్మల్ని ఎందుకు అనుమతించటం లేదంటూ నిలదీశారు. పోలీసులు తమను లైంగికంగా వేధించారని, అసభ్యంగా తిట్టారంటూ లగచర్లలో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు అండగా ఉండాలంటూ ఫోన్లు చేసి కోరుతున్నారని వారు తెలిపారు. పోలీసులు, ప్రభుత్వ తీరు చూస్తుంటే అనుమానాస్పదంగా ఉ ందన్నారు. ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్లలో మహిళలపై జరిగిన లైంగిక వేధింపులు, దౌర్జన్యాలపై ప్రతి ఒక్కరూ స్పందించాలని పిలుపునిచ్చారు. లగచర్ల ఘటనను రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. లగచర్ల ఫార్మా బాధితులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దగ్గరికి తీసుకెళ్లాలని యోచిస్తోంది. ఈ మేరకు ఢిల్లీలోని ఆ పార్టీ నేతలు రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరారు. ఇప్పటికే లగచర్లలో గిరిజన కుటుంబాలపై జరిగిన దాడులు, అక్రమ అరెస్టులపై ఎస్సీ, ఎస్టీ, మహిళ, మానవహక్కుల కమిషన్‌లను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో లగచర్లలో గిరిజనులపై జరిగిన అణిచివేత తాలూకు సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయ అధికారులు కోరారు. దాంతో బలవంతపు భూ సేకరణ, పోలీసులు చేసిన దుర్మార్గపు దాడులు, లైంగిక దాడి వంటి అంశాలతో కూడిన పత్రాలను బీఆర్ఎస్ నేతలు రాష్ట్రపతి కార్యాలయానికి అందజేసినట్లు సమాచారం. రాష్ట్రపతిని స్వయంగా కలసి తమ గోడు వినిపించాలని, అప్పటిదాకా హస్తినలోనే ఉ ండాలని గిరిజన మహిళలు నిర్ణయించుకున్న నేపథ్యంలో బాధితులను రాష్ట్రపతి దగ్గరకు తీసుకెళ్లాలని బీఆర్ఎస్ భావిస్తోంది. లగచర్లలో అధికారులపై దాడి కేసులో కీలక నిందితుడు బోగమోని సురేశ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయాడు. దీంతో సురేశ్‌ను కొడంగల్ కోర్టులో పోలీసులు హాజరు పర్చారు. కలెక్టర్‌పై దాడి కేసులో సురేశ్‌ను ఏ2గా పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఘటన జరిగిన నాటి నుంచి పరారీలో ఉన్న నిందితుడు మంగళవారం ఉ దయం పోలీసుల ఎదుట ప్రత్యక్షమయ్యాడు. కలెక్టర్ బృందాన్ని ప్రజాభిప్రాయ సేకరణ వేదిక వద్ద నుంచి ఊరిలోకి తీసుకెళ్లడంలో సురేశ్ కీలకంగా వ్యవహరించాడు. అక్కడికి వెళ్లిన వెంటనే ఆందోళనకారులు నినాదాలు చేస్తూ ముందుకు దూసుకు రావడంతో గందరగోళం నెలకొంది. ఆ సమయంలో సురేశ్ సైతం నినాదాలు చేసినట్లు వీడియోల్లో కనిపించడంతో ఆయనే పక్కా పథకంతో అధికారుల్ని అక్కడికి రప్పించి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. అప్పటికే వారిని రెచ్చగొట్టి దాడికి సిద్ధం చేసి ఉంటాడని.. కలెక్టర్ వాహనం దిగిన క్షణాల వ్యవధిలోనే ఆందోళనకారులు ఆయనపైకి దూసుకురావడంతోపాటు వెంకట్‌రెడ్డిని వెంటాడి కొట్టేందుకు అదే కారణమై ఉంటుందని నమ్ముతున్నారు. సురేశ్‌ను పోలీస్ కస్టడీకి తీసుకొని విచారించే అవకాశముంది. అయితే ఘటన జరిగిన నాటినుంచి సురేశ్ అదృశ్యమయ్యాడు. పోలీసుల వేట ముమ్మరం కావడంతో పోలీసులు ఎదుట లొంగిపోయాడు.

# అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం

మొదటిపేజీ తరువాయి..

మొలవ నివ్వనని శపథం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ తెచ్చిన బెల్ట్ షాపులు ఊరురా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో తాగుబోతుల సంఘానికి ఏకైక అధ్యక్షుడు కేసీఆర్ అని.. ఆయన ఫుల్ బాటిల్‌కు బ్రాండ్ అంబాసిడరని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు కేసీఆర్ జనాన్ని మత్తులో ముంచెత్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం- ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన విజయోత్సవ తొలిసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే రాకుండా ఇద్దరు చిల్లరగాళ్లను పంపుతున్నారని మండిపడ్డారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జ్ మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నారని చెప్పారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయన్నారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక ఎయిర్‌పోర్టు ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకున్నారని.. తమను దీవించి పదవులిచ్చిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గత ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా లేరని గుర్తు చేశారు. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లపాటు మనసొప్పలేదని, ఎంతో పట్టుదలతో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశామన్నారు. వరంగల్ గడ్డ విమర్శించారు. గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలను కిషన్ రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించి.. మూసీ సుందరీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క,కోమటిరెడ్డి,శ్రీధర్ బాబు, పొంగులేటి,జూపల్లి, పొన్నంప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, ఎంపి కడియం కావ్య, కడియం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. అస్తవ్యస్తంగా ఉ న్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. హనుమకొండలో ప్రజా పాలన విజయోత్సవ సభలో భట్టి మాట్లాడారు. వచ్చే పదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల మేర వడ్డీ లేని రుణాలిస్తాం. వారిని లక్షాధికారులను చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చే కార్యక్రమాలను చేపడుతున్నాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం వారికి కల్పిస్తున్నాం అని భట్టి తెలిపారు. మహిళలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుడ్ న్యూస్ చెప్పారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలోని మహిళలకు




ఫామ్‌హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు.రాష్ట్ర ఆదాయం నెలకు రూ.18500 కోట్లలో రూ.6500 కోట్లు జీతాలు రూపంలో.. మరో రూ.6000 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ రూపంలో పోతున్నాయని తెలిపారు. దీనిపై అసెంబ్లీలో చర్చ పెడదాం రావాలని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌కు సవాల్ విసిరారు. నువ్వు అసెంబ్లీకి రావు.. ఇద్దరు చిల్లరగాళ్ళను వదిలావని కేటీఆర్, హరీష్ రావుపై ఘాటు విమర్శలు చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరైనా కుట్రలు కుతంత్రాలు చేస్తే జైల్లో పెట్టీ ఊచలు లెక్క పెట్టిస్తామని హెచ్చరించారు. 11 నెలల్లోనే ప్రజలు ఏం కోల్పోయారో వాళ్లకు తెలిసొంచ్చిదన్న కేసీఆర్ వ్యాఖ్యలకు సైతం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ మీరు ఫామ్ హౌజ్‌లోనే ఉండండి.. ప్రజలు ఏం కోల్పోలే.. మీ ఇంట్లో నలుగురి పదవులు మాత్రం పోయాయని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. దీంతో 50వేలమందికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారం దిగిపోతే కేసీఆర్, కుటుంబ సభ్యుల ఉద్యోగాల ఊడాయి తప్ప.. రాష్ట్రానికి ఏం కాలేదు. కేసీఆర్.. హాయిగా మీరు ఫామ్ హౌస్‌లో పడుకోండి.

అవసరమైతే అక్కడే వైన్ షాప్ ఏర్పాటు చేయిస్తా. మీ ఉద్యోగాలు పోయాయి కాబట్టి రైతులకు రుణమాఫీ జరుగుతోంది. ఇంకా కొంతమందికి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగలేదు. కచ్చితంగా చేసి తీరుతాం. అభివృద్ధిపై చర్చకు బిర్లా-రంగాలు సిద్ధమా..? రైతు రుణమాఫీ చేస్తే అభినందించాల్సిందిపోయి విమర్శిస్తున్నారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అనలేదా?. ఆయన ఏం చెప్పాలనుకుంటున్నారో అసెంబ్లీకి వచ్చి చెప్పాలి. నువ్వు ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ పెట్టిస్తా. కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి మాట్లాడాలి. ఆయన నుంచి రైతులందరికీ మరోసారి మాట ఇస్తున్నా. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రూ.2లక్షలలోపు రుణమాఫీ వర్తించలేదు. ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీ మాఫీ చేస్తాం అని సీఎం ప్రకటించారు. తెలంగాణ గడ్డపై సూర్య, చంద్రులు ఉన్నంత వరకూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు, ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తాను టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఎన్నిక అయ్యానని రేవంత్ రెడ్డి చెప్పారు. మీరు భుజాల మీద మోయబట్టే మేమంతా ఇవాళ వివిధ హోదాల్లో ఉన్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే ఆడబిడ్డల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీపై ఉంది. 2014 నుంచి 2019 వరకూ బీఆర్ఎస్ మంత్రివర్గంలో ఒక్క మహిళా మంత్రిగా లేరని ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ మహిళలు ఇచ్చిన తీర్పుతో మొదటి మంత్రివర్గంలోనే కొండా సురేఖ, సీతక్కకు మంత్రులుగా అవకాశం కల్పించామని సీఎం చెప్పుకొచ్చారు. ఈ ఓరుగల్లు ఆడబిడ్డలకే మంత్రివర్గంలో ప్రముఖస్థానం ఇచ్చి నేటి సభా నిర్వహణ కార్యక్రమాన్ని సైతం వారి చేతుల్లోనే పెట్టామని రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపించామని ఆయన చెప్పారు. ఆమె తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతోందని అన్నారు. పాలకుర్తిలో ఓ రాక్షసుడు రాజ్యమేలుతుంటే యశస్విని రెడ్డి అనే సోదరి ఆ రాక్షసుడిని ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ కూడా ఆడబిడ్డనే అని ఆయన తెలిపారు. అనేక మంది మహిళా అధికారులు పలు జిల్లాలకు కలెక్టర్లుగా ఉన్నారని వెల్లడించారు. వరంగల్ కార్పొరేషన్ మేయర్‌గా కూడా ఓ మహిళలే ఉందని సీఎం చెప్పుకొచ్చారు. వారి రుణం ఇంకా తీర్చుకోవాల్సిన అవసరం ఉ ందని ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణను అవమానించిన, వ్యతిరేకించిన ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని రేవంత్ రెడ్డి రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తామని ప్రకటించారు. మహిళలను లక్ష్యాధికారులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసే అవకాశం మహిళలకు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ తొలి సభ నిర్వహించారు. ఈ సభకు హాజరై డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని దుయ్యబట్టిన భట్టి.. రాష్ట్రంలో మేం అధికారంలోకి రాగానే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, 25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలతో మహిళా సాధికారతకు కృషి చేశామని గుర్తు చేశారు. మహిళల కోసం మా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని..రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళల సంక్షేమం కోసం ఎన్ని వేల కోట్లు అయినా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉ ందని.. ఈ విషయం చెప్పేందుకే ఇక్కడ సభ పెట్టామని తెలిపారు. వరంగల్ పట్టణాభివృద్ధి కోసం దాదాపు రూ.6 వేల కోట్ల నిధులు మంజూరు చేశామని.. వరంగల్?ను మహా నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్నీ వాగ్దానాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని.. అస్తవ్యస్తంగా మారిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతున్నామన్నారు. ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ప్రభుత్వం నేరవేరస్తోందని అన్నారు. వరంగల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. డిజిటల్ విధానంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించారు. కాళోజీ జీవిత విశేషాలను తెలిపేలా కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ప్రదర్శనను సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు తిలకించారు. కళాక్షేత్రం ముందు ఏర్పాటు చేసిన కాళోజీ విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు.

# ఇంటిలిజెన్స్ చీఫ్‌గా తులసీ గబ్బార్డ్

మొదటిపేజీ తరువాయి..

వ్యతిరేకం. పాక్ అనుసరిస్తున్న ఉగ్రవాద చర్యలను ఎప్పుడూ ఖండిస్తూ వచ్చారు. ఒక హిందువు ఈ పదవిని అధిష్ఠించడం ఇదే తొలిసారి. ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉ పేక్షించరని ఆమె గత ప్రకటనలు చూస్తే ఇట్టే అర్థమవుతుంది. తులసి భారత మూలాలున్న మహిళనాకాదు..! పూర్తిగా అమెరికా జాతీయురాలు..! అమెరికాలోని మొత్తం 18 నిఘా సంస్థలు డీఎన్ఐ హోదాలో తులసి పర్యవేక్షణలో పనిచేస్తాయి. ప్రపంచంలో ఏ మారుమూల ఏం జరిగినా.. ఇవి సమాచారాన్ని క్షణంలో సేకరిస్తాయి. చివరికి సీఐఏ అధిపతి కూడా ఆమెకు రిపోర్టు చేస్తారు. నిఘా సమాచారాన్ని క్రోడీకరించి రోజువారీ కీలక సమాచారాన్ని అధ్యక్షుడికి ఆమె వెల్లడిస్తారు. 9/11 దాడుల తర్వాత ఏర్పడిన కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన అత్యంత కీలక పదవి ఇది. అమెరికా కాంగ్రెస్‌లో రిపబ్లికన్లకు మెజార్టీ ఉండటంతో తులసి నియామకానికి తేలిగ్గా ఆమోదముద్ర పడుతుంది. తులసి భారత్‌ను అమితంగా ఇష్టపడతారు. ఆమె మూలాలు ఇక్కడ ఉన్నాయని చాలా మంది భావించేంతగా అభిమానిస్తారు. అయితే.. 2012లో తాను భారతీయురాలిని కాదని ఆమె స్వయంగా వివరణ ఇవ్వాల్సి వచ్చింది. జమ్మూకశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదాన్ని తులసి పలు సందర్భాల్లో బహిరంగంగానే తప్పుపట్టారు. పుల్వామా దాడి వేళ సంతాపం తెలిపారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టెర్రరిస్టులకు ఆశ్రయం ఇవ్వడం పాక్ మానుకోవాలని హెచ్చరించారు.

# ఫోన్‌ట్యాపింగ్ కేసు..

మొదటిపేజీ తరువాయి..

శ్రావణ్ కుమార్‌ను పోలీసులు నిందితుడిగా చేర్చిన సంగతి తెలిసిందే.

ఇప్పటికే శ్రావణ్‌కు నాంపల్లి కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. తాజాగా శ్రావణ్ కుమార్ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో విచారించిన న్యాయస్థానం తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది.

# రష్యాపై ఉక్రెయిన్ క్షిపణులతో దాడులు

మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మంగళవారం అణ్వాయుధ విస్తృత వినియోగానికి అనుమతిని ఇచ్చే డిక్రీపై సంతకం చేశారు. తమపై దాడులు నిర్వహిస్తే అణ్వాయుధాలను ఉ పయోగించేందుకు ఈ నిర్ణయం సహకరిస్తుంది. అయితే, తాజాగా ఉక్రెయిన్ చేసిన దాడిపై రష్యా ఎలా స్పందిస్తుందో చూడాలి. ఈ పరిణామాలు మూడో ప్రపంచ యుద్ధానికి కారణాలుగా మారుతాయా..? అనే సందేహం నెలకొంది.

# అక్రమాలు కూల్చడమే కాదు...

మొదటిపేజీ తరువాయి..

ప్రాంతాల్లో పర్యటించిన రంగనాథ్.. స్థానికులతో మాట్లాడారు. అక్కడ భూములు ఆక్రమించి వేసిన లేఅవుట్లు, ఇతర సమస్యలపై పలువురు స్థానికుల రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. అమీన్‌పూర్ పెద్ద చెరువుకు సంబంధించి అనేక ఫిర్యాదులు అందాయి. పెద్ద చెరువు అలుగులు, తూములు మూసేయడంతో ఎఫ్‌డీఎల్ పెరిగిందని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేకమైన టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తాం. సర్వే నివేదిక ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి మూడు నెలల్లో ఫలితాలతో మళ్లీ వస్తాం. పద్మావతి లేఅవుట్‌కు సంబంధించి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే కాటసాని



రాంభూపాల్ రెడ్డి ఆక్రమణలకు పాల్పడ్డారని కొందరు మా దృష్టికి తీసుకొచ్చారు. పార్కులు, రోడ్లు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు వచ్చాయి. విచారణ చేసి నిజం అని తేలితే హైడ్రా చర్యలు తీసుకుంటుంది. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మరిన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో రోడ్లు, పార్కులు, చెరువులు కబ్జాకు గురైనట్లు అన్ని ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటన్నింటిపైనా పూర్తిస్థాయి విచారణ చేస్తాం. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉండడంతో కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. చెరువుల పునరుద్ధరణ అనేది ప్రధాన అజెండగా పెట్టుకున్నాం. ఆక్రమణకు గురైన రోడ్లను కూడా పునరుద్ధరిస్తాం. ఆక్రమించిన వారు ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అధికారులు తప్పు చేసినట్లు విచారణలో తేలితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం అని కమిషనర్ వెల్లడించారు.

## గంజాయి అక్రమంగా తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

బెల్లంపల్లి, నవంబర్ 19(ప్రజాజ్యోతి):




బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ముందు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఎండి జీషాన్, బాకీ గౌతమ్ లను అరెస్టు చేసినట్లు టూ టౌన్ ఎస్ఐ మహేందర్ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు రైల్వే స్టేషన్ ఏరియాలో పోలీసులు మాటు వేసి వారిని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి 28 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

## కైరిగూడ ఓసీని సందర్శించిన డైరెక్టర్

బెల్లంపల్లి, నవంబర్ 19(ప్రజాజ్యోతి):
బెల్లంపల్లి ఏరియా లోని కైరిగూడ ఓసీని ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్




రెడ్డి మంగళవారం సందర్శించారు. బెల్లంపల్లి ఏరియా జిఎం శ్రీనివాస్ తో కలిసి ఏరియాలోని ఉత్పత్తి, ఉత్పాదకత, సివిల్ పనులపై సమీక్షించారు. క్వారీలోకి చేరుకొని బొగ్గు, ఓబీ వెలికితీత పనులను చూశారు. వెస్ట్ వ్యూ పాయింట్ నుండి ఖైరిగూడ ఓసీ పని స్థలాలు వీక్షించారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించాలి- మాయ రమేష్

మందమర్రి , నవంబర్ 19(ప్రజాజ్యోతి ) :
మందమర్రి మున్సిపాలిటీలో మొదలైన రోడ్లు, డ్రైన్లు పనులలో నాణ్యత లోపం కనిపిస్తుందని జెనసేన పార్టీ నాయకులు మాయ రమేష్ పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణంలో గోదావరి ఇసుకకు బదులుగా గుత్తేందారులు వాగు ఇసుకను





వాడుతున్నారని అన్నారు. 78 లక్షల రూపాయల వ్యయంతో జిల్లా పరిషత్ పాఠశాల నుండి దీపక్ నగర్ సినిమా హాల్, శ్రీపతి నగర్ మీదిగా గర్ల్స్ హైస్కూల్ రైల్వే స్టేషన్ మార్గం వరకు నిర్మాణం జరుపుతున్న సిసి రోడ్డులో నాణ్యత లోపం బహిరంగంగా కనిపిస్తుందని ఆరోపించారు. జెనసేన పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లుకు నాణ్యతతో కూడిన నిర్మాణాలు చేయాలనీ వినతిపత్రన్నీ అందజేశారు. నిర్మాణ పనులకు సంబంధించి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అలాగే పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. మాయ రమేష్ వెంట నాయకులు అసది సురేష్, యాదగిరి ప్రసాద్, మహేందర్ తదితరులు ఉన్నారు.

## ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

బెల్లంపల్లి, నవంబర్ 19(ప్రజాజ్యోతి)
మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి






ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ హాజరై ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఇందిరా గాంధీ ఎన్నో పథకాలను తీసుకువచ్చిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య , మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్ , కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు ,మైనార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు ,మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ శ్రేయోభిలాషులు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఝాన్సీ లక్ష్మీబాయి స్మరణలో సాయి భోజన్

### బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

బెల్లంపల్లి, నవంబర్ 19(ప్రజాజ్యోతి)
భారత స్వాతంత్ర్య సమరయోధురాలు, వీర మహిళ ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారు అన్నదానం నిర్వహించారు. బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఆర్థిక సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు,







అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

**వీరత్వం.. స్ఫూర్తిదాయకం..**
భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఝాన్సీ లక్ష్మీబాయి చూపిన వీరత్వం మహిళ లోకానికే కాక యావత్ భారతావనికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని భాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి అన్నారు. ఝాన్సీని పరిపాలించిన లక్ష్మీబాయి ఒంటి చేత్తో అద్భుత పరిపాలన అందించారని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి మహనీయుల స్మరణలో అన్నదానం చేయడం ఆనందంగా ఉందని అన్నారు.

**అన్నదానం చేద్దాం రండి**
ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు ఈగురపు భాస్కర్, పోతురాజుల తిరుపతి, కాడపాక మహేందర్ ఆరుట్ల మౌనిక, తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

## ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

### తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి

### డిపో ఎదుట నిరసన తెలిపిన సీఐటీయు నాయకులు

బెల్లంపల్లి, నవంబర్ 19(ప్రజాజ్యోతి)
సీఐటీయు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆర్టీసీ పై ప్రభుత్వల తీరును నిరసిస్తూ నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్సు డిపో ఎదుట నిరసన






వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి అప్పటి బిర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికొద్యమం పై ఆంక్షలు విధించింది. కార్మికుల నుండి ప్రశ్న రాకుండా చేయడం ద్వారా ఆర్టీసీని తమ ఇష్టరాజ్యంగా నడపడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం చేసింది. దింతో డిపో మేనజర్ నుండి పై అధికారి వరకు తమ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పని గంటలు, పని వేళలు, పని భారలు విపరీతంగా పెంచారు. డబుల్ డ్యూటీ, మరో ట్రిప్ వేయమని ఒత్తిడి చేస్తున్నారు.అద్దె బస్సుల సంఖ్య పెరిగింది. ఎలక్ట్రానిక్ బస్సులు సంఖ్య మరింత పెరుగుతుంది.ఆర్టీసీ ఉద్యోగ, కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం అనేది పాలకుల బిక్షం కాదు. దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కు ట్రేడ్ యూనియన్ యాక్ట్ 1926. రాజ్యాంగం పైన ప్రమాణం చేసిన పాలకులు ఆ రాజ్యాంగ కల్పించిన ప్రజాతంత్ర హక్కులను కాలరాయడం, యూనియన్ కార్యకలాలపై ఆంక్షలు విధించడం, కార్మికుల గొంతు నొక్కడం అత్యంత దుర్మార్గమైనది.ఈ వైఖరితో ఉన్న పాలకులు రాష్ట్ర ప్రజల ప్రజాతంత్ర హక్కులను కూడా హరించే ప్రమాదం ఉంది. ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలను భాగస్వామ్యం చేయాలి. కార్మికులపై వేధింపుల ఆపాలి. ప్రజల అవసరాల మేరకు బస్సుల సంఖ్యలో పెంచాలి. పిఎఫ్, ఎస్.ఆర్.బి.ఎస్, ఎస్బిటి, ట్రస్టులకు కార్మిక సంఘాలు భాగస్వాగ్యమ్యంతో బోర్డు ఆఫ్ ట్రస్టిస్ ను ఏర్పాటు చేయాలి.ఈ సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులకు రాష్ట్ర కార్మిక వర్గం ప్రజానీకం యావత్తు అండగా నిలబడాలని సిఐటియు పిలుపునిస్తుంది.ఈ కార్యక్రమంలో నవీన్, కుమార్, ప్రవీణ్ తదితరులు సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

బోథ్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి)
బోథ్ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవ





వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి కే.పోశెట్టి పాల్గొన్నారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ భారతదేశానికి చేసిన సేవలు గురించి విద్యార్థులకు తెలిపారు. అలాగే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి అని లక్ష్యసాధనతో చదవాలని అన్నారు. బోథ్ గురుకులం రాష్ట్రంలోనే మంచి కళాశాలగా గుర్తింపును పొందిందని చెప్పారు. అంతేకాకుండా మునుముందు ఇంక కళశాల కు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. తదనంతరం ప్రిన్సిపల్ జి.సంగీత మాట్లాడుతూ బోథ్ ప్రాంత బిడ్డగా పాఠశాలను ఉన్నతంగా రాష్ట్రంలోనే మంచి కళాశాలగా రూపొందించేలా కృషి చేస్తా అని అన్నారు. మరి ముఖ్యంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి వివిధ పాఠ్యాంశాలను బోధించారు. అలాగే వివిధ అధికారుల పాత్రలను పోషించి పలువురిని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లత జూనియర్ వైస్ ప్రిన్సిపల్ మాధవి మేడం విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వీరవనిత, ధీరవనిత ఇందిరా గాంధీ

### ఆమె ఆశయాలు, ఆకాంక్షల కోసం కృషి చేస్తాం

### కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి

### ప్రజాసేవా భవన్‌లో ఘనంగా ఇందిరా గాంధీ 107వ జయం తి వేడుకలు

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 19, (ప్రజా జ్యోతి)
స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఉక్కు మహిళగా పేరు పొందారని, భారతదేశాన్ని సూపర్ పవర్‌గా తీర్చిదిద్దాలనే గొప్ప సంకల్పంతో దేశంలో అనేక సంస్కరణలు తీసుకొ చ్చిన వీర వనిత, ధీర వనిత అని కాంగ్రెస్ పార్టీ



ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివా సరెడ్డి అన్నారు. వారి ఆశయా లను, ఆకాంక్షల కోసం కృషి చే స్తామని స్పష్టం చేశారు. ఆది లాబాద్ పట్టణంలోని ప్రజాసే వా భవన్, క్యాంపు కార్యాల యంలో ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలను మంగ ళవారం ఘనంగా నిర్వహిం చారు. కంది శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు వేడుకల్లో పాల్గొని ఆమె చిత్రప టానికి పూలమాలలు వేసి ఘణంగా నివాళ్లర్పించారు. ఆమె దేశానికి అందించిన సేవ లను, కుటుంబ త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నా రు. మహిళా శక్తికి, మహిళా లోకానికి ఇందిరాగాంధీ దిక్సూ చిగా, రోల్ మోడల్‌గా నిలిచా రని కంది శ్రీనివాసరెడ్డి కొనియా డారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ని, ప్రధానిగా భారతదేశాన్ని విజయవంతంగా ఒంటిచేత్తో నడిపారని, ప్రత్యర్థుల కుట్రల ను చిత్తుచేసి తిప్పి కొట్టారన్నా రు. ఆమె తన జీవితాన్ని ఫణం గా పెట్టి భారతదేశ అభివృద్ధి కోసం పాటుపడ్డారన్నారు. దేశంలో గరిబీ హటావో నినా దంతో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశా రన్నారు. ఈ ఐదేండ్లలో తెలం గాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ పాలనను స్ఫూర్తిగా తీసుకుని అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయనున్నట్టు తెలి యజేశారు. మహిళాశక్తిని బ లోపేతం చేసే దిశగా అడుగు లు వేస్తామన్నారు.ఇందుకోసం సీఎం రేవంత్‌రెడ్డి కంకణబద్ధు లై ఉన్నారని పేర్కొన్నారు. భవి ష్యత్తులో తెలంగాణ ఆడపడు చులను దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు.ఈ కార్యక్రమం లో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, కాంగ్రె స్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,మాజీ మున్సిప ల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కౌన్సిలర్ జాఫర్ అహ్మద్, నా యకులు బూర్ల శంకరయ్య, అ ల్చెట్టి నాగన్న, దాసరి ఆశన్న, మొహమ్మద్ రఫీక్, కిజర్ పా షా, కొండూరి రవి, శ్రీ రామ్, ఖ లీం, ఎల్మ రామ్ రెడ్డి, తలా చౌ ష్, అశోక్,షాహిద్ అలీ, నూర్ ఖాన్, అన్నెల శంకర్, సార్ల స త్యనారాయణ, సంద రమా కాంత్, నదీమ్, సిరాజ్, మహి ళా నాయకురాలు సోనియా మంథని, నల్వాల సుమ, సరో జ, గంగామణి, అఫ్రోజా తది తరులు పాల్గొన్నారు.

## ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

బోథ్, నవంబర్ 19( ప్రజా జ్యోతి):
బోథ్ నియోజకవర్గ కేంద్రం లో మంగళవారం భారత మాజీ ప్రధాని ఉక్కుమహిళా ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారతదేశ మొదటి



మహిళా ప్రధానిగా ఆమె తీసుకొచ్చిన ఎన్నో సంస్కరణలు దేశాభివృద్ధికి దోహదం చేశాయని, గరిభి హటావో నినాదంతో పేదరికాన్ని తొలగించండి దేశాన్ని రక్షించండి అనే పిలుపునిచ్చి పేద ప్రజలకు అండగా నిలిచిన గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ అని పేర్కొన్నారు. అలాగే ఆమె చూపిన బాటలో పయనిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ లో ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చి ప్రజా పాలన సాగిస్తున్నారని ఇందిరమ్మ పాలన ను ఆదర్శం గా తీసుకొని ఇప్పటికి ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని అన్నారు.బోథ్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజలకు ఉక్కుమహిళా ఇందిరాగాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొర్ల రాజు యాదవ్, మెరుగు భోజన్న, మాజీ ఎంపిటిసి కురుమే మహేందర్, అబూద్, గడ్డల నారాయణ, శేఖర్, గంగారం, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ అభివృద్ధే లక్ష్యం గా ముందుకుసాగుదాం

### మైనార్టీ పెద్దలు, నాయకుల స మావేశంలో అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి

### మసీదుల అభివృద్ధి కోసం 86 లక్షల నిధులు కేటాయించామ ని వెల్లడి

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 19, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ అభివృద్ధి లక్ష్యం గా ముందుకు సాగుదామని,ఆదిలాబాద్ నియోజకవర్గానికి ఎస్‌డీఎఫ్ కింద మంజూరైన 4 కోట్ల నిధులలో 21 శాతం 86 లక్షల రూపాయలను మసీదు ల అభివృద్ధి కోసం కేటాయించి నట్టు కాంగ్రెస్ పార్టీ ఆదిలాబా ద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీని వాసరెడ్డి అన్నారు.ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాసేవా భవన్, క్యాంపు కార్యాలయంలో మై నార్టీ పెద్దలు, మైనార్టీ నాయకు లతో మంగళవారం సాయం త్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు సంబంధించి ప్రొసి డింగ్ కాపీలను అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎ లాంటి ఫలితం ఆశించకుండా 115 పనులకు సంబంధించి ప్రతి గ్రామంలోనూ ప్రొసిడింగ్ లు ఇచ్చామన్నారు. ఆదిలా బాద్ అభివృద్ధే లక్ష్యంగా, అ న్నివర్గాల సంక్షేమమే ధ్యేయం గాఅందరినీ కలుపుకునిపోయి ముందుకుసాగుతామని అసెం బ్లీ ఇంచార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. తాను నిత్యం ప్రజల సేవలోనే ఉంటానన్నారు. పేద రిక నిర్మూలనకు అంతా కలిసి కట్టుగా కృషి చేద్దామంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో మైనారిటీ పెద్దలతో పాటు కాంగ్రెస్ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.



## యువత రాజకీయాల్లో ముందుండాలి

ముధోల్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):



రాజకీయాల్లో యువత ముందుఉ ండాలని బీఆర్ఎస్ యూవ నాయకుడు రాథోడ్ గణపతి సూచించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో తన స్వగ్రామం మూధోల్ మండలంలోని విట్టోలి తండా గ్రామం నుండి సర్పంచ్ బరిలో ఉ ండనాన్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమం లో పాల్గొన్నానని పేర్కొన్నారు.అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నిస్వార్థంతొ సేవలందిస్తాననీ వెల్లడించారు.ప్రజలు తనను రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించనట్లయితే అన్ని విధాలుగా గ్రామభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## న్యూ గీతాంజలి ఉన్నత పాఠశాలలో ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 19: అలంపూర్ నియోజకవర్గం ఐజ మండల కేంద్రంలో ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి వేడుకలు న్యూ గీతాంజలి ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారంరోజున ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.కరెస్పాండెంట్ వెంకటేష్ మాట్లాడుతూ,ఝాన్సీ లక్ష్మీబాయి అసలు పేరు మణికర్ణిక ఆమె1828వ సంవత్సరము నవంబరు 19 న జన్మించింది.



ఝాన్సీ లక్ష్మీబాయిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. అలాగే ఝాన్సీ లక్ష్మీబాయిను భారతదేశం జాతీయ నాయకురాలుగా గుర్తించింది ఆమె ధైర్య సాహసాలతో చరిత్రలో నిలిచిపోయింది అని తెలిపారు మరియు ఆమె అనేకమైన యుద్ధాలలో పాల్గొని స్త్రీ యొక్క శక్తి ఎంత బలమైనదో తనలో ఉన్నటువంటి శక్తిని యుద్ధాలలో చూపించడమే కాకుండా ఎన్నో విజయాలు సాధించింది.కాబట్టి నేటి బాలికలు కూడా తమను తాము కాపాడుకోవడానికి ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శవంతంగా తీసుకొవాలని మరియు ధైర్యముతో ముందుకు కొనసాగాలి అని కరస్పాండెంట్ విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ప్రతీ ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్19: నారాయణపేట జిల్లాలోని ప్రతీ ఇంటికి తప్పనిసరిగా మరుగు దొడ్డి ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్






లో మంగళవారం అంతర్జాతీయ మరుగు దొడ్ల దినోత్సవం సందర్భంగా డీ డబ్ల్యూ ఎస్ ఎం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ..మల్టీపర్పస్ వర్కర్లు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మరుగు దొడ్డి ని నిర్మించుకునే విధంగా వర్కర్లు వారికి అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలోని అన్ని గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.జిల్లాలోని గ్రామాల వారీగా మంజూరైన మరుగుదొడ్లు, విడుదల చేసిన నిధుల వివరాలను అధికారులు ఎజెండా ద్వారా వెల్లడించారు.అనంతరం నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి చెందిన మల్టీపర్పస్ వర్కర్స్ భారతమ్మ,జాజాపూర్ గ్రామానికి చెందిన మణెమ్మ, ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన సిద్ధిరాములు,అభంగాపూర్ గ్రామానికి చెందిన కనకప్పను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల,డి ఆర్ డి ఓ మొగులప్ప. డిపిఓ కృష్ణ, డిఇఓ అబ్దుల్ ఘని, జిల్లా వైద్యానికి శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డిపిఆర్ఓ రషీద్, డీఏవో జాన్ సుధాకర్,డి డబ్ల్యు ఓ జయ, ఎంపీడీవో సుదర్శన్,ఎంఈఓ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కుప్పను ఢీకొన్న ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ మృతి

### గంగాపురం బీ బీ ఆర్ వెంచర్ లో ఘటన



జడ్చర్ల నవంబర్ 19 (ప్రజా జ్యోతి) రాత్రివేళ అక్రమ ఇసుక వ్యాపారం చేయడానికి వెళ్లి ఇసుక ట్రాక్టర్ వడ్ల కుప్పను ఢీకొని ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందిన ఘటన మంగళవారం తెల్లవారుజామున జడ్చర్ల మండలం గంగాపురం లో గల బిబిఆర్ వెంచర్ లో చోటుచేసుకుంది. జడ్చర్ల మండలంలోని అల్వాన్ పల్లి వాగు సమీపంలో నుండి తరచుగా పగలనక రాత్రనక ట్రాక్టర్ల ద్వారా అక్రమ ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటుంటారు ఇసుక దళారులు ఈ క్రమంలోనే మంగళవారం అమ్మపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ 37 తెల్లవారుజామున ట్రాక్టర్లో ఇసుక తరలిస్తూ గంగాపురం గ్రామంలో గల బిబిఆర్ వెంచర్ల లో వల పల్లె ప్రకృతి వనం పక్కన ఇసుక డంప్ లో ఇసుకను కాలి చేసి తిరుగు ప్రయాణంలో అదే వెంచర్ల వడ్ల కుప్పను ట్రాక్టర్ ఢీకొనడంతో ట్రాక్టర్ బోల్తా పడి మల్లేష్ అక్కడికక్కడే మృతి చెందాడు రాత్రివేళ అక్రమ ఇసుక తరలిస్తూ వరికుప్పని ఢీకొని మల్లేష్ మృతి చెందడంతో మండలంలో ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది ఈ ఘటన మృతుడి కుటుంబంతోపాటు గ్రామంలో తీవ్ర విషాదం నింపింది మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## చెన్వర్ గ్రామనికి చెందిన రాములుకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్ 19: నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలోని చెన్వార్ గ్రామానికి చెందిన మినిగేరి




రాములు సోమవారం రోజు ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగాణంలో డాక్టరేట్ ప్రధానం చేసినట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫేసర్. ఐ.పాండు రంగారెడ్డి పర్యవేక్షణలో చేసిన పరిశోధన హైడ్రోజియెలాజికల్, జియెవెరొప్లాజికల్ మరియు జియో ఫిజికల్ స్టడీస్ ఆన్ కాకరవేణి రివర్ బేసిన్,వికారాబాద్ డిస్ట్రిక్ట్,తెలంగాణ, ఇండియా. అంశాలపై జియాలజీ డిపార్ట్మెంట్. రీసెర్చ్ చేసిన ప్రయోగాలపై డాక్టరేట్ అందజేశారని తెలిపారు.

## పత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల నవంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి): పత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు



తలెత్తకుండా టోకెన్లు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. మంగళవారం ఉండవల్లి శివారులోని వరసిద్ధి వినాయక పత్తి మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి,కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మిల్లులో రైతులు తెచ్చిన పత్తి నాణ్యతను పరిశీలించారు. ప్రత్యేకంగా పత్తి తేమ శాతాన్ని తేమమీటర్ ద్వారా తనిఖీ చేశారు.రైతులు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కొనుగోలు కేంద్రాలకు పత్తిని ఆరబెట్టి తీసుకొని వస్తే గిట్టుబాటు ధర లభిస్తుంది అన్నారు.
సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ పెరగకుండా రైతులకు టోకెన్లు జారీ చేయాలని,టోకెన్లో సూచించిన విధంగా ఆయా తేదీలలో మాత్రమే రైతులు మిల్లులోకి అనుమతించి కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు ఆదేశించారు.ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసి,సేకరించిన ప్రతి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు.అలాగే రైతుల వివరాలు తెలిపే చార్ట్ సిద్ధం చేయాలని,అందులో రైతుల సంఖ్య,వారు కలిగి ఉన్న పత్తి పరిమాణం,రైతు పేరు,ఫోన్ నంబర్,ఎకరాల సంఖ్య,మిల్లుకు తీసుకువచ్చే పత్తి పరిమాణం వంటి వివరాలు ఉండాలి వ్యవసాయ అధికారులకు ఆదేశించారు.ఈ జాబితాను మార్కెటింగ్ అధికారి,పోలీసు శాఖ,సీసీఐ అధికారులకు, మిల్లర్లకు అందజేయాలని, జాబితాలో ఉన్న వివరాల ఆధారంగా మాత్రమే రైతులను మిల్లులోకి



అనుమతించాలని అన్నారు.ప్రతి రైతును ఒక రోజు ముందు ఫోన్ ద్వారా సంప్రదించి,వారి పత్తిని మిల్లుకు తీసుకొని రావలసిందిగా తెలియజేయాలని అన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి పత్తి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ,జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప,సీ.సి.ఐ. ప్రతినిధి రాహుల్,సంబంధిత అధికారులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా జరిపిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ నాయకులు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)నవంబర్ 19: అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలోని





చౌరస్తాలో మంగళవారం రోజున భారతదేశంలో మొట్ట మొదటి మహిళ ప్రధానమంత్రి ఉక్కు మహిళ భారతరత్న ఇందిరాగాంధీ జయంతి ఎర్రవల్లి మండల కేంద్రంలోని మండల పార్టీ అధ్యక్షుడు అందెబోయిన్ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగినది.వెంకటేష్ మాట్లాడుతూ, గరీబి హఠావో నినాదంతో బడుగుల కోసం పరితపించిన ఉక్కు మహిళ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి జరుపుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని మాట్లాడాడు.తెలంగాణ రాష్ట్రంలో పేదల పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం పేదలందరికీ సమ న్యాయం జరుగుతుందని నమ్మకం విశ్వాసం మా కుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,అలంపూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి. అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రవల్లి మాజీ గ్రామ సర్పంచ్ జోగుల రవి,అలంపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్డాకుల రాము. సోమనాద్రి,మహిళా జిల్లా కార్యదర్శి రాధా బజారి. మద్దిలేటి,నర్సిరెడ్డి. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్ కుమార్. వేములశ్యాం.ఆదాము. ఉమాపతి నాయుడు.అల్లా బకాష్. తిరుమలేష్,చాగాపురం అల్లా బకాష్,కొండేరు వెంకటేష్. బీచుపల్లి రాజు,నారాయణ. నరేందర్,సీతారాముడు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## భవసార్ క్షత్రియ మహిళా శక్తి ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 19 (ప్రజా జ్యోతి): కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని స్థానిక శ్రీ నల్లజానమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో భవసార్ క్షత్రియ మహిళా శక్తి ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా



నిర్వహించారు. భవసార్ క్షత్రియ మహిళా శక్తి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే కార్తిక మాసంలో భవాని మాత దేవాలయంలో మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ఆవరణలో దీపాలు వెలిగించి ఘనంగా కార్తిక దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని అదేవిధంగా అమ్మవారి ముందు దీపాలు వెలిగించి కార్తిక దీపోత్సవం అత్యంత వైభవంగా జరుపుకోవడం జరిగిందని భవసార్ క్షత్రియ మహిళా శక్తి కమిటీ నౌలే రంజనా తెలిపారు. కార్తీక మాస విశిష్టత గురించి ఆమె మాట్లాడుతూ కార్తీక మాసం కు సమానమైన మాసం లేదు కేశవుడితో సమానమైన దేవుడు లేడు వేదంలో సమానమైన శాస్త్రము లేదు గంగతో సమానమైన తీర్థము లేదు పరమ పావనమైన కార్తీక మాసం శివకేశవులకు ప్రీతికరమైన మాసం జన్మజన్మల పాపాలను పటాపంచలు చేసి మానవుడికి మోక్షం కలిగించే మాసంగా ఈ కార్తీక మాసాన్ని కొలుస్తారు. అలాగే కార్తీకమాసంలో నెలరోజులపాటు మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రతి ఇంటిలో ధూప దీప నైవేద్యం సమర్పించి మహాదేవునికి పూజలు చేస్తామని ఆమె తెలిపారు అలాగే మహిళలకు పసుపు కుంకుమ అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ కమిటీ శక్తి కమిటీ మెంబర్. మహేంద్ర కార్ విజయలక్ష్మి నింకార్ మాధురి, నవలే అనసూయ, గాయత్రి,రేఖ, సరితా, ప్రియాంక సంధ్య,రాధ పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో... విద్యార్థులకు ప్రతిభా పోటీలు

అలంపూర్, నవంబర్19 (ప్రజా జ్యోతి): జోగులాంబ గద్వాల జిల్లా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో 'బాలోత్సవం పిల్లల



పండుగ'కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నారు.అలంపూర్ మండల స్థాయి పోటీలు కొనసాగుతున్నాయి. మొదటి రోజు చిత్రలేఖనం పోటీలను ప్రభుత్వ ఉన్నత పాఠశాల న్యూ ప్లాట్స్ లో మంగళవారం నిర్వహించారు. 56 మంది విద్యార్థులు చిత్రలేఖనం పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ అశోక్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, ఆలోచన విధానాన్ని పెంచేందుకు ప్రతిభా పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. ఒక సన్నివేశాన్ని లేదా ఒక అంశాన్ని ఆలోచించి పేపర్ లో దృశ్య రూపంలోకి తీసుకువచ్చే నైపుణ్యం చిత్రలేఖనం ద్వారా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజారెడ్డి, చిన్న మద్దిలేటి, సాయి ప్రసాద్, గుప్తా, దీప, మౌనిక, భరత్, పార్వతమ్మ, రాజశేఖర్ లక్ష్మీకాంత్, సోమన్న ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అలీ అక్బర్,ఆశన్న తదితరులు పాల్గొన్నారు. 20వ తేదీ వ్యాసరచన పోటీలు, 21వ తేదీ ఉపన్యాస పోటీలు, 22వ తేదీ పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

### అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని డిఎల్పిఓకు వినతి..



కల్వకుర్తి నవంబర్ 19 ( ప్రజా జ్యోతి): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామం పరిధిలోని సర్వే నెంబర్ 102,104 లో అక్రమంగా వెలసిన వెంచర్ పై చర్యలు తీసుకోవాలని కుర్మిద్ద గ్రామానికి గ్రామస్తులు కృష్ణారెడ్డి,బాలరాజు,శ్రీధర్,లు మంగళవారం పట్టణంలోని డిఎల్పిఓ,ఎంపిడిఓ కార్యాలయాల్లో వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుర్మిద్ద గ్రామ శివారులోని సర్వే నెంబర్ 102,104 లో 2008, 2009 సంవత్సరంలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇట్టి భూమిలో వెంచర్ ఏర్పాటు చేసి హద్దు రాళ్ళు వేశారు.ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్ లోని రాళ్ళను అప్పట్లో అధికారులు తొలగించారు. ప్రస్తుతం కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు గత వారం రోజులుగా సర్వేనెంబర్ 102 104 ఖాళీ స్థలంలో ఎలాంటి అనుమతులు పొందకుండా రాళ్లు పాతి ప్లాట్లుగా చేసి అమాయక ప్రజలకు విక్రయిస్తున్నారు. అక్రమ ప్లాట్ల విషయంపై గ్రామ పంచాయతి కార్యదర్శికు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు వారు పేర్కొన్నారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో కుర్మిద్ద గ్రామస్తులు సాయిలు, హరీష్,శివ,తదితరులు ఉన్నారు.

# ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి

### ఉత్తమ మరుగుదొడ్లను గుర్తించి ప్రోత్సాహక బహుమతులను ప్రధానం చేయాలి

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ అక్టోబర్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధి ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి తప్పని సరని నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం-2024 సందర్భంగా మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో



కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మన 'మరుగుదొడ్డి- మన ఆత్మ గౌరవం'అనే అంశంపై నిర్వహించిన సమావేశానికి నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. ఈ నవంబర్ 19 నుంచి డిసెంబర్ 10 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలను ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ (ఓడీఎఫ్) ప్లస్ మోడల్ గ్రామాలుగా మార్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నామన్నారు. గ్రామాలలో మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి వాటి నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు సిటిజన్ రిజిస్ట్రేషన్ ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్ల కోసం 1643 దరఖాస్తులు చేసుకున్నారని, 485 మరుగుదొడ్లు నిర్మాణానికి అనుమతులను మంజూరు చేయబడినయని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ స్థాయి మండల స్థాయి జిల్లాస్థాయిలో ఉత్తమ మరుగుదొడ్లను గుర్తించి ప్రోత్సాహక బహుమతులను ప్రధానం చేయాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు అంగన్వాడీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇదివరకే నిర్మించబడిన మరుగుదొడ్లు వినియోగంలో లేకుంటే వాటిని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటికి డ్రైనేజ్ చివరిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ఇప్పటికే నిర్మాణం చేసుకున్న ప్రజలు వినియోగించుకోకుండా ఇతర అవసరాలకు వినియోగిస్తున్న మరుగుదొడ్లను గుర్తించి వాటిని వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని, అందుకు అవసరమైన గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్



అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కడ కూడా బహిరంగ మల విసర్జనకు ఆస్కారం లేకుండా, ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో మరుగుదొడ్ల వినియోగంపై రంగోలి, ముగ్గుల పోటీలను నిర్వహించి, అవగాహన కల్పించాలని కోరారు. మల్కాపూర్ గ్రామానికి చెందిన భాగ్యమ్మ, అంజనమ్మ, నరసమ్మ, శ్యామలమ్మ, గుడిపల్లి గ్రామానికి చెందిన నిర్మల లకు మరుగుదొడ్ల మంజూరు పత్రాలను అందజేశారు.అనంతరం కలెక్టర్ ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మరుగుదొడ్ల అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, డీఈఓ గోవిందరాజులు, డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈలు శ్రీధర్ రావు, సుధాకర్ సింగ్, డి డబ్ల్యు ఓ రాజేశ్వరి, లబ్ధిదారులు, ఎంపీడీవోలు ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆటో కార్మికుల హామీలను అమలు చేయాలి

* ఏడాదికి 12 వేలు ఆటో కార్మికులకు ఇవ్వాలి
* ఇందిరమ్మ ఇళ్లలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి
* ఆటో కార్మికుల యూనియన్ అధ్యక్షులు యాకుబ్ పాషా



బచ్చన్నపేట,నవంబర్ 19 (ప్రజాజ్యోతి): ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని,ఏడాదికి 12,000 వేలు అందిస్తామని, ఇందిరమ్మ ఇళ్ళ కు మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఆటో కార్మికుల సంఘం అధ్యక్షులు యాకూబ్ పాషా అన్నారు. మం గళవారం మండల కేంద్రంలో ఆటో కార్మికులతో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆటో కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామనే, హామీలను నిలబెట్టుకోవాలని,ఉచిత బస్సుల ప్రయాణం వల్ల కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని,ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఆటో కార్మికులుగా జీవనం గడుపుతున్న ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఆటో యూనియన్ కార్మికులు అందె దివాకర్, అందే రాజు,లక్ష్మణ్, కనకయ్య ,సురేష్ ,రవి, సిద్ధులు ,కుమార్, రమేష్, పలువురు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభకు భారీగా తరలిన జనం



హసన్ పర్తి,నవంబర్19,(ప్రజాజ్యోతి) హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామం నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు భారీగా మహిళలు,పురుషులు మరియు కాంగ్రెస్ శ్రేణులు నాయకులు బయలు దేరారు. గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ లలోని సభకు వెళ్లే పలు వాహనాలను కాంగ్రెస్ నాయకులు జెండా ఊపి ప్రాంభించారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి



హసన్ పర్తి, నవంబర్19(ప్రజాజ్యోతి) ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో మహిళలతో ఘనంగా జయంతికార్యక్రమం నిర్వహించడము జరిగినది.ఈ కార్యక్రమంలో సౌరం సుధాకర్ మాజీ ఉపసర్పంచ్ కొయ్యడ దేవరాజు మాజీ విలేజ్ అధ్యక్షులు మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులు వరి కొయ్యలను కాల్చవద్దు

**వ్యవసాయ విస్తరణ అధికారి,పి .మనస్విని.**



రాయపర్తి ,నవంబర్ 19 ,ప్రజా జ్యోతి. వరి రైతులు ఎవరు కూడా వరి పంట మోదల్లను/కొయ్యలను కాల్చవద్దు అని రాయపర్తి మండలం వ్యవసాయ విస్తరణ అధికారి పి. మనస్విని అన్నారు. మంగళవారం మండలంలోని గ్రామాలలో ఆమె పర్యటించారు ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూవరి కొయ్యలను కాల్చడం వలన నేలలో ఉండే సేంద్రియ కార్బనం మరియు పంట పెరుగుదలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు నశించటంతోపాటు పర్యావరణానికి కూడా నష్టం వాటిల్లుతుంది.పంట అవశేషాలను వరి కొయ్యలను నేలలో కలియదున్ని సింగిల్ సుపర్ ఫాస్ఫేట్ వేయటం ద్వారా మంచి ఎరువుగా తయారై పంట ఎదుగుదలకు తోడ్పడుతుంది. నేల సారవంతమవుతుందిపంట అవశేషాలు మరియు వరి కొయ్యలను కాల్చిన పర్యావరణ కాలుష్యానికి పాల్పడిన ప్రభుత్వం చట్ట రీత్యా చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉంది.

## వ్యాసరచన పోటీలో గీతాంజలి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట/ప్రజాజ్యోతి: నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా పర్యావరణ పరిరక్షణ మరియు బాలల - హక్కులు అనే అంశం పైన మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహించిన వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలలో పాల్గొని ప్రథమ బహుమతులు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. వ్యాసరచన పోటీలో ఎస్కే. ఫాతిమా 9వ తరగతి మరియు డ్రాయింగ్ పోటీలో బి.ఈశ్వర్ నాయక్ 8వ తరగతి ప్రథమ బహుమతులు అందుకున్నారని తెలిపారు. విద్యార్థులను గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు గారు, ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# అందని ద్రాక్షల మిగిలిన క్రీడా ప్రాంగణాలు

* క్రీడలకు పనికిరాకుండా పోయిన క్రీడా ప్రాంగణాలు
* క్రీడా ప్రాంగణంలో విచ్చలవిడిగా పగిలిన మద్యం బాటిల్లు
* లక్షలకోద్ది రూపాయలు వృధా చాలా చోట్ల స్కూల్లోనే ఏర్పాటు
* సామాజిక కార్యకర్త ఇంజ మనోహర్




బచ్చన్నపేట నవంబర్ 19(ప్రజాజ్యోతి): మండలంలో లక్షల కోద్ధి రూపాయలు ఖర్చు చేసి గత ప్రభుత్వం ఏర్పాటు చేసినా క్రీడా ప్రాంగణాలు పేరుకే పరిమితమయ్యాయని. సామాజిక కార్యకర్త ఇంజ మనోహర్.అన్నారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.క్రీడా ప్రాంగణాలు దూరంగా ఏర్పాటు చేయడంతో వసతులు పరికరాలను అప్పటి ప్రభుత్వం అందించినప్పటికీ సంబంధిత అధికారులు ఇష్టానుసారంతో ఉపయోగించడంతో క్రీడాకారులకు ఉపయోగం లేకుండా పోయాయి.దీని కారణంగా క్రీడాకారులు నిరాశ గురవుతున్నారు. కొన్ని గ్రామాల్లో వచ్చిన వస్తువులను కూడా ఇవ్వని పరిస్థితి ఉంది.కొత్త ప్రభుత్వం నుంచి ఎటువంటి వసతులు పరికరాలు క్రీడాకారులను ప్రోత్సహించడానికి లేకపోవడంతో క్రీడాకారులు క్రీడలకు దూరమవుతున్నారు.క్రీడా ఆరోగ్య మానసికంగా ఉండే క్రీడా పేరుకేనా అని క్రీడాకారులు ఆరోపిస్తున్నారు. ఆటలకు ఉపయోగపడే విధంగా లేకపోవడంతో ఆటలు ఆడుకోలేకపోతున్నారు,ఈ క్రీడా ప్రాంగణాలు రాత్రివేళలో మందుబాబులకు అడ్డాగా మారాయి.గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులని ప్రోత్సహించాలంటే ఆ గ్రామంలో ఉన్న గ్రౌండ్లను శుభ్రపరచాల్సిన పరిస్థితి ఉంది గ్రామీణ ప్రాంతాల చివరన ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణ గ్రౌండ్లను శుభ్రపరిచి పలు పరికరాలను అందుబాటులోకి తెచ్చి క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం చాలా ఉందని క్రీడాకారులు కోరుతున్నారు.

## యువతకు భారతీయ జనతా పార్టీలో పెద్దపీట



**- జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట/ప్రజాజ్యోతి నర్సంపేట పట్టణంలో ఖానాపురం మండల అధ్యక్షుడు ఆబోతు రాజు యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో ఖానాపురం మండలం గొల్లగూడెం తండా నుండి లవన్ నాయక్ గారి ఆధ్వర్యంలో పూల్ సింగ్, బన్నీ, అజిత్, లోకేష్, గణేష్, కుమార్, సురేష్, సతీష్, మోహన్, వంశీ మరియు సుభాష్, అలాగే వీరితో పాటు ఇంకా 25 మంది జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకొని బిజెపి పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాణా ప్రతాప్ రెడ్డి యువతకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో మోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి, రాష్ట్రం, జిల్లా, నర్సంపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు చూసి ఆకర్షితులై యువత భారతీయ జనతా పార్టీ వైపు రావడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు భారతీయ జనతా పార్టీలో ప్రాధాన్యత కల్పించి వార్డ్ మెంబర్లుగా, సర్పంచులుగా, జడ్పిటిసిలుగా, ఎంపీటీసీలుగా, పోటీ చేసే అవకాశం కల్పించి మెజార్టీ స్థానాలను గెలిచి రాష్ట్ర ప్రభుత్వ అసమర్థమైన పాలనపై, ప్రభుత్వ వైఫల్యాలపై, ప్రభుత్వ పనితీరుపై, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలుపై ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని తెలియచేశారు.ఈ చేరికల కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహరాములు, పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పొదిల్ల రామచందర్, తవుటు రమేష్, ఖానాపురం మండల నాయకులు రాధారపు అశోక్, సహదేవ్, మల్లారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విగ్నేష్ గౌడ్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, యువ మోర్చా మండల చెన్నారావుపేట మండల అధ్యక్షులు కొనకటి నవీన్ రెడ్డి, మరియు పార్టీ నాయకులు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

**ఈనెల 26న జిల్లా కేంద్రంలో భారీ నిరసన ప్రదర్శన**




నర్సంపేట/ప్రజాజ్యోతి రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయంలో పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలను, రైతులను కార్మికులను ప్రజలను దోచుకునే పద్ధతులను రాజకీయాలకతీతంగా ఐక్యంగా ప్రతిఘటించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ జిల్లా కన్వీనర్లు సోమిడి శ్రీనివాస్ రాచర్ల బాలరాజు కార్మిక సంఘాల జిల్లా బాధ్యులు ముక్కెర రామస్వామి గన్నారపు రమేష్ నర్ర ప్రతాప్ అక్కనపెల్లి యాదగిరి రైతు వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి మొగిలి ప్రతాపరెడ్డి సుధమల్ల భాస్కర్ ఇంద్రసేనారెడ్డి ఎంఏ పాషా లు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో నవంబర్ 26న వరంగల్ పట్టణంలో జరిగే భారీ నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు. ఈరోజు రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఎస్కేయం జిల్లా కన్వీనర్ కుసుంబాబూరావు, ఐఎఫ్టియు జిల్లా బాధ్యుడు గంగుల దయాకర్ అధ్యక్షతన అబ్బని కుంటలోని రైతు భవన్ లో జరిగింది.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తూ ఉత్పత్తిలో ప్రధాన భూమిక పోషించే రైతులను కార్మికులను కూలీలను విస్మరించి ప్రజలకు చెందాల్సిన సంపదను పెట్టుబడుదారులతో చేతులు కలిపి దోచుకు తింటున్నారని ఈ క్రమంలో రైతులు పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర కల్పించకుండా మూడు నల్ల చట్టాలను అలాగే కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి నియంతృత్వ పద్ధతుల్లో పాలన కొనసాగిస్తున్నారని అందుకని గత ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వ బలాన్ని కుదించిన కనీస గుణపాఠం రాలేదని ఇలాంటి పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా కార్మికులు రైతులు కూలీలు ఐక్యంగా పోరుబాట పట్టి ముందుకు సాగుతున్నారని అందులో భాగంగానే చారిత్రాత్మక ఢిల్లీ రైతాంగ ఉద్యమం నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా బిజెపి మోడీ ప్రభుత్వానికి గుణపాఠం వచ్చేలా ఈ నెల 26న దేశవ్యాప్తంగా ఐదు వందల జిల్లాలలో భారీ నిరసన ప్రదర్శనలు ఆందోళనలు జరుగుతున్నట్లు ఈ క్రమంలో వరంగల్ పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి నిరసన తెలియజేస్తామని తెలిపారు. కార్మికులు రైతులు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని రకాల హామీలను తక్షణమే అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కార్మిక రైతు సంఘాల నాయకులు కాసు మాధవి సుంచు జగదీశ్వర్ మాలోత్ సాగర్ ఐతం నగేష్ జి ఓదేలు హసీనా యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## జనాలను దోచుకుంటున్న ప్రైవేట్ హాస్పిటల్స్

**బిఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ**



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి): ములుగు జిల్లాలో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్ లు & క్లినిక్ లు వైద్యం పేరుతో సాధారణ జనాల నడ్డి విరుస్తున్నాయని బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ ఆరోపించారు.ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.జలుబు,దగ్గు, జ్వరం అని వెళితే టెస్టుల పేరు చెప్పి అలాగే హెవీ డోస్ మందులు ఇచ్చి తూతూ..మంత్రంగా వైద్యం చేసి జనాలను దోచుకుంటున్నారని అన్నారు.జిల్లాలో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్ లను & క్లినిక్ లను డిఎంహెచ్ఓ తనిఖీ చేసి వైద్యం పేరుతో దోచుకుంటున్న ప్రైవేట్ హాస్పిటల్స్ ను సీజ్ చేయాలని,వాటి లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



వెంకటాపురం,నవంబర్19 (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా వెంకటాపురం మండలం విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనికురాలు,దేశ సమైక్యత,సమగ్రతను కాపాడడం కోసం వీరోచితంగా పోరాడిన ధీర వనిత,భారతదేశపు తొలి మహిళా ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ107వ జయంతి సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మిఠాయిలు పంచుకొని ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించాక దేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ కూతురుగా,ఆయన రాజకీయ వారసురాలిగా మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా భారతదేశ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు.ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న హయాంలో ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంస్కరణలతోనే దేశం ప్రగతి సాధించిందని అన్నారు.ఆమె చూపించిన నాయకత్వం దేశానికి అందించిన సేవలు గురించి హర్షం వ్యక్తం చేశారు. ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.మహిళలను స్వయం సాధికారత కలిగిన శక్తిగా తీర్చిదిద్దే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చిడెం.మోహన్ రావు,బి-బ్లాక్ అద్యక్షుడు చిడెం.శివ,యువ నాయకుడు బాలసాని.వేణుగోపాల్,సీనియ ర్ నాయకులు కాల్వ.సుందర్ రావు, మద్దుకూరి.ప్రసాద్, వేల్పూరి. సత్య నారాయణ, చిట్టెం.టాకయ్య,మాజీ ఎంపీటీసీ కొండపర్తి. సీతాదేవి, నాయకులు శ్రీరాముల. రమేష్, పల్నాటి. ప్రకాష్, చిట్టెం. సాయి, పిల్లారిశె ట్టి.మురళి, కళాధర్రావు, రంగయ్య నాయుడు, యాలం. సాయి, కిరణ్, శ్రీను, రమణయ్య,మహిళా నాయకురాలుసరస్వతి, నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా ఉమ్మడి గోపా ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు సన్మానం



నర్సంపేట/ప్రజాజ్యోతి వరంగల్, హన్మకొండ జిల్లాల గోపా కమిటీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ లోని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను తన క్యాంపు కార్యాలయంలో సోమవారం శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా గోపా కమిటీల ఆధ్వర్యంలో ఈ నెల 24 న వరంగల్ ఖిలా మధ్య కోట పార్క్ లో కార్తీక వనభోజనాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా గౌడ ముద్దుబిడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను ముఖ్య అతిథిగా ఆహ్వానించినట్లు గోపా జిల్లా కోశాధికారి, మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. మంత్రి ని సన్మానం చేసిన వారిలో స్టేట్ గోపా కార్యదర్శి కోల రాజేష్ గౌడ్, వరంగల్, హన్మకొండ జిల్లా గోపా అధ్యక్షులు, కార్యదర్శి డా. బైరి లక్ష్మినారాయణ గౌడ్, డా. చిర్ర రాజు గౌడ్, ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కో -ఆర్డినేటర్ అనగోని సదానందం గౌడ్, అసోసియేట్ అధ్యక్షులు డా. లక్ష్మినారాయణ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, ఈసి మెంబర్లు మండ శ్యామ్ గౌడ్, నాలెం ఆనంద్ గౌడ్, మార్క అనిల్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సభకు భారీగా తరలివచ్చిన మండల ప్రజలు



రాయపర్తి ,నవంబర్ 19, ప్రజాజ్యోతి. పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాల నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆధ్వర్యంలో జరిగే ప్రజా పాలన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభకు బయలు దేరిన వాహన శ్రేణిని జెండా ఊపి ప్రారంభించిన రాయపర్తి కాంగ్రెస్ రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ హమ్య నాయక్, మండల ముఖ్య నాయకులు,యూత్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ ఎమ్మెల్యేని కలిసిన 28వ వార్డు ప్రజలు



జనగామ టౌన్ నవంబర్ 19(ప్రజాజ్యోతి ): 28 వవార్డు లో గత రెండు మూడు సంవత్సరాలుగా దీర్ఘ కాలం గా ఉన్న సమస్యలు సీసీ రోడ్స్,డ్రైనేజీ, వీధి దీపాల ఏర్పాటు గురించి గుదినియా త్రియంబకేష్ ఆధ్వర్యంలో గౌరవనీయులు ఎమ్మెల్యే శ్రీ పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ని కలిసి సమస్యలపై వినతి పత్రం సమర్పించడం జరిగింది. వారు కూడా వెంటనే స్పందించి ఫ్లోర్ లీడర్ తాళ్ళ సురేష్ రెడ్డి ద్వారా సంబధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు వార్డు అధ్యక్షులు ఎం . శంకర్ ప్రసాద్, కే.శేషు విరాట్ జీ, దుబాయ్ శ్రీను జి. శివాజీ, అరుణ్ సిహెచ్. నవీన్ చారి, ఏ .నరేష్, ఏ .శ్రీనివాస్, బి .మణికంఠ, ఎండీ. గౌస్,ఎండి. ఇబ్రహీం,మహిళా నాయకులు డి . రాజేశ్వరి , టి విజయ,ఎం శిరీష,నూర్జహాన్ ,ఉష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉసిరి చెట్టు శివలింగా అభిషేకం

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):
పట్టణ కేంద్రంలోని పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉసిరి చెట్టు



శివలింగా అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం అందరు కలిసి భోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాండురంగ శాస్త్రి, బ్రహ్మశ్రీ దోర్నాల కృష్ణ పంతులు, మార్కండేయ స్వామి దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ,అధ్యక్షులు చెరుపల్లి భాస్కర్ పంతులు, ఉపాధ్యక్షులు బొమ్మ పాండు, ప్రధాన కార్యదర్శి మక్యంనరేందర్,సహాయ కార్య నిర్వహణ కార్యదర్శి కటకం నరహరి, కోశాధికారి మహేశ్వరం ప్రసాద్, కార్యవర్గ సభ్యులు కటకం తుకారం, గొట్టిపాముల దశరథ, గణపురం వెంకటయ్య,తడక ఆంజనేయులు, కటకం వెంకటేష్, కటకం స్వామి, వసనం యాదగిరి, రవ్వ లక్ష్మయ్య, రుద్ర అక్షయ్, లింగేష్, కటకం వెంకటేష్, అడపు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

మునగాల నవంబర్ 20 (ప్రజా జ్యోతి):
మునగాల మండల కేంద్రంలో భారతదేశ తొలి మహిళా ప్రధాని భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ హరిత విప్లవం పేదరిక నిర్మూలనకై కృషిచేసిన భారతదేశపు మొదటి మహిళా ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత ఇందిరా గాంధీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము ఈదరావ్ ( గ్రామ శాఖ అధ్యక్షుడు) కొలిశెట్టి బుచ్చి పాపయ్య (వైస్ ఎంపీపీ), ఎలక నరేందర్ రెడ్డి, ఉప్పుల జానకి రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, చింతకాయల ఉపేందర్ (మాజీ సర్పంచ్), భీమపంగు శంకర్, చింతకాయల నాగరాజు, అక్కినపల్లి రవి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మండవ శ్రీనివాస్ (ఆర్.ఎం.పి), సోమపంగు గోపి, శెట్టి గిరి, మైనార్టీ నాయకులు ఎండి రషీద్ పాల్గొన్నారు.

## హరిహర సుత అయ్యప్ప దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

మునగాల నవంబర్ 20 (ప్రజా జ్యోతి):
మునగాల మండల కేంద్రంలోని హరిహర సుత అయ్యప్ప దేవాలయంలో 150



మంది అయ్యప్ప మాల ధారణ స్వాములకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షుడు తడాకమల్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దయాగుణంతో సహకరించి ఈ అన్నదాన కార్యక్రమాన్ని ముందుకు నడిపించాలని కోరారు.

## జర్నలిస్ట్ హరికిషన్ ఆశయ సాధనకు కృషి చేస్తాం...

### కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు...

మునగాల నవంబర్ 20 (ప్రజా జ్యోతి):–
ప్రజా సమస్యలపై తన కలంతో నిరంతరం అక్షర పోరాటం చేసి అనేకమంది బాసటగా నిలబడి, విప్లవాత్మక భావాలతో ప్రయాణం కొనసాగించిన నమస్తే



తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ చిల్లంచర్ల హరికిషన్ మనమధ్య లేకపోవడం బాధాకరమని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. మునగాల మండల కేంద్రంలో మంగళవారం హరికిషన్ సంతాప సభలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం రఘు మాట్లాడుతూ... విప్లవాత్మక భావాలు కలిగిన హరికిషన్ ఆశయ సాధనకై తప్పనిసరిగా కృషి చేస్తామన్నారు. మునగాల మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మంచి పేరు తెచ్చుకోవడం అభినందనీయమన్నారు. సీనియర్ జర్నలిస్టుగా ప్రస్తుతం జర్నలిజంలోకి వస్తున్న మిత్రులకు అనేక సలహాలు సూచనలు అందించే వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జర్నలిస్టు మిత్రులు, చెరుకుపల్లి శ్రీకాంత్, కె వాసు, లావుడియా రమేష్,పగడల వాసు , గంధం రాము, నాగరాజు,నెలమరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం

### డిసెంబర్ 7 వరకు కార్యక్రమాలు : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఈ నెల 19 నుండి డిసెంబర్ 7 వరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఉచిత విద్యుత్, ఎల్పిజి, రైతు రుణమాఫీ, గృహ జ్యోతి, యువతకు ఉద్యోగాలు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, డ్వాక్రా తదితర ముఖ్యమైన పథకాలపై ప్రచారానికి ఉద్దేశించి ఏర్పాటుచేసిన ప్రజా పాలన కళా యాత్ర ప్రచార రథాన్ని మంగళవారం ఆమె కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నవంబర్ 19 నుండి, డిసెంబర్ 7 వరకు ప్రతిరోజు రెండు మేజర్ గ్రామపంచాయతీలతో పాటు, సంబంధిత మండల కేంద్రంలో ప్రదర్శనలు ఇస్తారని, అదేవిధంగా జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల కేంద్రాలు, జిల్లా కేంద్రం కవరయ్యే విధంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలపై సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 23న నల్గొండ జిల్లా కేంద్రంలో రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ అలేఖ్య పుంజాల బృందం ఆధ్వర్యంలో జయ జయహే ప్రజా పాలన ప్రజా పాలన పేరున అతిపెద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా డిసెంబర్ 4న జిల్లా కేంద్రంలో అంత దూపుల నాగరాజు ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం పిలిచింది పేరున జానపద డాన్స్, డ్రామా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులతో పాటు, ప్రజాప్రతినిధులు, అధికారులందరూ పెద్ద ఎత్తున హాజరవుతారని,




వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. గ్రామాలలో చేపట్టిన కళాజాత కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులు ముందుగానే గ్రామాలలో టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిపిఆర్ ఓ యు. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ వెల్లేముల ఎత్తిపోతల పథకం ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:



బ్రాహ్మణ వెల్లేముల ఎత్తిపోతల పథకం ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆమె నార్కెట్ పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లేముల వద్ద ఉన్న బ్రాహ్మణ వెల్లేముల ఎత్తిపోతల పథకం సిస్టర్న్,కుడి, ఎడమ డిస్ట్రిబ్యూటరీ కాలువలను పరిశీలించారు.త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు ప్రారంభానికి రానున్న దృష్ట్యా ఇంజనీరింగ్, నీటిపారుదల, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో ఆమె ఎత్తిపోతల పథకం పరిసరాలను పరిశీలించారు. అంతేకాక రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా హెలిపాడ్ పరిసరాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. దీంతోపాటు పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనంలో ఎకో టూరిజం ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు మధ్యలో ఉన్న దీవి పై ఏర్పాటు చేయనున్న ధ్యాన కేంద్రానికి రోప్ వే ఏర్పాటు పై చర్చలు జరిపారు. నీటిపారుదల శాఖ ఎస్ ఈ అజయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో అశోక్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తాం

### భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి
### – సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)
మండల వ్యాప్తంగా మధ్యన భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలను చెల్లించకుంటే ఈనెల 25వ తేదీ నాడు ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని ఆరోజు మండల వ్యాప్తంగా పాఠశాలలో వంట చేయమని సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. మంగళవారం రోజున పోచంపల్లిలో మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు వంట చేస్తున్న భోజన కార్మికులకు గత ఐదు నెలలుగా పెండింగ్ వేతనాలు ఉన్నాయని వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని రోజు విద్యార్థులకు వంట చేసేందుకు కూరగాయలు మరియు వంటకు సరిపోయే సామాను దుకాణంలో ఉద్దెరకు తీసుకువచ్చి విద్యార్థులకు వంట చేసి పెడుతుంటే ప్రభుత్వం కనీసం కార్మికులు ఖర్చుపెట్టిన వంట డబ్బులను కూడా ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వంట చేసే కార్మికులు ఇప్పటికే లక్షల రూపాయలు తీసుకువచ్చి విద్యార్థులకు వంట చేసి పెడుతుంటే ప్రభుత్వం మాత్రం వారికి వంట



ఖర్చులు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. కోళ్ల ఫారం నుండి నేరుగా గుడ్లు తీసుకువస్తేనే విద్యార్థులకు ఇవ్వాలి అనడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు వెంకటమ్మ అంజమ్మ కవిత లక్ష్మి మధ్యాహ్నం భోజన కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

### 19 నుండి డిసెంబర్ 7 వరకు ప్రజాపాలన కళాయాత్ర జరుగుతుంది
### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

యాదాద్రి భువనగిరి, నవంబర్ 19:
(ప్రజాజ్యోతి)కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రజా పాలన కళాయాత్ర ప్రచార



వాహనాన్ని జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు.ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రజా విజయోత్సవాలు 19-11-2024 నుంచి డిసెంబర్ 07-12-2024 యాదాద్రి భువనగిరి జిల్లాలోని మున్సిపాలిటీలు, మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ(భరోసా), ఇందిరమ్మ ఇండ్ల , యువతకు ఉద్యోగ అవకాశాలు, మహిళలకు ఉచిత బస్సు



ప్రయాణం,స్కిల్ యూనివర్సిటీ , రెసిడెన్షియల్ స్కూల్స్, స్వయం సహాయక సంఘాల పై ప్రచారం చేయనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు టీం లుగా ఏర్పడి మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో, ప్రతి మండలం, గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతిక కళాకారులచే(టి ఎస్ ఎస్ )ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా పౌర సంబంధాల అధికారి యు. అరుంధతి , అడ్మినిస్ట్రేషన్ అధికారి జగన్మోహన్ ప్రసాద్, కార్యాలయం సిబ్బంది,తెలంగాణ సాంస్కృతిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వనికిస్తున్న చలి.. పడిపోతున్న ఉష్ణోగ్రతలు

నాంపల్లి,నవంబర్,19(ప్రజా జ్యోతి):
నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో గత మూడు రోజుల నుంచి చలి తీవ్రత పెరుగుతుంది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. చలి తీవ్రత



పెరగడంతో ఉదయం వాకింగ్ వెళ్లే వారి సంఖ్య తగ్గుతుంది. మరి ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పగటిపూట ఎండ ఉన్నప్పటికీ సాయంత్రం 6 నుంచి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. చలి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వెచ్చని దుస్తులు ధరించాలని, చలి తీవ్రతకు పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని, చలి తీవ్రతను బట్టి ఉదయం వాకింగ్ వెళ్లేవారు చూసి వెళ్లాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయం, సాయంత్రం గోరువెచ్చట నీటిని తీసుకోవాలి. చిన్నపిల్లలు, వృద్ధులు షెటర్స్ ధరించాలి. వేడినీటితో స్నానం చేయాలి.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సింగిల్ విండో చైర్మన్

నాంపల్లి,నవంబర్,19(ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని స్థానిక సబ్ మార్కెట్ యార్డులో వరి కొనుగోలు కేంద్రాలను మంగళవారం సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి



సందర్శించారు.ఈ సందర్భంగా మండల కేంద్రములో ఆయన మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి కటింగ్ లేకుండా సుమారు 30 మంది రైతులకు రూ.25 లక్షల రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. డబ్బులు జమైన రైతులు సంతోషం వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రైతులు తమ పొలాల వద్ద వరి ధాన్యం తేమశాతం తక్కువగా ఉండే విధంగా తాలు లేకుండా ఉండేటట్టు చూసుకొని మార్కెట్ యార్డ్ కి తీసుకురావాలని, ప్రజా ప్రభుత్వం ఇచ్చే బోనస్ పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులకు మార్కెట్ యార్డులలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సిబ్బందికి పలు సూచనలు సూచించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది సీఈఓ నితీష్ చంద్ర శేఖర్ రెడ్డి, యాదమ్మ, వెంకటేష్, హరి, చంద్రకళ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అడవిదేవులపల్లి మండల కమిటీ ఎన్నిక

దామరచర్ల, నవంబర్ 19,( ప్రజాజ్యోతి ): అడవిదేవులపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నూతన



కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా దేవతల సైదయ్య, కో కన్వీనర్లుగా రవ్వ హరి నారాయణ, పెరుమాళ్ళ అంజయ్య లను ఎన్నుకున్నారు. రేగులగడ్డ ఆంజనేయులు సభ అధ్యక్షుడిగా జరిగిన కార్యక్రమానికి మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బైరం నరసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడుతాళ్లపల్లి విజయ్,బైరం దయానంద్, పల్లా సుదర్శన్, బైరం గురువయ్య తదితరులు పాల్గొన్నారు. వర్గీకరణ వ్యతిరేకంగా చేపట్టాల్సిన అంశాలపైవివరించారు. ఈనెల 23న జరిగే చలో నల్గొండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ గా గుర్తించాలని ఎమ్మెల్యేకు వినతి

చిలుకూరు నవంబర్ 19 (ప్రజా జ్యోతి):
తమను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని కోరుతూ మండలంలోని పలువురు సీనియర్ మేట్లు మంగళవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతిపత్రం ఇచ్చినట్లుగా వారు స్థానిక విలేఖరులకు తెలిపారు. గత కొన్నేళ్లుగా ఉపాధి హామీలో సీనియర్ మేట్లుగా పనిచేస్తున్నామని పనికి తగ్గిన వేతనం రావడం లేదని ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్ గా చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చినట్లుగా తెలిపారు.



# అద్దె భవనంలో అవస్థ పడుతున్న విద్యార్థులు...నత్త నడకన కొనసాగుతున్న సొంత భవనం పనులు

### దామరచర్ల గిరిజన బాలుర గురుకులం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : ఎమ్మెల్యేకు లేఖ రాసిన టి ఆర్ జి ఎస్ అధ్యక్షుడు రవి నాయక్

దామరచర్ల, నవంబర్ 19,( ప్రజాజ్యోతి ):
నత్తనడకన కొనసాగుతున్న దామరచర్ల గిరిజన బాలుర గురుకులం భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలంటూ తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ధీరావత్ రవి నాయక్ స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంవత్సరం గడుస్తున్నా నేటికీ భవన నిర్మాణ పనులు 10 శాతం కూడా పూర్తి కాలేదని మరోవైపు దామరచర్ల మండల కేంద్రంలో హైవే పక్కన ఉన్న అద్దె భవనంలో ప్రహరీ గోడ లేదని, ఆడుకునేందుకు స్థలం లేదని, స్నానపు గదులు మరుగుదొడ్లు సరిపడా లేవని రక్షిత మంచినీరు కూడా కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిధులతో నిర్మించే పనులు వేగవంతంగా చేపట్టేలా కాంట్రాక్టర్ పై ఎమ్మెల్యే ఒత్తిడి తేవాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరానికి భవన నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ జి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దీరావత్ శ్రీను నాయక్, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు అఖిల్, సురేష్, రాజు,మహేష్,కృష్ణ,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## దండు శేఖర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా



ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్ : నిజామాబాద్ నగర మేయర్ నీతూ కిరణ్ భర్త దండు శేఖర్ ను మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా పరా మర్శించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనతో మాట్లాడా రు. ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బిగాల మాట్లాడుతూ మేయర్ భర్త దండు శేఖర్ పై హత్యా యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సాక్షాత్తు మేయర్ భర్తపై దాడి జరగడంతో శాంతి భద్రతలు ఎలా దెబ్బతిన్నాయో ప్రజ లు గమనించాలన్నారు. మా ప్రభుత్వంలో అభివృద్ధితో పాటు శాంతి భద్రతల రక్షణకు ఎంతో కృషి చేశామన్నారు. కానీ ప్రస్తుతం పరిస్థితుల అలా లేవన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తే ఉరుకో బోమని స్పష్టం చేశారు. రాజకీయాలు చేయడానికి అనేక అంశాలు ఉ న్నాయని.. అంతేకాని హత్యాయత్నా లు, దాడులు సరికాదన్నారు. దాడి వెనుక ఎవరి హస్తం ఉన్నా వారందరిని శిక్షించాలని.. అందుకో సం పోరాటం చేస్తామని తెలిపా రు. మేయర్ కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.

## కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ | 8712686100 |
| సీసీ ఎస్పీ | 8712686099 |
| అడిషనల్ ఎస్పీ | 8712686101 |
| సిసి అడిషనల్ ఎస్పీ | 8712686098 |
| అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ | 8712686102 |
| డీఎస్పీ కామారెడ్డి | 8712686103 |
| డీఎస్పీ ఎల్లారెడ్డి | 8712686104 |
| డి.ఎస్.పి బాన్సువాడ | 8712686105 |
| డి ఎస్పీ వర్టికల్ | 8712686106 |
| డిఎస్పి ఏఆర్ | 8712686107 |
| ఎస్ బి సి ఐ 1 | 8712686108 |
| ఎస్బి సీఐ 2 | 8712686109 |
| ఎస్బి ఎస్ఐ | 8712686110 |
| రిజర్వ్ ఇన్స్పెక్టర్ | 8712686111 |
| సిఐ సి సి ఎస్ | 8712686112 |
| ఎమ్‌టివో | 8712686115 |
| పోలీస్ కంట్రోల్ రూమ్ | 8712686133 |
| ఎస్పి కంట్రోల్ అండ్‌డిఎస్ ఆర్ | 8712686135 |
| సీఐ కామారెడ్డిటౌన్ | 8712686145 |
| కామారెడ్డి ఎస్సై వన్ | 8712686146 |
| కామారెడ్డి ఎస్ఐ 2 | 8712686147 |
| కామారెడ్డి రూరల్ సీఐ | 8712686148 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686149 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686150 |
| ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి | 8712686151 |
| ఎస్ హెచ్ఓ రామారెడ్డి | 8712686152 |
| బిక్నూర్ సర్కిల్ సిఐ | 8712686153 |
| ఎస్ హెచ్ ఓ బిక్కనూర్ | 8712686154 |
| ఎస్సై టూ బిక్కనూర్ | 8712686155 |
| ఎస్ హెచ్ ఓ దోమకొండ | 8712686156 |
| ఎస్ హెచ్ ఓ బిబిపేట | 8712686157 |
| ఎస్ హెచ్ ఓ రాజంపేట | 8712686158 |
| సీఐ ఎల్లారెడి | 8712686159 |
| ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి | 8712686160 |
| ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట | 8712686161 |
| ఎస్ హెచ్ ఓ లింగంపేట | 8712686162 |
| సీఐ సదాశివనగర్ | 8712686163 |
| ఎస్ హెచ్ ఓ సదాశివనగర్ | 8712686164 |
| ఎస్ హెచ్ ఓ గాంధారి | 8712686165 |
| ఎస్ హెచ్ ఓ తాడువాయి | 8712686166 |
| సీఐ బాన్సువాడ టౌన్ | 8712686167 |
| ఎస్సై బాన్సువాడ వన్ | 8712686168 |
| ఎస్సైబాన్సువాడ టు | 8712686169 |
| సీఐ బాన్సువాడ రూరల్ | 8712686170 |
| ఎస్ హెచ్ ఓ పిట్లం | 8712686171 |
| ఎస్ హెచ్ ఓ నిజం సాగర్ | 8712686172 |
| ఎస్ హెచ్ ఓ బీర్ కూర్ | 8712686173 |
| ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్ | 8712686174 |
| బిచ్కుంద సిఐ | 8712686175 |
| ఎస్ హెచ్ ఓ బిచ్కుంద | 8712686176 |
| ఏస్ ఎచ్ వో మద్నూర్ | 8712686177 |
| ఎస్ హెచ్ ఓ జుక్కల్ | 8712686178 |
| ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్ | 8712686179 |
| షీ టీం కామారెడ్డి | 8712686094 |

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# నేత్రాల పరిరక్షణనే ప్రధానం



* శరీరం నయనం ప్రధానమనే నానుడి నిత్యజీవనంలో ఆచరరోగ్యం చేసుకోవాలి
* జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ బార్ అసోసియేషన్ సౌజన్యంతో డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి నిర్వహించిన కంటి వైద్యశిబిరంను జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ అససియేషన్ సమావేశపు హల్ లో ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు.మానవ శరీరంలో కళ్ళు ప్రధాన అవయవాలని ,కంటి చూపుతో విశ్వాన్ని దర్శించవచ్చని ఆమె తెలిపారు.మనిషి మరణాంతరం నేత్రాలను మరో మనిషికి దానం చేసే గొప్ప అవయంగా వైద్యపరిభాషలో పేర్కొంటున్న విషయాన్ని గుర్తు చేశారు. నేత్రధానం వలన మరికొందరు ప్రపంచాన్ని చూడగలుగుతున్నారని ఆమె అన్నారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ సామాజిక దృక్పథంతో వైద్యారోగ్య శిబిరం నిర్వహించడాన్ని జిల్లాజడ్జి ప్రశంసించారు. బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పని ఒత్తిడికి లోనవుతారని దాని వలన కళ్లపైన ప్రభావం పడుతుందని అన్నారు. కంప్యూటర్లు, సెల్ ఫోన్స్, ల్యాప్ ట్యాప్,ట్యాబ్ ల వినియోగం వలన నేత్రాలు రకరకాల అనారోగ్య సమస్యలపాలు అవుతున్నాయని ,దీనిని అధిగమించడానికి కంటి వైద్యపరీక్షలు చేసుకోవాలని అన్నారు. డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి డాక్టర్ శరత్ జోషి ఆస్పత్రి అప్తమలిస్ట్ విభవ్ చరణ్ గౌడ్ గణేష్ సంజయ్ లు న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి, కక్షిదారులకు కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు రాజు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ రెడ్డి,ఇంచార్జీ గవర్నమెంట్ ప్లీడర్ వెంకట రమణ గౌడ్ ,న్యాయవాదులు ఎం. లక్ష్మణ్, కవిత రెడ్డి, అంజలి, రజిత, అరెటి నారాయణ రాణదేశ్ మానిక్ రాజు, విగ్నేష్, చింతకుంట సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రైతులకు బిల్లుల చెల్లింపులు జరగాలి

* కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, నవంబర్ 19 : కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ జరిగిన వెంటనే ఆన్లైన్ లో ఓపీఎంఎస్ వివరాలను నమోదు చేసేలా పక్కాగా పర్యవేక్షణ చేయాలన్నారు. మాక్లూర్ మండలం ఒడ్డాట్ పల్లిలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం ఎంత, రైస్ మిల్లులకు ఎంత పరిమాణంలో ధాన్యం రవాణా చేశారు, బిల్లుల చెల్లింపులు ఏ మేరకు జరిగాయి తదితర వివరాలను నిర్వాహకులకు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలించిన అనంతరం రైస్ మిల్లుల వద్ద ఎక్కడైనా తరుగు, కడ్తా పేరిట కోతలు అమలు చేస్తున్నారా అని రైతులను ఆరా తీశారు. ఇప్పటివరకు అలాంటిదేమీ లేదని, కొనుగోలు కేంద్రాల్లోనూ అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని రైతులు తెలిపారు. ఏఈఓ ధ్రువీకరణ పత్రాన్ని జతపరుస్తూ, ఆన్లైన్ లో సన్న ధాన్యం వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని, సరిపడా గన్నీ బ్యాగులను అందుబాటులో ఉంచుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే సింహభాగం ధాన్యం సేకరణ జరిగినందున, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట డీసీఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



* అప్లై చేసుకున్న 3 నెలలోపు చెక్కులు వచ్చే విదంగా కృషి చేసిన ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలుపుతు హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు.
* సీఎంఆర్ఎఫ్ అప్లై చేసుకున్న మొత్తం ఖర్చులో 50% లబ్ధిదారులకు చెల్లించాలని అసెంబ్లీలో డిమాండ్ చేస్తా: అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నీది ధ్వరా 84మందికి 25,65,000రూపాల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు.ఇప్పటివరకు ఎక్కువ మొత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అర్బన్ నియోజకవర్గనికి రావడం జరిగిందని అన్నారు ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సీఎంఆర్ ఎఫ్ అప్లై చేసుకున్న మొత్తంలో 50% ప్రభుత్వం చెల్లించేలే డిమాండ్ చేస్తానని తెలియజేసారు..గత ఎమ్మెల్యే హయాంలో సంవత్సరాలు గసిన చెక్కులు రాలేదని ఇప్పుడు అప్లై చేసుకున్న 3 నెలలో చెక్కులు వచ్చేలా కృషి చేసిన ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు అందరు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వములో ఉన్న, ప్రతి పక్షములో ఉన్నా

* నా ఊపిరి ఉన్నంతవరకు కార్యకర్తలను, కంటికి రెప్పలా కాపాడుకుంటా.అయన మాటంటే కార్యకర్తలకు వేదం.



బాన్సు వాడ ఆర్ సి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి ) కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం లోని మల్లాపూర్ నికి చెందిన మాజీ జడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్, మల్లాపూర్ గ్రామం నుండి ప్రకాష్ రావు క్యాంపు వరకు సుమారు రెండు కిలోమీటర్లు పొడవు ప్రభుత్వం వేసిన రోడ్డుకు ఇరువైపులా చెట్లు పొదలు పెరగడముతో,వాహనాలకు చెట్ల కొమ్మలు ఎపుగా పెరిగి, వాహనదారులకు ఏమీ కనబడక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ 50 మంది గ్రామస్తులతో కలిసి శ్రమాధానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న ప్రభుత్వంలో ఉన్న, మనం చేసే కార్యక్రమాలు ప్రజల గుండెల్లోఎల్లప్పుడూ ఉంటాయని ఉంటాయని అయన అన్నారు.ఈ కార్యక్రమములో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

బాన్సువాడ, ఆర్ సి నవంబర్ 19( ప్రజాజ్యోతి ) బీర్కూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి గంగారాం,యామ రాములు, రాచప్ప, రవి, శంకర్, గంగారాం, పవన్, పీరయ్య పండరీ తదితరులు ఉన్నారు.




## ఘనంగా ఇందిరమ్మ జయంతి

రాజంపేట నవంబర్ 19 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడంతో పాటు ఆవిధంగా ఇందిరమ్మ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టౌన్ అధ్యక్షులు బెస్త చంద్రం, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జూకంటి సుధాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు ఇమ్రాన్ అలీ, కొప్పుల నరేష్, గ్రామ యూత్ అధ్యక్షుడు ముస్తాక్ అలీ, ఉపాధ్యక్షులు మేకల నరసింహులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రవీణ్, దొబ్బల దుర్గం దొబ్బల భీమయ్య, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సుగుణ, మోతే పోశవ్వ, గౌరనందం, రామిగల గంగయ్య, చిట్యాల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

* కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా



ఎల్లారెడ్డి, నవంబర్, 19 (ప్రజా జ్యోతి ) ప్రజా ఆరోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు మండలంలోని మత్తమాల్, రుద్రారం, అన్నాసాగర్ గ్రామాలలో బాధిత కుటుంబాలకు సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యాన్ని గత పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నేడు వైద్యానికి ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయించడమే కాకుండా ప్రజలను ఆరోగ్యవంతులను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతుందని చెప్పారు. ఆసుపత్రిలో ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వెంటనే ఆసుపత్రిలో తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, మార్కెట్ కమిటీ చైర్మన్ మరెడ్డి రజిత వెంకట్రామ్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతోష్, మాజీ ఎంపీటీసీ గురు ప్రతాప్ , ఎఎంసి డైరెక్టర్ గంగా రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యానారాయణ, మాజీ జెడ్పిటిసిలు ఉషా గౌడ్, సామెల్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పద్మారావు, దుర్గ రెడ్డి,రుక్మ రెడ్డి, సాయిలు ,గర్గుల రాజు,పెంట రెడ్డి,సాయిబాబా ఆశ మొల్ల, సాయిబాబా గౌడ్,పెద్ద బోయిన రాజయ్య,సాయిబాబా,యాదయ్య,చిత్తరంజన్, బాబా, సాల్మన్,మహిపాల్, బాగేశ్ గ్రామస్తులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

* ఆర్మూర్ ట్రాఫిక్ సిఐ వెల్లడి



ప్రజా జ్యోతి ఆర్మూర్ ప్రతినిధి: ఆర్మూర్ లో ఆటో డ్రైవర్లు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని ఆర్మూర్ ట్రాఫిక్ సీఐ రమేష్ సూచించారు. ఆర్మూర్ బస్టాండ్ వద్ద మంగళవారం ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ ను ఏర్పాటు చేసుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు, ఇన్సూరెన్స్, యూనిఫామ్ తప్పనిసరన్నారు. ముఖ్యంగా ముందు సీట్లపై ప్యాసింజర్లను కూర్చోపెట్టవద్దని ఆదేశించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## నిందితుడిని కఠినంగా శిక్షించాలి



ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైం,: నిజామాబాద్ నగర మేయర్ నీతూకిరణ్ భర్త దండు శేఖర్ పై దాడి చేసిన షేక్ రసూల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. శేఖర్‌పై హత్యాయత్నాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నగరంలో శాంతిభద్రతలను పరిరక్షించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీఆర్ ఎస్ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్ ఎస్ ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు నీలగిరి రాజు, కరిపె రాజు, గాండ్ల లింగం, రంగు సీతారం తదితరులున్నారు.

## మండల విద్యాశాఖ అధికారిని సన్మానించిన పాఠశాల బృందం



రెంజల్, నవంబర్ 19(ప్రజాజ్యోతి ): రెంజల్ మండల కేంద్రంలోని దూపల్లి గ్రామం లో గల పాఠశాలలో అమలవుతున్న అభ్యసన అభివృద్ధి కార్యక్రమం గూర్చి ఉపాధ్యాయులకు అడిగి వారి యొక్క పని తీరును పరిశీలించి ఉపాధ్యాయులను ప్రశంసించారు. అనంతరం ఎంఈవో గా బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటి సారిగా పాఠశాలకు విచ్చేసిన సందర్బంగా అయనను పాఠశాల బృందం తరుపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ప్రాధనోపాధ్యాయులు వెంకటలక్ష్మి, పిఆర్టీ యూ మండలధ్యక్షుడు సోమలింగం గౌడ్, ఉపాధ్యాయులు కృష్ణ, ప్రభాకర్, సాయన్న, రాజేశ్వర్, రాములు రాదా,లక్ష్మి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## దండు శేఖర్ పై జరిగిన దాడిని సిపిఎం ఖండిస్తుంది



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ నగర మేయర్ దండు నీతు కిరణ్ భర్త దండు శేఖర్ పైన నిన్న నాగారం ప్రాంతంలో దాడి చేసి హత్య ప్రయత్నం చేయటాన్ని సిపిఎం పార్టీ ఖండిస్తున్నదని జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు తెలిపారు. దాడులు చేయటం ద్వారా గాని, హత్యలు చేయటం ద్వారా సమస్యలు పరిష్కారం కావని. చర్చల ద్వారా కానీ చట్టసభల ద్వారా కానీ సమస్యలను పరిష్కరించుకోవటానికి ఆకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ రకమైన దాడులను ప్రోత్సహించటం ఎవరికి సరైంది కాదని విడనాడాలని నిజాంబాద్ నగరంలో ప్రశాంత వాతావరణన్ని కొనసాగించాలని ఆయన తెలిపారు. అయితే కొద్దిమంది రాజకీయ నాయకుల ప్రోత్బలంతో ప్రజల ఆస్తులను భూములను స్వాధీనం చేసుకోవటానికి ప్రయత్నించుతున్నారని దాంతోపాటు ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్నారని అటువంటి వారిపైన ప్రభుత్వము పోలీసు యంత్రాంగం సకాలంలో చర్యలు తీసుకుంటే ఈ రకమైన అలజడలు జరగవని ఆయన తెలిపారు దండు శేఖర్ పైన దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఎటువంటి జరగకుండా కఠినంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

రెంజల్, నవంబర్ 19(ప్రజాజ్యోతి ): రెంజల్ మండలంలోని బాగే పల్లి గ్రామంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడున్న మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అప్పులో ఉన్నా కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్క సంక్షేమ పథకం ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వం యోచిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, సాయి బాబా గౌడ్, మండల నాయకులు జావిదోద్దీన్, సాయి రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు సెట్విన్ సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని ఉపయోగించుకోవాలి

* ప్రతి మహిళ ప్రస్తుతం ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి పొందాలి
* త్వరలో విదేశాలకు వెళ్ళే వారి కోసం టాంకాం ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంప్
* చౌటపల్లి లో కాలుష్యరహిత వ్యవసాయాధారిత పారిశ్రామిక కారిడార్
* సెట్విన్ సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్







**హుస్నాబాద్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడానికి అన్ని రంగాల్లో రాణించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ భవనంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి తోకలిసి సెట్విన్ సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. సెట్విన్ శిక్షణ కేంద్రంలో కుట్టు మిషన్ సెంటర్, బ్యూటిషన్ సెంటర్, కంప్యూటర్ ల్యాబ్, ఐటిఐ మెకానిక్స్ సంబంధిత సెంటర్ ను ప్రారంభించారు. బ్యూటిషన్ శిక్షణ పై మహిళలకు అవగాహన కల్పించారు. స్వయంగా కుట్టు మిషన్ పై కూర్చొని శిక్షణ కేంద్రాన్ని ప్రారంబించి మహిళల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గిరిధర్ రెడ్డి సెట్విన్ చైర్మన్ గా నియామకం అయినా తరువాత కార్యకలాపాలు విస్తృత పరిచారని పేర్కొన్నారు. సెట్విన్ శిక్షణ కేంద్రాలు హైదరాబాద్ లో 19, జిల్లాలో నాలుగు సెట్విన్ శిక్షణ కేంద్రాలు ఉన్నాయనీ తెలిపారు. కొత్తగా ఐదు శిక్షణ కేంద్రాలు రానున్నాయని హుస్నాబాద్ కేంద్రంలో సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించున్నమని తెలిపారు.జహీరాబాద్, మహబూబ్ నగర్, జడ్చర్ల, నల్గొండ లో కూడా కొత్తగా సెట్విన్ శిక్షణ కేంద్రాలు రానున్నాయన్నారు. మహిళలు ఇంట్లోనే కూర్చొని ఆదాయం పెంచుకోవడానికి సెట్విన్ వివిధ రకాల శిక్షణ అందిస్తుందన్నారు. ఇక్కడ హుస్నాబాద్ ప్రాంత మహిళలు ఎవరి కాళ్ళ మీద వారు నిలబడేలా కుట్టు మిషన్ , బ్యూటీషన్, కంప్యూటర్ ల్యాబ్ ఎంఎస్ ఆఫీస్, అకౌంటెంట్ ఉన్నాయనీ అందులో నైపుణ్యం సాధించాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా బ్యూటీషన్ కోర్స్ వస్తుందని మహిళలకు ఆదాయ మార్గంగా ఇది ఉపయోగప డుతుందని తెలిపారు.గ్రామాల్లో ఉన్న నిరుద్యోగ యువత కోసం ఎలక్ట్రిక్ మెకానిక్ శిక్షణ కోర్సులు ఇవ్వడం జరుగుతుందన్నారు. హుస్నాబాద్ నిరుద్యోగ యువత శిక్షణ తీసుకుంటే వారిని ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. మహిళలు కుటుంబాన్ని నిలబెట్టుకొని భర్తకు సహకరంగా పిల్లలకు చదువులకు ఇబ్బంది లేకుండా అండగా ఉండాలనీ సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో ప్రతి మహిళ ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి పొందాలని సూచించారు.విదేశాలకు వెళ్లి జాబ్ చేసుకునే నర్స్, డ్రైవర్, వంట మనిషి ఇతర చాలా రకాల ఉద్యోగాల కోసం అధికారకంగా టాంకాం ద్వారా హుస్నాబాద్‌లో త్వరలోనే క్యాంప్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. విదేశాల్లో రెండు, మూడు లక్షల జీతాలు వచ్చే ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ప్రభుత్వమే టాం కాం కంపెనీ ద్వారా విదేశాల్లో ఉద్యోగాలు కలిస్తుందన్నారు. ఇప్పటికే మండలాల వారీగా ఇక్కడి యువత కోసం ఎన్రోల్మెంట్ జరుగుతుందనీ అందరూ సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. గౌరవెల్లి కాలువల కోసం రైతులు సహకరించాలనీ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. కాలువల డిజైనింగ్ తను చేసింది కాదని ఇంజనీర్ ల సూచనల ద్వారానే కాలువల అలైన్మెంట్ జరుగుతుందన్నారు. త్వరలోనే నియోజకవర్గానికి నీళ్లు తీసుకొస్తామన్నారు. తరువాత పారిశ్రామిక కారిడార్ తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కలిస్తమని తెలిపారు.ఇప్పటికే చౌటపల్లి లో భూమి చూశాం ఆ గ్రామస్తులు అక్కడ ఎలాంటి ఇబ్బంది ఉండదనీ హామీ ఇచ్చారు. కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలు కాకుండా వ్యవసాయాధారిత పరిశ్రమలు అక్కడ ఏర్పాటు చేస్తామని గ్రామస్తులు ఆందోళన చెందవద్దని సూచించారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ వచ్చేలా చూసుకోవాలన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల పై టాక్స్ లేకుండా చూశామని మొన్నటి వరకు రోజు 5 కూడా రిజిస్ట్రేషన్ కూడా అయ్యేవి కావనీ ఈవి పాలసీ వచ్చిన మొదటి రోజే 113 ఈవి వాహనాలు రిజిస్ట్రేషన్ అయ్యాయనీ తెలిపారు. కాలుష్యాన్ని తగ్గించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

**సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ:**

యువతకు నైపుణ్యాన్ని పెంచడానికి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. జంట నగరాలలోని కాకుండా తెలంగాణ లో కూడా సెట్విన్ కేంద్రాలు ప్రారంభిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 23 శిక్షణ కేంద్రాలు ఉన్నాయనీ మరొక 5 కేంద్రాలు రాబోతున్నాయన్నారు. అధునాతన సాంకేతిక శిక్షణ అందించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ మానాల మోహన్, సెట్విన్ ఎండీ వేణుగోపాల్, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, డీపీఓ, ఆర్డీవో, ఎమ్మార్వో ఇతర అధికారులు, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, సెట్విన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

* ఇందిరాగాంధీ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్




**హుస్నాబాద్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 107వ జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని బుడగ జంగాల కాలనీలో ఇందిరా గాంధీ విగ్రహ ఏర్పాటుకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకంటూ చిరస్థాయిగా పేరు నిలుపుకున్న నేటికీ ప్రజలంతా ఇందిరమ్మ పాలన రావాలని మనమంతా కోరుకొనే ఇందిరమ్మ జయంతి సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలో ఇందిరా గాంధీ విగ్రహానికి శంఖుస్థాపన చేసుకున్నాం అన్నారు. ఇందిరా గాంధీ జయంతి లోపు ఇక్కడ పూలమాలలు వేసుకునే విధంగా ఈ ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా ఇక్కడ విగ్రహం తోపాటు అభివృద్ధి ఈ ప్రాంత అభివృద్ధి చేసుకుందాం అన్నారు. ఇందిరాగాంధీ ఆలోచన ప్రజలకు న్యాయం చేయాలని, గరిబి హటావో, బ్యాంకుల జాతీకరణ, అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశవ్యాప్తంగా ఉక్కు మహిళగా పరిపాలన దక్షతగా పాలించిందన్నారు. ప్రపంచంలోనే తనకంటూ ఒక పేరు నిలుపుకున్న మహిళగా ఇందిరా గాంధీ నిలిచారని అన్నారు. ఈ దేశ ఐక్యత కోసం దేశ విభజన కోసం జరుగుతున్న చర్చ రాజ్యాంగాన్ని కాపాడడం కోసం జరుగుతున్న చర్చ రాజ్యాంగాన్ని మార్పు చేస్తూ 400 సీట్లు ఇవ్వండి అనేది జరుగుతుందని చర్చలో ఆనాడు ఈదేశం ఐక్యంగా ఉండాలని ఇంటెలిజెన్స్ హెచ్చరిస్తున్నా ఈ దేశ ఐక్యత కోసం ప్రాణాలు అర్పించారని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఇందిరాగాంధీ ఆలోచన విధానం పేదలకు న్యాయం చేయాలని ప్రతి ప్రతి రాజకీయాల్లో ఏ పార్టీ అయినా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ ఆశయాలను సాదిద్దాం

* మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్
* క్యాంప్ కార్యాలయంలో పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**మెదక్ (ప్రజాజ్యోతి )** మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఇందిరా గాంధి జయంతిని పురస్కరించుకోని మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ ఆశయాలను సాదిద్దాం అని ఆయన పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జ పవన్, కౌన్సిలర్ లు రాగి అశోక్, గోదల సాయిరాం, లక్ష్మినారాయణ, సమీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాయర రవి, దేవుల, మంగ రమేశ్ గౌడ్, ఎండి. సూఫి, అమీర్, సంజీవ్, ప్రభాకర్, అయితారం ప్రవీణ్, మందుగుల గంగాదర్, పురం వెంకటనారాయణ, నాగరాజు, ఉమర్, భూపతి యాదవ్, చంద్రబోస్, ప్రవీణ్, గూడూరి క్రిష్ణ, గూడూరి శంకర్, అశోక్, దశరథం, బట్టి సాయిమోహన్, విశాల్, సంజీవ్, ఘణపురం మండల నాయకలు తదితరులు పాల్గోన్నారు.



## ఆటలలో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి



* సీఎం రేవంత్ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం
* టాస్ వేసిన సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** ఆటలలో క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని చాటాలని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్ధిపేటలోని స్టేడియంలో మంగళవారం సేమ్ రేవంత్ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ పురస్కరించుకొని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ నిర్వాహకుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి టాస్ వేసి మొదటి క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ క్రికెట్ పోటీలలో గెలుపు పొందినవారు మరింత పోటీలలో గెలిచేలా స్ఫూర్తిని చాటాలని ఓడినవారు గెలిచేందుకు ప్రతిభను కనబరిచాలని అన్నారు. సిద్ధిపేటలో స్టేడియం గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల పిచ్ పూర్తిగా పాడైపోయిందని అన్నారు. ప్రతిరోజూ క్రికెట్ పోటీలు జరుగుతాయని క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను విజయవంతం చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు మంత్రులు ప్రజాప్రతినిధులు హాజరై క్రీడాకారులను ప్రోత్సహిస్తారని అన్నారు. గత ప్రభుత్వం లాగా తూతూమంత్రంగా పోటీలను నిర్వహించమని గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. క్రీడాకారులు శాంతియుతంగా వాతావరణం లో క్రీడ పోటీలలో పాల్గొనాలని ప్రభుత్వం తరపు నుంచి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్యదారి మధు గాయాజుద్దీన్ నజ్జు అమానుదిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏన్‌ఏల్‌ఏమ్ స్కీమును సద్వినియోగం చేసుకోవాలి

-పశుసంవర్ధక శాఖ జెడి వెంకట్ రెడ్డి



**జగదేవపూర్:నవంబర్19(ప్రజాజ్యోతి)** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఏన్ఏల్ఏం(నేషనల్ లైవ్ స్టాక్ మిషన్) కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ జెడి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని దౌలాపూర్, ధర్మారం గ్రామంలోని ఇద్దరి రైతులకు నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం ద్వారా మంజూరైన షెడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జగదేవపూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జెడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్ ఎల్ఎం స్కీం ద్వారా రైతులు గడ్డి పెంపకం, గొర్రెల పెంపకం, మేకల పెంపకం, పందుల పెంపకం వంటి కార్యక్రమాలను చేపట్టుకోవచ్చని తెలిపారు. ఈ ఎన్ ఎల్ ఎం ప్రాజెక్టు కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి 50 లక్షలు, బ్యాంకు లోన్ 40 లక్షలు, రైతులు 10 లక్షలు తో షెడ్ల నిర్మాణాన్ని చేపట్టినట్లయితే రైతులు బ్యాంక్ లో తీసుకున్న రుణాన్ని చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన రూపాయలకు సబ్సిడీ లభిస్తుందని పేర్కొనా న్నారు. గొర్రెల స్కీమ్ కు దరఖాస్తు చేసుకున్న వారికి 500 గొర్రెలతో పాటు 25 పోటేలను అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు ఎన్ఎల్ఎం స్కీంకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 26 నుంచి పశుగణన కార్యక్రమం ప్రారంభమై వచ్చేనెల 9 వరకు ముగుస్తుందని చెప్పారు. దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి పశుగణన కార్యక్రమాన్ని ఆప్ లో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. పశువులకు నూతన విధానం ద్వారా కృత్రిమ గర్భాధారణ ద్వారా చేపట్టినట్లయితే ఆడ దూడలు జన్మిస్తాయని తెలిపారు. గాలికుంటు, చిటుకు వ్యాధి నివారణకు పశువులకు తప్పనిసరిగా టీకాలను వేయించాలనన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ రమేష్, మండల పశుసంవర్ధక శాఖ అధికారి శ్వేత పాల్గొన్నారు.

## ఎన్ని రోజులు బ్యాంకులో చుట్టూ తిరిగిన అందని ఫలితాలు



* కార్పొరేషన్ ఉపాధి మద్దతు పథకాల సబ్సిడీని వెంటనే నిధులు విడుదల చేయాలి దళిత బహుజన ఫ్రంట్ నేతలు డిమాండ్

**చిన్నకోడూర్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):** ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి ఆర్థిక మద్దతు పథకాలకు సబ్సిడీ నిధులు వెంటనే విడుదల చేయాలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కు. డిబిఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు.గత ప్రభుత్వం మంజూరు చెసిన ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి ఆర్థిక మద్దతు పథకాలకు సబ్సిడీ నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను హైదరాబాద్ కలిచారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ నేతలు పి.శంకర్, మెట్లశంకర్ ,పులి కల్పన లు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి ఆర్థిక మద్దతు పథకాలకు లబ్దిదారులకు సబ్సిడీ నిధులను మంజూరు చెస్తు ప్రొసెసింగ్ కాపిలు ఇచ్చి నిధులను విడుదల చెయలేదన్నారు.సిద్దిపేట జిల్లాలో2020-21ఆర్థిక సంవత్సరంలో సిద్దిపేట జిల్లా లో దాదాపు 800 మంది లబ్దిదారులు ప్రొసెసింగ్ లు ఇచ్చి సబ్సిడీ నిధులను విడుదల చేయలేదు.రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది లబ్దిదారులు ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంక్ ల చుట్టు కాల్లుఅరరిగెలాతిరిగినపట్టించుకున్నాధులుకరువైపోయాయి..కనుక గత ప్రభుత్వం ఇచ్చిన ప్రోసిడింగ్ లలో అర్హులైన లబ్దిదారులను గుర్తించి సబ్సిడీ నిధులను విడుదల చేయాలని కోరారు.దళిత బంధు పథకం స్థానంలో అంబేద్కర్ అభయహస్తంపథకాన్నిప్రారంభిస్తామని బడ్జెట్ లో ప్రభుత్వం ఇచ్చిన హమినినేరవేర్చాలనికోరారు.తక్షణమే 2024-25 ఆర్థిక సంవత్సర ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ ను విడుదలచేయాలని,స్వయంఉపాధి పథకాలకు బ్యాంకు లింకెజిలను తొలగించాలనికోరారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నాయకులు గాజుల బాబు,బెజ్జంకి తిరుపతి, గాజుల ముత్తయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు గురికావద్దు

* రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
* అతిగా స్పీడ్ గా వాహనాలు నడపరాదు
* హెల్మెట్.. సీట్ బెల్ట్ తప్పనిసరి ధరించాలి.



**చిన్నకోడూర్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని సి.పి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోని లోని ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీట్ బెల్ట్ .హెల్మెట్ ధరించాలని మూలమలుపులపై నెమ్మదిగా వెళ్లాలని. ప్రతి ఒక్కరికి లైసెన్స్ ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్సై బాలకృష్ణ మాట్లాడుతూ ప్రమాదాలకు గురికావద్దు రోడ్డు నిబంధనలు పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ బృందం వివిధ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవనే మాధవ సేవ

* మాజీ ఉప సర్పంచ్ చెందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** మానవ సేవనే మాధవ సేవ అని మాజీ ఉప సర్పంచ్ చెందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సిద్దిపేట పట్టణంలోని నాయిబ్రాహ్మణ కాలనీ వాసులకు చెందిరెడ్డి హేమంత్ రెడ్డితో కలసి మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్ జీ వో భవన్ మాజీ ప్రెసిడెంట్, రిటైర్డ్ హెడ్ మాస్టర్, స్వర్గీయ చందిరెడ్డి రాంరెడ్డి జ్ఞాపకార్థం దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కాలనీలో సమస్యలు పరిష్కరించడానికి ఎల్లవేళలా సహకారం అందిస్తానని హామీనిచ్చారు. కాలనీని దత్త తీసుకొని రానున్న రోజుల్లో స్వంత నిధులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని వెల్లడించారు. ఈకార్యక్రమంలో కాలనీ వాసులు శ్రీనివాస్, శ్రీకాంత్, నాగరాజు, మహిళలు పాల్గొన్నారు.

## బీసీలు ఐక్య పోరాటం చేయాలి

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో వెనుకబడిపోతున్న బీసీలు అభివృద్ధి పథంలో నడవాలంటే ఐక్య పోరాటం చేయాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఐలేష్ యాదవ్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్లో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం లేదని ఆరోపించారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీల సమస్యల సాధన తో పాటు సాధికారత కోసం ఈనెల 25 న హైదరాబాద్ రవీంద్రభారతిలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో బీసీల సమరభేరి సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమరబెరి కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కిరణ్, నరసింహ చారి, స్వామి యాదవ్, కవిత, మల్లేష్ పలువురు పాల్గొన్నారు.

## ఏమి ఉద్దరించారని విజయోత్సవాలు

* బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ సర్పంచ్ యాదవరెడ్డి

**జగదేవపూర్:నవంబర్19(ప్రజాజ్యోతి)** పదేళ్ల పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి ఉద్ధరించిందని వరంగల్ లో విజయోత్సవ జరుపుకుంటుందని, ఆరు గారంటీ అమలు చేశారని, ఆరు గ్యారంటీలు ఏగకొట్టినందుకా అని బిఆర్ఎస్ సీనియర్ నేత, పీర్లపల్లి మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం జగదేవపూర్ లో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై పది నెలలు అవుతున్న అభివృద్ధిలో పదిహేళ్లు వెనుక పోయిందని ఆరోపించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయి అమలు చేయకుండానే అన్ని చేశామని అబద్ధాలు చెబుతూ ప్రజలను మభ్య పెడుతున్నారని విమర్శించారు. వరంగల్ వేదికగా రైతు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని నేడు అమలు చేసిన చేశామని వరంగల్ వేదికగా గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. పెంచిన పింఛన్లు ఇవ్వలేదు, మహిళలకు నెలకు 2500 ఇస్తామని ఇవ్వలేదు, రైతుబంధు ఇస్తామని ఇవ్వక, అలాగే క్వింటలకు 500 బోనస్ ఇ స్తామని ఇవ్వక ఇవన్నీ ఇచ్చినట్టు అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టి ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గమనిస్తున్నారని, ఎక్కడెక్కడ రైతులు రోడ్లెక్కి నిరసన తెలుపగా మరోవైపు ప్రజలు కూడా రోడ్లకే పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఎద్దేవా చేశారు. పథకాలను అమలు చేయాలని ప్రతిపక్ష నేతలు అడిగితే ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం, దాడులకు దిగడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటికైనా అమలు చేయాలని కోరారు.



## ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిద్దామని సిద్ధిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పూజల గోపీకృష్ణ అన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా సిద్దిపేటలోని ముస్తాబాద్ చౌరస్తా వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించి పండ్లు, స్వీట్లు పంచి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పూజల గోపీకృష్ణ మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసిన ఘనత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కే దక్కింది అని అన్నారు. దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. భూమి ఆకాశం ఉన్నన్ని రోజులు నిరుపేదల గుండెల్లో ఇందిరమ్మ పేరు చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ప్రతి కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త ఆమె ఇచ్చిన స్ఫూర్తిని చాటేలా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్దామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందరం కలిసి పనిచేసే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య

తాండూర్ నవంబర్ 19 ప్రజా జ్యోతి :



వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం ఐనెల్లీ గ్రామానికి చెందిన బోయిని గోపాల్ అనే వ్యక్తి ఇంట్లోని దూలానికి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గోపాల్ లారీ డ్రైవింగ్ గా పనిచేస్తూ జీవనం సాగించేవాడని వెల్లడించారు. అత్త మామల ఊరు అయిన బొంరాస్ పేట్ గ్రామంలోని ఓ రైతుకు చెందిన ఎకరం వ్యవసాయ పొలమును కౌలుకు తీసుకోని వరి పంట సాగు చేస్తున్నాడని చెప్పారు . వరి పంట కోతకు రావడంతో భార్య వెంకటమ్మతో కలిసి పంట కోత పనులు పూర్తి చేసుకుని స్వగ్రామం ఐనెల్లికి వచ్చినట్లు చెప్పారు. అంతలోనే ఏమైందో తెలియదు కానీ మద్యం సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి భార్య బోయిని వెంకటమ్మ కరన్ కోట్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. తన భర్త మృతి పట్ల ఏ విధమైన అనుమానం లేదని మృతుడి భార్య ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు.

## విద్యార్థులు గురుతర బాధ్యత తమదైన శైలిలో పాటలు

### ఘనంగా స్వయం పరిపాలన వేడుకలు

### ఆకట్టుకున్న చిన్నారుల విద్యాబోధన

బషీరాబాద్ నవంబర్ 19 ప్రజా జ్యోతి

విద్యార్థులు గురుతర బాధ్యత నిర్వర్తించారు. ఉపాధ్యాయులుగా మారి తోటి వారికి తమదైన శైలిలో పాటలు బోధించి ఆకట్టుకున్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం గ్రామం కొర్విచెడ్ ఎంపీపీ ఎస్ పాఠశాల నందు మంగళవారం రోజు విద్యార్థులు స్వయం పరిపాల






దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయుడుగా మారి క్లాస్ రూమ్ లో వెళ్లి చక్కటి బోధన అందించారు. ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండల (పిఆర్టియు అధ్యక్షుడు) నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజానికి దిక్సూచి అని ఎంతో విలువైన వృత్తిలో కొనసాగుతున్నందుకు గర్వపడాలని ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి అన్నారు. పాఠశాలలో జరిగిన స్వయం పరిపాల దినోత్సవం విద్యార్థులు విద్యార్థులకు చక్కటి బోధన అందించారని నేటి బాలలే రేపటి పౌరులు అవుతారని మంచిగా చదువుకొని గురువుల తల్లిదండ్రుల పేరు నిలబెట్టి ఉన్నత శిఖరానికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీష్, అనిల్, సుభాష్, విద్యార్థి తల్లిదండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ లో ఫించనుదారులకు డబ్బుల పంపిణీ..

మల్లంపేట్,నవంబర్ 19 (ప్రజాజ్యోతి):






మల్లంపేట్ బస్టాప్ సమీపం లో ఉన్నటువంటి పోస్ట్ ఆఫీసు లో మంగళవారం రోజున ఫించను దారులకు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కవిత డబ్బులు పంపిణీ చేశారు.

## మహేశ్వరం గ్రామం లో ఇంటింటి కుటుంబ సర్వే..

మల్లంపేట్,నవంబర్ 19 ( ప్రజా జ్యోతి ):

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే లో బాగంగా మంగళవారం రోజున మల్లంపేట్ గ్రామ పంచాయతీ పరిది లో గల మహేశ్వరం గ్రామం లో ఎన్యుమ రేటర్ జి. అండాలు గారు ప్రతి ఇంటికి వెళ్లి ,ఇంటి యజమానిని వివరాలు అడిగి సర్వే చేశారు.



## ఇందిర గాంధీ సేవలు మరువలేనివి

### మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

నందిగామ, నవంబర్ 19(ప్రజాజ్యోతి):



ప్రజా సేవకు తమ రాజకీయ జీవితాన్ని అంకితం చేసి వారిలో నిస్వార్థ నిఖర్సైన నేతల్లో అగ్ర గణ్యులని షాద్ నగర మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కొనియాడారు. కొత్తూర్ మండలం కేంద్రంలో 107వ జయంతి పురస్కరించుకుని కొత్తూర్ ముఖ్యకూడలి లో ఇందిర గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుంధర్ రెడ్డి,కొత్తూర్ మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు హరినాద్ రెడ్డి, నేతలు నవీన్ చరి, ఎమ్మె సత్తయ్య, నర్సింలు,జగన్, జనార్ధన్ సురేందర్ నాయక్ గోపి గోవింద నాయక్ గోవింద నాయక్ భర్గవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి నవంబర్ 19(ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం నవాబ్ పేట్ మండల పర్యటనలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న పనులు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థుల సమస్యలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. గర్భిణీ స్త్రీలను కాన్పు నిమిత్తం వేరే ఆసుపత్రులకు పంపించకుండా స్థానిక ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న మరమ్మత్తులను డిసెంబర్



25 లోపు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులు చేపట్టే క్రమంలో నాణ్యత లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,10 రోజుల తర్వాత మళ్లీ ఆసుపత్రిని సందర్శిస్తానని తెలిపారు. జిల్లాలో 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలోలో పనులు చేపట్టడం జరుగుతుందని, నవాబ్ పెట్ ఆసుపత్రి ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ వసతి గృహాలను సందర్శిస్తూ విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక క్యాంపులో నిర్వహించి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజల్లో ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రాథమిక పరీక్షలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన వృద్ధ మహిళ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల్లో ప్రబలుతున్న డెంగ్యూ, మలేరియా, టైపాడ్, ఫుడ్ పాయిజన్ వంటి కేసులపై కూడా వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో నిర్వహిస్తున్న ఔట్ పేషెంట్, ఏఎంసీ తదితర రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెంటరీ, పాఠశాల గదులను సందర్శించిన క్రమంలో విద్యార్థినీల చదువు, ఆరోగ్యం, కంటి సమస్యలను గురించి అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. పడక గదులు సరిపోవడం లేవని విద్యార్థినీలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా విద్యార్థినిల సౌకర్యార్థం ఏర్పాట్లను చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అంచనాలను సమర్పించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ ఆకస్మిక పర్యటనలో డిఎంహెచ్ఓ వెంకటరవణ, తహసిల్దార్ జయరాం, ఎంపీడీవో అనురాధ, పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రోహిత్ లు ఉన్నారు.

## బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమిస్తాం

### -ఈనెల 25న జరిగే బీసీల సమరభేరి వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### -బీసీ లు ఐక్యంగా పోరాడితేనే రాజ్యాధికారం

### -బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు రాజ్ కుమార్ కందుకూరి

తాండూర్ నవంబర్ 19 ప్రజా జ్యోతి :- దేశానికి స్వతంత్రం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నప్పటికీ కూడ



రాజ్యాధికారం మాత్రం అగ్రవర్ణాల చేతిలోనే ఉందని బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు,తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ గుర్తు చేశారు. మంగళవారం రోజు తాండూర్ పట్టణంలోని హిమాలయ హోటల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న విధంగా దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలనే డిమాండ్ ను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అలాగే బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించేందుకు రిజర్వేషన్లను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. ఈనెల 25న హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగే బీసీ సమరభేరి సభకు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ



సభ్యుడు ఆర్ కృష్ణయ్య పాల్గొంటారని చెప్పారు. ఇట్టి సమర వేబేరి సభకు బీసీలు భారీ ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సయ్యద్ షుకూర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, సోషల్ మీడియా ఇన్చార్జి బస్వరాజ్, తాండూర్ మండల అధ్యక్షుడు బసంత్ కుమార్, లక్ష్మణ్ చారి, నరేందర్, శ్రవణ్ కుమార్,టైలర్ రమేష్, రాము ముదిరాజ్, మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు కొండాపూర్ అనిత, అంతారం అనిత, తస్లీన్ బేగం, తాంద్ర నరేష్, పరమేష్ జంటపల్లి వెంకట్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుకు రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

### - ఆయిల్ పామ్ పంట సాగుపై జిల్లా స్థాయి రైతు అవగాహన సదస్సులో

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, నవంబర్19(ప్రజా జ్యోతి): ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని రైతులు






సద్వినియోగం చెప్పాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం వికారాబాద్ కేంద్రంలోని ఐ డి ఓ సి మీటింగ్ హాల్ లో ఉద్యాన శాఖ , ఇకోపామ్ ఆయిల్ అండ్ ఫట్స్ ప్రైవేట్ ఇండస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగు మీద అవగాహన కల్పించడం జరిగింది. ఔత్సాహికులైన రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా పాలనాధికారి ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ఇన్ని పథకాలు సబ్సిడీలు ప్రభుత్వం ఇస్తున్నప్పుడు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందు ముందు ఫ్యాక్టరీ నిర్మాణం, కలెక్షన్ సెంటర్ల ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎంఏ సత్తార్ జిల్లా ఉద్యాన అధికారి, ఆయిల్ పామ్ సాగు గురించి వివరంగా చెప్పారు. ఆయిల్ పామ్ పంటకు నేల, నీరు, పోషకాలు ఆవశ్యకత గురించి వివరించారు. ఆయిల్ పామ్ పంట ఆవశ్యకత, ప్రభుత్వం ఇస్తున్న రాయితీల గురించి వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా నేల రకాలు, గురించి మాట్లాడారు. పామ్ ఎలిట్ సీడ్ కంపెనీ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీవిజయన్ మాట్లాడుతూ ఇండోనేషియా లో వర్షపాతం భారత దేశ వర్షపాతం కంటే రెండున్నర ఇంతలు ఎక్కువున్నప్పటికి భారత దేశంలో ఆయిల్ పామ్ మంచి పెరుగుదల చూపిస్తుందని అన్నారు. 3-5 సంవత్సరాల్లో మంచి ఆదాయాన్ని ఇస్తుందని చెప్తున్నారు. ఇండోనేషియా రైతులు ఈ పంట వల్ల ధనవంతులుగా మారారని చెప్పుకొచ్చారు. ఇదే భారతదేశంలో కూడా జరుగుతుందని భావించారు. ఇక్కడి రైతులు ఆయిల్ పామ్ తో పాటు అంతరపంటలు వేసి ఇంకా ఎక్కువ లాభాలు సాధిస్తున్నారని చెప్పారు.

ఎకోపామ్ ఆయిల్ అండ్ ఫ్యాట్ ప్రైవేట్ లిమిటెడ్ కన్సల్టెంట్ డాక్టర్ రంగనాయకులు మాట్లాడుతూ ఈ పంటకు దొంగల బెడద, కోతుల బెడద, దళారీల బెడద ఉండదని చెప్పారు. ఆయిల్ పామ్ చట్టం ప్రకారం కంపెనీ గెలలను కొనుగోలు చేయాలని చెప్పారు. సాంకేతిక సహాయం అందించే సిబ్బంది కంపెనీ తరపున ఉ ంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది , ఎకోపాం ఆయిల్ పామ్ ఆండ్ ఫ్యాట్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణల కొరకు స్థలము కేటాయించాలి: ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి): సబ్ స్టేషన్ల నిర్మాణము కొరకు మయూరి నగర్ లో ఒక



ఎకరం,నల్లగండ్ల హుడా కాలనీ లో ఒక ఎకరం చొప్పున స్థలం కెటయించాలని,సబ్ స్టేషన్ ల నిర్మాణము కొరకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ని కోరిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అమీర్ పెట్ లోని హెచ్ ఎం డి ఏ కార్యాలయంలో హెచ్ ఎం డి ఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు పలు అభివృద్ధి పనుల పై చర్చించిన టీఏసి చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మయూరి నగర్,నల్లగండ్ల హుడా కాలనీ లలో ప్రజా సౌకర్యార్థం కాలనీల సౌకర్యాల కోసం కెటయించిన స్థలంలో సబ్ స్టేషన్ ల నిర్మాణం కోసం ఒక ఎకరం స్థలం కెటయించేలా అనుమతి ఇవ్వాలని, సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలని పిఏసి చైర్మన్ గాంధీ వినతి పత్రం ద్వారా కొరడం జరిగినది.అతి పెద్ద కాలనీలు ఆయిన మయూరి నగర్, నల్లగండ్ల హుడా కాలనీలలో 1ఎకరం స్థలం కెటయించేలా చర్యలు తీసుకోవాలని,అట్టి స్తలంలో సబ్ స్టేషన్ నిర్మించుకోవడానికి ఎంతగానో తోడ్పడతుంది అని పెద్ద కాలనీ లు కావడం వలన నిత్యం కరెంట్ అంతరాయం ఏర్పడుతుంది అని కాలనీ వాసులకు,పక్క కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ అందించాలంటే ఆ ప్రాంతంలో సబ్ స్టేషన్ల నిర్మాణము అవసరం ఎంతగానో ఉంది అని,సబ్ స్టేషన్ నిర్మాణము వలన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ,ప్రజలకు సాంత్వన చేకూరుతుంది, ప్రజా అవసరాల దృష్ట్యా స్థలం కెటయించాలని, కెటయించిన వెంటనే పనులు చేపట్టి సబ్ స్టేషన్ నిర్మాణము చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హెచ్ఎండిఏ పరిధిలోని ప్రభుత్వ స్థలంలను , పార్క్ లను పరిరక్షించాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.దీని పై హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ సానుకూలంగా స్పందించడం జరిగినది.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధి లోగల పిజేఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి మండల్ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండంట్స్ అసోసియేషన్ టీమ్ స్పిరిట్ 2024-25 మండల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆయా పోటీల్లో గెలుపొందిన విద్యార్థి విద్యార్థినులకు కార్పొరేటర్ మెడల్స్, షిల్డ్ లను బహుకరించారు. ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండంట్స్ అసోసియేషన్ వారు కార్పొరేటర్ ని శాలువా కప్పి మెమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, శారీరకంగా బాగుంటేనే పిల్లలు మానసికంగా రాణిస్తారని స్పోర్ట్స్ మీట్ యొక్క ముఖ్య ఉద్దేశం అదే అన్నారు. కష్టపడి చదివి తల్లితండ్రుల కలలు నిజం చేయాలని రాష్ట్రానికి తల్లితండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల్ లెవెల్ రికగ్నైజ్ ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండంట్స్ మారోజు ఆచార్య, శ్రీనివాస్ శంకర్, అబ్దుల్ రెహ్మాన్, డాక్టర్ అనిల్ కుమార్, లయన్ డాక్టర్ వెంకటేశ్వరావు, పవన్ కుమార్, ఎస్ ఎస్ రావు, భీష్మా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇక్బాల్, చైతన్య, త్రిమూర్తులు మరియు తదితర స్కూల్ టీచర్స్ %ఆ% స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల ఆట కట్టించేందుకే హైడ్రా

### -అమీన్ పూర్ లో అక్రమ నిర్మాణాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

### -పార్కుల,చెరువులు కుంటలు,నాలాల స్థలాలను కాపాడడమే హైడ్రా లక్ష్యం

### -మీడియా సమావేశంలో పలు వివరాలను వెల్లడించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

పటాన్ చెరు/నవంబర్19(ప్రజాజ్యోతి):

అమీన్ పూర్ లో జరుగుతున్న అక్రమాలపై ఫిర్యాదులు ఎక్కువ అవడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం రోజు పర్యటించి పలు నిర్మాణాలను పరిశీలించారు. అమీన్ పూర్ పెద్ద చెరువును సమీపంలో ఉన్న పద్మావతి వెంచర్, స్వర్ణపురి హెచ్ఎంటి కాలనీ,వెదిరి టౌన్ షీప్,





వెంకటరమణ వెంచర్, గోల్డెన్ కి,వెంచర్ స్థలాల ను ఆయన తన సిబ్బందితో కలిసి పరిశీలించారు, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమీన్ పూర్ నుంచి తమ కార్యాలయానికి అక్రమ నిర్మాణాలపై అనేక ఫిర్యాదులు వచ్చాయని అందులో భాగంగానే ఈరోజు అమీన్ పూర్ మున్సిపాలిటీలో ఉన్న పెద్ద చెరువు చుట్టూరా ఉన్న కాలనీలన్నీ పరిశీలించడం జరిగిందన్నారు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మరియు పద్మావతి లేఅవుట్ ప్లాట్ ఓనర్ ల మధ్య జరుగుతున్న వివాదం తమ దృష్టి కి వచ్చిందని దానిని కూడా పరిశీలించమని,పెద్ద చెరువు ముంపు ప్రాంతాలైన కొన్ని వెంచర్ల నిర్వాసితులు గత పది రోజులుగా దీక్ష చేస్తున్నందువలన వారి సమస్యలు కూడా అడిగి తెలుసుకున్నామని ఈ సమస్యల పై త్వరలోనే ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు, వెంకటరమణ వెంచర్ లో ఉ న్న పార్క్ స్థలాన్ని కొందరు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టినట్లు తమ సర్వేలో వెల్లడైందని త్వరలోనే వాటిపైన చర్యలు తీసుకుంటామని తెలిపారు, కమిషనర్ వెంట అమీన్ పూర్ సిఐ నాగరాజు,ఎస్సై విజయ రావు,హైడ్రా సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి, నవంబర్ 19, ప్రజాజ్యోతి : టేకులపల్లి నుంచి బోడు వెళ్లే మార్గంలో రేగుల తండా, దాసుతండా వరకు గత ఏడాది నుంచి నిలిచిన బీటి రోడ్డు పనులను ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం ప్రారంభించారు. రహదారి నిర్మాణం తో పాటు డివైడర్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కనకయ్య తెలిపారు. ప్రస్తుతం గుంతలు పూడ్చే పనులు జరుగుతుండగా , అతి త్వరలోనే వీటిని నిర్మాణం చేపట్టనున్నట్లు పి. ఆర్ ఏ ఈ నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇది గణేష్, సర్దార్,ఇస్లావత్ రెడ్యా నాయక్, శివాజీ,సాయి తదితరులు పాల్గొన్నారు.



## దేశం గర్వించదగ్గ ప్రధాని ఇందిరాగాంధీ

చొప్పదండి, నవంబర్ 19 ( ప్రజా జ్యోతి): దేశ మాజీ ప్రధాని, ఏకైక మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ దేశం గర్వించదగ్గ ప్రధానులలో ఉన్నత స్థానంలో ఉంటారని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యాలయం లో ఎం సి సి అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పిలుపు మేరకు పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు ఆధ్వర్యంలో మంగళవారం శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.




శ్రీమతి గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. భారతరత్న ఇందిరాగాంధీ ఉక్కు మహిళగా పేరుగాంచారని కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్,కౌన్సిలర్, జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్, పట్టణ మాజీ అధ్యక్షులు ముద్దం తిరుపతి, కడారి శంకర్,వొళ్ళాల కృష్ణహరి,నేరుమట్ల మల్లేశం, దూస కైలాసపతి, మునిగాల సుధాకర్, గుంటి స్వరూప,గర్శకుర్తి సునీత,మచ్చ రమేష్, ఈర్ల స్వామి,చిల్ల ఐలయ్య, చిల్ల సంతోష్, చిల్ల శంకర్, అనుమాండ్ల సత్యం,పాలూరి ప్రసాద్,జహంగీర్,రజాక్, కనుమల్ల రాజశేఖర్,కల్యాణపు శ్రీనివాస్, చీకట్ల గంగరాజు,పెద్ది శ్రీనివాస్, ఇ .సంతోష్, సోమిడి శ్రీనివాస్, విద్యాసాగర్,కనుకయ్య,నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాభారతి మరమ్మతు పనులు పరిశీలించిన కలెక్టర్

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 19, (ప్రజాజ్యోతి): కాలాభారతి పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



పరిశీలించారు.ఆడిటోరియంలో లైటింగ్, సౌండ్స్ ఏర్పాటు పనులను, వేదికను, పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. ప్రేక్షకుల సీట్ల సంఖ్య, ఏర్పాటు చేయబోయే వివిధ సౌకర్యాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరమ్మతులకు సంబంధించి డివిజనల్ ఇంజనీర్ యాదగిరికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, డివిజనల్ ఇంజనీర్ యాదగిరి పాల్గొన్నారు.

## 23న కార్తీక మాస లక్ష దీపకాంతుల మహోత్సవం

కరీంనగర్ రూరల్, నవంబర్ 19, ప్రజాజ్యోతి
కార్తీక మాసం సందర్భంగా కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఈనెల 23 శనివారం సాయంత్రం కార్తీక మాస లక్ష దీపకాంతుల మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు వంగళ లక్ష్మన్ తెలిపారు. ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో శనివారం ఉదయం సామూహిక సత్యనారాయణ వ్రతం. తులసీ కళ్యాణం, సాయంత్రం అమ్మవారికి కార్తీక మాస ప్రయోక్త చతుషష్టి పూజలు, దీపాసంకల్పం, దీపారాధన, మహా మంగళ హారతి అనంతరం లక్షదీపోత్సవం కార్యక్రమం జరిగుతుందని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు భాగస్వాములై అమ్మవారి కపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## ఘనంగా సంకష్టహర చతుర్థి పూజలు

కరీంనగర్ రూరల్, నవంబర్ 19, (ప్రజాజ్యోతి)



సంకష్టహార చతుర్థి సందర్భంగా మంగళవారం కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలోని లక్ష్మిగణపతికి ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఘన పూజలు జరిగాయి. స్వామి వారలకు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి పూజ కార్యక్రమాలనసు ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ కమిటి బాధ్యులు వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణచారి, నీరుమల్ల తిరుపతి, భక్తులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థినికి నృత్య జ్ఞాన జ్యోతి అవార్డు

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 19, (ప్రజాజ్యోతి)



సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు కళల పట్ల అవగాహన పెరుగుతుందని,విజయం చాలా సులభంగా సాధించవచ్చని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థినికి నృత్య జ్ఞాన జ్యోతి అవార్డు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలు విద్యార్థులకు నూతన అధ్యాయాన్ని ఆవిష్కరిస్తుందని, కళలపట్ల అవగహానతో పాటు వాటిలోని విషయాలను సమగ్రంగా తెలుసుకోవడం ద్వారా కళలను, సాంప్రదాయాలను, ఆచారాలను మర్యాదచేసిన వారవుతామని చెప్పారు.మన దేశం విభిన్న కళలకు నిలయమని,భారతీయులకు కళల పట్ల అపారమైన గౌరవం ఉన్నదని దీనిని దృష్టిలో పెట్టుకొని పాఠశాలలో సైతం అపార అనుభవం కలిగిన కళాకారులచే విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రదర్శిస్తున్న విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తూ వారిని అగ్ర భాగాన నిలుపుతున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో బాసరలో శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళానృత్య సంస్కృతి సంస్థ వారు నిర్వహించినటువంటి శ్రీ జ్ఞాన సరస్వతికి నృత్య అర్చన లో అద్భుత ప్రదర్శన కనబరిచిన టి. వరుణ్య, 6వ తరగతి, నృత్య జ్ఞాన జ్యోతి అవార్డును ప్రధానం చేయడం జరిగిందని చెప్పారు. అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన విద్యార్థినిని ఘనంగా సత్కరించారు. రానున్నటువంటి రోజులలో మరిన్ని చారిత్రాత్మక విజయాలను నమోదు చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ముదిరాజుల అభయహస్తం హామీలు సీఎం వెంటనే నెరవేర్చాలి

### నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయండి

### ముదిరాజు మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం పిలుపు

సుల్తానాబాద్, నవంబర్ 19(ప్రజా జ్యోతి): నవంబర్ 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసే దశలో పల్లె పల్లెకు ఎగిరే ముదిరాజ్ జెండా ముదిరాజుల గుండెల్లో చైతన్య ఎజెండాగా మారాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల మల్లేశం అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని పూసాల పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద ముదిరాజ్ కుల బాంధవులతో కలిసి తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాల పోస్టర్ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుర్రాల మల్లేశం మాట్లాడుతూ అభయ హస్తం కామారెడ్డి డిక్లరేషన్ లో మొదటి అంశంగా ఉన్న బీసీ రిజర్వేషన్ అంశానికి .సంబంధించి కుల గణన సంపూర్ణంగా పూర్తి చేసి బీసీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన పెంచాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అభయహస్తం హామీలన్నింటిని నెరవేర్చాలన్నారు. ముదిరాజులను బిసి-డి నుండి ఏలోకి వెంటనే చేర్చాలని గుర్రాల మల్లేశం డిమాండ్ చేశారు. ముదిరాజుల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీని కార్పొరేషన్ లిమిటెడ్ను ఏర్పాటు చేయడం సంతోషం కలిగించిన 50 కోట్లు కాకుండా అధిక



జనాభా ఉన్నందున 1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ కల్పించాలన్నారు. తెలంగాణ మత్స్య శాఖకు 3000 కోట్లు కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని గుర్రాల మల్లేశం డిమాండ్ చేశారు. పుట్టు స్వామి కమిషన్, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వెంటనే బీసీ కమిషన్ నియమించి ముదిరాజులను బిసి-డి నుండి ఏలోకి మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ డైరెక్టర్ గరిగంటి కుమార్ బాబు, జిల్లా మాజీ డైరెక్టర్ కుందేళ్ళ శ్రీనివాస్, ముదిరాజ్ మహాసభ సీనియర్ నాయకులు బోయినివినోద్, మాజీ సర్పంచ్ పసిడ్ల రవీందర్, పూసాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు చొప్పరి శ్రీను, నాయకులు కంకణాల శ్రీను, పోచ వేన రవీందర్, ఉస్టెం లక్ష్మీనారాయణ,ఉస్తెం శ్రీనివాస్, శ్రీకాంత్, వినయ్, భరత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వివి రంగనాథన్‌కు సన్మానం

### - యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్

కోరుట్ల నవంబర్ 19 ప్రజాజ్యోతి
యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సేవా దృక్పథం, మానవతా భావంతో ప్రజలకు అండగా నిలిచిన డాక్టర్ వి.వి. రంగనాథన్ ఎండి. జనరల్ ఫిజీషియన్ కు ఘన సన్మానం . గత 15 సంవత్సరాలుగా ఆదిత్య హాస్పిటల్ లో ప్రజల ఆరోగ్య రక్షణకు అంకితమై పని చేస్తూ, అనేక మంది ప్రజలకు ఆశాజనక సేవలను అందిస్తున్నారు. ప్రత్యేకంగా కరోనా మహమ్మారి సమయంలో మరియు వైరల్ జ్వరాలు విజృంభించిన సమయంలోనూ డాక్టర్ రంగనాథన్ తన అనుభవంతో ఎంతో మంది ప్రాణాలను కాపాడారు. యునైటెడ్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ, "డాక్టర్ రంగనాథన్ ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఎన్నో ప్రాణాలను కాపాడారు. కోరుట్ల ప్రజలకు ఆయన దొరకడం నిజంగా అదృష్టం," అని ప్రశంసించారు. అదేవిధంగా జగిత్యాల డిస్టిక్ కాంగ్రెస్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్. కోరుట్ల పట్టణం 32వ వార్డు ఇంచార్జ్ వసీం మాట్లాడుతూ డాక్టర్ రంగనాథన్. ప్రజల కష్టకాలంలో ఎప్పుడూ ముందు ఉండి, సకాలంలో చికిత్సలు అందించడం ద్వారా వారిలో నమ్మకాన్ని కలిగించారు. వైరల్ జ్వరాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు తక్షణం చికిత్స అందించి, ఆపదలో ఉన్న వారికి ధైర్యం కలిగించడం ద్వారా ఆయన ప్రజల జీవితాలలో అద్భుత మార్పు తీసుకొచ్చారు. ఈ ఆపత్కాలంలో చూపించిన పట్టుదల, సహనం, మరియు సేవా దృక్పథం కారణంగా ఆయన కోరుట్ల ప్రజల హృదయాల్లో మరుపురాని గుర్తుగా నిలిచారు. కోరుట్ల ప్రజలు ఆయనను దేవదూతగా భావిస్తూ, ఆయన సేవలను తమ జీవితానికి వరంగా భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో.



కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్. యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ జగిత్యాల డిస్టిక్ జర్నల్ సెక్రెటరీ మహమ్మద్ మసీయుద్దీన్. కోరుట్ల పట్టణ కోశాధికారి అదనాన్ షకీల్. కోరుట్ల పట్టణ జనరల్ సెక్రెటరీ ఎం ఏ జమీల్. కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షులు ఎండి బషీరుద్దీన్. స్థానిక ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొని డాక్టర్ రంగనాథన్. గౌరవాన్ని తెలియజేస్తూ, ఆయన చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

కోనరావుపేట నవంబర్ 19 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ



కార్యాలయంలో మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో మాజీ ప్రధాని,ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ షాష మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ దేశంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి కూడు, గూడు, బట్ట కల్పించాలని గొప్ప సంకల్పంతో గరీబి హటావో అనే సంక్షేమ పథకాన్ని ప్రారంభించారన్నారు. ఎన్నెన్నో నూతన సంస్కరణలను హరిత విప్లవం ప్రవేశ పెడుతూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ డైరెక్టర్ కరెడ్ల రమేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షులు మాందాల లింబయ్య, పెంతల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి నరసింహాచారి,నాయకులు బైరాగోని నందు గౌడ్, బోయిని దేవరాజు, అజీమ్ పాషా,వంగపల్లి శోభన్ సదానందం, కాశీరాం,బండి పౌలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ప్రతిభ, స్ఫూర్తి పలువురికి ఆదర్శం

### క్రీడా పోటీల్లో మేయర్ వై.సునీల్ రావు

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 19, (ప్రజాజ్యోతి)
దివ్యాంగులు చాటుతున్న ప్రతిభ, స్ఫూర్తి పలువురికి ఆదర్శనీయమని నగర మేయర్ వై.సునీల్ రావు అన్నారు.వచ్చే నెల 3న దివ్యాంగుల



దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో దివ్యాంగులకు ఆటలు, క్రీడా పోటీలు నిర్వహించారు. మహిళలు పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నగర మేయర్ వై.సునీల్ రావు, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై జెండా ఊపి క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సునీల్ రావు మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. పోటీల్లో దివ్యాంగ క్రీడాకారులు మంచి ప్రతిభ చాటారని, వారు రాబోయే రోజుల్లో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు పీఈటీలు చొరవ చూపాలని అన్నారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్ నుండి పోటీల్లో పాల్గొన్న దివ్యాంగులు రాష్ట్రస్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు. దివ్యాంగులు చదువుకునే పాఠశాలల్లో



ఎటువంటి సౌకర్యాలు కావాలన్నా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు దివ్యంగ విద్యార్థులు పాడిన పాటలు, నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్, మాజీ మేయర్ రవీందర్ సింగ్, రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు పెండ్యాల కేశవరెడ్డి, లయన్స్ క్లబ్ బాధ్యులు చిరుదం సురేష్, పారేళ్ల శ్రీనివాస్, శరత్ కృష్ణ, సిడిపివోలు సబిత, కస్తూరి, శ్రీమతి పాల్గొన్నారు.

## సుందరగిరిలో హైనా దాడిలో లేగదూడ మృతి

### బాధిత రైతును ప్రభుత్వ ఆదుకోవాలన్న గ్రామస్తులు

చిగురుమామిడి నవంబర్ 19:(ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన వంతడుపుల వెంకటస్వామి అనే యువ రైతుకు చెందిన లేగ దూడపై హైన దాడి చేయగా తీవ్ర గాయాలతో మంగళవారం మృతి



చెందినట్లు బాధిత రైతు వెంకటస్వామి తెలిపారు. వ్యవసాయ పొలం వద్ద కట్టేసిన లేగ దూడపై మంగళవారం తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో హైన దాడి చేసినట్లు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు వెంకటస్వామి తెలిపారు.దాదాపు 20వేల రూపాయల విలువచేసే లేగ దూడ మృత్యువాత పడినట్లు బాధిత కుటుంబ సభ్యులు బోరున విలపించారు.బాధిత రైతు వెంకటస్వామిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని తోటి రైతులు కోరుతున్నారు

## టీబి క్షయ చాంపియన్స్ కు శిక్షణా కార్యక్రమం

జమ్మికుంట, నవంబర్19,ప్రజాజ్యోతి : జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో కరీంనగర్ జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు క్షయ నివారణ విభాగం టీబి అలర్ట్ ఇండియా -ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ వారి సహకారం తో వావిలాల, ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల ఆధ్వర్యంలో మంగళవారం టీబి చాంపియన్స్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో భీమేష్ హాజరై మాట్లాడుతూ క్షయ వ్యాధితో బాధపడి ఆ వ్యాధి నుండి విజేతలుగా మారారని మిమ్ములను ఎంపిక చేసి ఇతరులకన్నా ప్రత్యేకంగా ఉండాలని అన్నారు.. ఈ ట్రైనింగ్ లో టీబి వ్యాధి గురించి మంచి విషయాలు నేర్చుకొని సమాజంలో ఈ టీబి వ్యాధి నిర్మూలనకు గ్రామాలలో మీ వంతు సహాయం చేయాలని మీ ద్వారా సమాజంలో టీబి వ్యాధిపైన గ్రామపంచాయతి మీటింగ్స్ లో, స్కూల్స్ లో, మహిళా సంఘాల మీటింగ్స్ లో,అవగాహన కార్యక్రమాలు చేస్తూ ఈ వ్యాధి నిర్ములనకు సహకరించాలని కోరారు..ఇల్లందకుంట డాక్టర్ తులసీదాసు మాట్లాడుతూ ఈ టీబి వ్యాధి గురించి వ్యాధి లక్షణాల గురించి, వ్యాధి ఇతరులకు సోకకుండా వుండటానికి జాగ్రత్తల గురించి వివరించారు..ఈ శిక్షణా కార్యక్రమం కొరకు ఆరోగ్య ఉపకేంద్రం వారీగా సిబ్బంది సహకారంతో క్షయ వ్యాధితో పోరాడి గెలిచిన వారిని ఎంపిక చేసి వారికి క్షయ వ్యాధి నివారణ పై శిక్షణ ఇచ్చారు.. శిక్షణ అనంతరం వారిచే గ్రామాలలో టిబి వ్యాధి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రామంలో క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిలో ధైర్యం నింపుతూ వారిని వ్యాధినుండి విముక్తులను చేయాలని అని వావిలాల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ అన్నారు...ప్రభుత్వం క్షయ వ్యాధికి ఉచిత వైద్యం అందిస్తుందని లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ వహించకూడదు వెంటనే నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని జమ్మికుంట టీబి సూపర్ వైజర్ దేవేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి సూచించారు... ఏసి ఎస్ ఎం కోఆర్డినేటర్ అశోక్ మాట్లాడుతూ అందరు టిబి వ్యాధి పైన అవగాహన కలిగి వుండాలని, మీ ద్వారా సమాజంలో వ్యాధిపైన అవగాహన కల్పించాలని దాని కొరకు మీకు ఈ కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పుతున్నామని వాటి ద్వారా ఎక్కడ ఎలా మాట్లాడాలో వారికి అవగాహన కల్పించారు..ఈ కమ్యూనిటీ ఎంగేజిమెంట్ కార్యక్రమాల ద్వారా పంచాయతి రాజ్ విభాగంతో కలిసి అన్ని డిపార్ట్మెంట్స్ సహకారంతో కరీంనగర్ జిల్లా లోని గ్రామాలను క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా మార్చడమే ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం అని జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్ తెలిపారు..ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన ఎం ఎల్ హెచ్ పి, మెహన్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్, దేవేందర్ రెడ్డి టిబి సూపర్ వైజర్, సధానందం హెల్త్ సూవర్ వైసర్, టిబి అలెర్ట్ ఇండియా సిబ్బంది తిరుపతి, గీతాంజలి పాల్గొన్నారు.





## ఎఐటియుసి కృషి ఫలితంగానే కార్మికులకు టైమ్ రేటెడ్ ప్రమోషన్లు

ఇల్లందు, నవంబర్ 19, ప్రజాజ్యోతి:

ఎఐటియుసి కృషి ఫలితంగానే ఇల్లందు కార్మికులకు టైమ్ రేటెడ్ ప్రమోషన్లు



రావడం జరిగిందని ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ లు తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రమోషన్లు కల్పించిన జియం జాన్ ఆనంద్, డిజియం పర్సనల్ జీవి. మోహన్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 17న పంపు ఆపరేటర్ ప్రమోషన్ ఇంటర్వ్యూ నిర్వహించారని, కోల్ షాంప్లింగ్, డంప్ మెన్ ట్రిప్ మెన్ ప్రమోషన్లు ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రమోషన్ల విషయంలో ఎఐటియుసి కృషిని కార్మికులు గ్రహించాలని కోరారు.

## సర్వే విభాగంలో ఖాళీగా పోస్టులకు వ్రాత, ప్రాక్టికల్ పరీక్ష నిర్వహణ

ఇల్లందు, నవంబర్ 19, ప్రజాజ్యోతి:

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్ ఆదేశాల మేరకు సర్వే విభాగంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ చైన్ మెన్, చైన్ మెన్ పోస్టుల కొరకు అర్హత కలిగిన ఉద్యోగుల నుండి దరఖాస్తు కోరడం జరిగింది. దరఖాస్తులు చేసుకున్న ఉ





ద్యోగులకు యస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంవిటిసి కార్యాలయంలో వ్రాత, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ చైన్ మెన్-2, చైన్ మెన్-2 పోస్టుల కొరకు నోటిఫికేషన్ విడుదల చేసి అర్హత ఉన్నవారి నుండి దరఖాస్తులు స్వీకరించి వారికి పరీక్షలు (వ్రాత, ప్రాక్టికల్) నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షలు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎజియం (ఐఇ) గిరిధర్ రావు, డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, డిజియం (సర్వే) బాలాజీ నాయుడు, సర్వే అధికారి రవీందర్, ఎంవిటీసీ మేనేజర్ అంజిరెడ్డి, క్లర్క్ మౌనిక, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మోడిఫైడ్ సైలెన్సర్లపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్

### వింత శబ్దకాలుష్యం కలిగించే 25 సైలెన్సర్లు తొలగింపు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ద్విచక్ర వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన వారిపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో మంగళవారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే బుల్లెట్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇటీవల కాలంలో కొందరు యువత ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి.. అధిక శబ్దం వచ్చే వాటిని





అమర్చుతున్నారని, దీని వల్ల విపరీతమైన ధ్వని కాలుష్యం ఏర్పడడంతో పాటు.. ప్రజలు భయభ్రంతులు కలిగేలా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలు ఫిర్యాదు వస్తున్నాయని అన్నారు. మరి కొందరు వాహనాల హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని, అటువంటి వాళ్ల ఆట కట్టించేందుకు ట్రాఫిక్ పోలీసు దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వాళ్ళు పై కఠిన చర్యలకు సిద్ధమైందని అన్నారు.

మంగళవారం 25 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకూ తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ.1,000 జరిమానా విధించారమని, ఇకపై ధ్వని కాలుష్యాన్ని కల్గించే వాహనాన్ని సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ముందుగా సంబంధిత వాహనానికి ఉన్న మోడిఫైడ్ సైలన్సర్ను తొలగించి, జరిమానా వేసి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తొలగించిన సైలెన్సర్ల స్థానంలో ఆ సంస్థ ఇచ్చిన పొగగొట్టాలని అమర్చాలని సూచిస్తున్నామని పెర్కొన్నారు. ఈ డ్రైవ్ లు ఇంకా కొనసాగుతాయని నిబంధనలు అతిక్రమించి తరచూ ఇలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని అన్నారు. అదేవిధంగా లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐ మోహన్ బాబు,ఆర్ ఐ సాంబశివరావు, ఎస్సై రవి, సాగర్,వెంకన్న, రాము పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

ఇల్లందు, నవంబర్ 19, ప్రజాజ్యోతి:

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మంగళవారంకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఇందిరానగర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, జగదాంబ సెంటర్, గోవింద్ సెంటర్ లోని ఇందిరాగాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ మొదటి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఇందిరా గాంధీ దేశానికి అనేక సేవలు చేశారని కొనియాడారు. ఇందిరా గాంధీ కాంగ్రెస్ పార్టీ నా యకత్వంలో పలు పర్యాయాలుగా దేశ ప్రధాన మంత్రి పదవిని చేపట్టి దేశ ప్రజలకు అద్భుతమైన పాలన అందించిందని సేవలను గుర్తు చేశారు. పేదరిక నిర్మూలనకు కృషి చేసిందని, దేశం కోసం సర్వస్వం ధారపోసిన మహనీయురాలు ఇందిరా గాంధీ అన్నారు.

రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయాకరణ, 20 సూత్రాల కార్యక్రమం వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి ఇందిరా గాంధీ ఎంతగానో కృషి చేశారని



పేర్కొన్నారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూయ, ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వరరావు, వార రవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, కమల్ కుమార్ కోరి, సుదర్శన్ కోరి, జాఫర్, ఉల్లింగ సతీష్, పెండ్యాల రాజు, మాలోత్ రాజేష్, పందిళ్ళ వెంకటేశ్వర్లు, కౌశిక్, ఎర్రసంగి వెంకన్న, వచ్చా వెంకన్న, మహమ్మద్ అక్తర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షుడు స్వరూప, మాజి సర్పంచ్ పాయం స్వాతి, నిర్మల, కమలమ్మ, చెంచమ్మ, అనితమ్మ, వీరు, ఝాన్సీ, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదు

ఇల్లందు, నవంబర్ 19, ప్రజాజ్యోతి:

పదవి, హోదా గుర్తింపును అందించిన గులాబీ పార్టీని విమర్శించే నైతిక హక్కు మీకు లేదని బిఆర్ఎస్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, లకవత్ దేవీలాల్ నాయక్, శీలం రమేష్, పరుచూరి వెంకటేశ్వర్లు, జబ్బార్ లు పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు



మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ భవన్ ను హేళన చేస్తున్నవారందరు ఒకప్పుడు అదే తెలంగాణ భవన్ లో అపాయింట్మెంట్ ల కోసం వేచి చూసిన రోజులు మరిచిపోయారా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే హరిప్రియను విమర్శించే హక్కు ఎవరికీ లేదని, నేడు ఇల్లందులో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి అసెంబ్లీలో కొట్లాడి నిధులు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో హరిప్రియ నాయక్ తెచ్చిన అభివృద్ధి నిధులతోనే నేడు ఇల్లందులో కొబ్బరికాయలు కొట్టి శిలాఫలకాలు వేసి శంకుస్థాపనలు చేస్తున్నారన్నారు. లగచర్లలో గిరిజనుల పట్ల జరిగిన అన్యాయాన్ని తెలంగాణ భవన్ లో హరిప్రియ నాయక్ ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ వారు ఎందుకు హడలెత్తుతున్నారో అర్థం కావడం లేదని తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో గెలిచిన ఏ ఎమ్మెల్యే నేటి వరకు అసెంబ్లీలో మాట్లాడిన చరిత్ర లేదని ఇల్లందు నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి గురించి అసెంబ్లీలో మాట్లాడిన ఏకైక ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బంది పెట్టడం కాకుండానే హైడ్రా పేరుతో హడలెత్తిస్తుందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తామంటూ మళ్లీ వెనుకటి రోజులు తీసుకొచ్చారని, ఇందిరమ్మ ఇళ్లకు గ్యారెంటీ ఏమో కానీ, ప్రజలు కష్టం చేసి కట్టుకున్న ఇళ్లకు గ్యారెంటీ లేకుండా పోయిందని ఆరోపించారు. ఇల్లందు నియోజకవర్గంలో కలగా మారిన బస్ డిపో కలనీ సాకారం చేసిన ఘనత హరిప్రియ, గులాబీ పార్టీదేనని, 100 పడకల ఆసుపత్రి నుంచి డయాలసిస్ వరకు ఇలా చెప్పుకుంటూ పోతే నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనుల కొరకు దాదాపు రూ.1800 కోట్లతో చేశారని తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో ఈరోజుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సర కాలం దగ్గరకు వస్తున్న కూడా నియోజకవర్గ కోసం కొట్లాడి తీసుకొచ్చింది ఒక రూపాయి కూడా లేదని విమర్శించారు. మరొమారు బిఆర్ఎస్ పార్టీ, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఈ సమావేశంలో నాయకులు అజ్మీర బావుసింగ్, నారపాక వసంతరావు, గిన్నారపు రాజేష్, సాతాల హరికృష్ణ, చాంద్ పాషా, మునిగంటి శివ, భూక్య సురేష్, పాలడుగు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ 107 వ జయంతి వేడుకలు

చర్ల, నవంబర్ 19: (ప్రజా జ్యోతి )

భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా చర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులుఆవుల విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో,స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ 107వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం జాతీయ సమైక్యత దినోత్సవం గా జరుపుకుంటుందని తెలిపారు. దేశంలోని పేద ప్రజల కోసం ఖానా మకాన్ (భోజనము, ఇల్లు) ప్రతి పేదవారికి అందించిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుందన్నారు. వ్యవసాయ భూములను పేదవారికి పంచిన ఘనత శ్రీమతి ఇందిరాగాంధీ గారికి దక్కిందన్నారు. బ్యాంకులను జాతీయం చేయడం వలన ప్రజలకు మరింత చేరువ చేశారన్నారు. నెహ్రూ గారి నుంచి అందిపుచ్చుకున్న



నాయకత్వ పటిమతో ఉక్కు మహిళగా ఇందిరా గాంధీ గారు దేశ ప్రజలకు మేలు చేసిన ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారని, ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ రైతు కాంగ్రెస్ నాయకులు ఇందల బుచ్చిబాబు, చర్ల మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కారంపూడి సాల్మన్ రాజు, తోటమల్ల వరప్రసాద్, ఇర్పాశ్రీనివాసరావు, కణితి శ్రీనివాసరావు,గుడిమెట్ల సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాలను కాల్చితే కాలుష్యం .. కలియదున్నితే భూసారం

టేకులపల్లి, నవంబర్19,ప్రజాజ్యోతి :

మండలంలోని వానాకాలం వరి కోతలు దాదాపు పూర్తవగా, రైతులు యాసంగి సాగుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో



వానాకాలంలో పంటను కోశాక వెంటనే వరి కొయ్యలను,మిగిలిన గడ్డిని రైతులు తగుల బెడుతున్నారు. దీంతో పొలంలో కీటకాలు, వ్యాధి కారక సూక్ష్మజీవులు నశింపజేయవచ్చు అనేది రైతుల అభిప్రాయంగా ఉన్నది. కానీ వరి కొయ్యలను కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడడమే కాక భూసారాన్ని వృద్ధి చేసేందుకు ఉపయోగపడే పదార్థాలు నశించి పోతాయని, వాటిని కాల్చకుండా భూమిలోనే కలియదున్నితే మంచి ఫలితాలు పొందవచ్చన ఇల్లందు వ్యవసాయ శాఖ అధికారి లాల్ చంద్ తెలియపరుస్తున్నారు.వరి కొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాలను వాటిని భూమిలో కలియదున్నితే చేకూరే లాభాలు ఉన్నాయి.వరి కోయ్యలను, వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం ద్వారా వాతావరణం లో కాలుష్యం పెరుగుతుంది. కాలుష్యం పెరగడానికి కారణమైన కార్బన్ మోనాక్సైడ్ ,కార్బన్ డై ఆక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్, విషవాయువు వెలువడి మానవాళికి వివిధ రకాల శ్వాస కోశ వ్యాధులు, క్యాన్సర్ రోగులతో పాటు, ఆమ్లాపు వర్షాలు కురవడం వంటి పరిణామాలు జరిగి పంట నాశనం అవ్వడం జరుగుతుంది. చీడపీడలు ఎక్కువై పంటలను నాశనం చేస్తాయి. కీటకాల పెరుగుదల తగలబడకుండా ఉన్న అవశేషాలు, కీటకాలు వ్యాధులకు నివాసాలుగా మారతాయి. జీవ వైవిధ్యం తగ్గడం మట్టిలోని సూక్ష్మజీవాలు దెబ్బతిని భూమి సంతులనం



కోల్పోతుంది. నీటి నిల్వ తగ్గడం కాల్చడం వల్ల మట్టిలో నీటి నిల్వ సామర్థ్యం తగ్గి భవిష్యత్ పంటలకు ఎక్కువ నీటి అవసరం ఉంటుంది.వరి అవశేషాలను కాల్చకుండా పున:సంస్కరణలు చేసుకోవడం వల్ల భూమి ఆరోగ్యం మెరుగు పడేలా, పర్యావరణ పరిరక్షణ ఉండేలా చేస్తోంది. వరి గడ్డి పెరిగేందుకు నత్రజని, భాస్వరం, పొటాశ్, సూక్ష్మ పోషకాలను తీసుకుంటుంది. తిరిగి ఈ కొయ్యలను నేలలో కలపడం ద్వారా సేంద్రియ పదార్థాలుగా మారి భూసారాన్ని పెంచుతాయి. వరి కోసిన వెంటనే మిగిలిన తేమను ఉపయోగించుకుని దున్నడం వల్ల వరి అవశేషాలు మట్టితో కప్పబడి కుళ్లే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఇలా చేయడం వల్ల నేలలో పగుళ్లు రావడం, తేమ ఆవిరి కావడం తగ్గుతోంది.వర్షపు నీరు నేలలోకి ఇంకిపోవడం ద్వారా నేల కోతను అరికట్టవచ్చు. ఈ యొక్క పెద్ద పదార్థాలను భూమిలో కలయబెట్టిన తరువాత ఎకరానికి మూడు బస్తాల సింగిల్ సూపర్ ఫాస్పేట్ ఎరువును వాడితే తొందరగా కుళ్ళి భూమిని సారవంతం చేస్తుందని తెలిపారు . ఆ తర్వాత మాత్రమే రెండవ పంటకు పోవాలని రైతులకు తెలియజేశారు. పంటలపై మరిన్ని వివరాల కోసం సంబంధిత వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులను, మండల వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని ఇల్లందు ఏడిఏ లాల్ చందు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో అన్నపూర్ణ, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గొత్తి కోయలకు రగ్గులు పంపిణీ చేసిన కొనకళ్ళ సుధా

సత్తుపల్లి నవంబర్19 ప్రజా జ్యోతి:

సత్తుపల్లి పట్టణానికి చెందిన సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు, ఆయుర్వేద వైద్యురాలు కొనకళ్ళ సుధారాణి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట మండలం, చెన్నాపురం కాలనీ కి చెందిన గొత్తి కోయలు చలికి ఇబ్బంది పడుతున్నారు అనే విషయం తెలుసుకున్న ఆమె, మంగళవారం వారి దగ్గరికి వెళ్లి



రగ్గులు,పళ్ళు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలి ఎక్కువగా ఉండటంతో వారికి కొనుక్కునే స్తోమత లేకపోగా, వారికి చిన్న సహాయం అందజేయటం ఆనందంగా ఉందని అన్నారు.

## సీపీఐ నాయకులు జిల్లా లాలు మృతి

### నివాళులర్పించిన భాగం హేమంతరావు, మహమ్మద్ మౌలానా

పాలేరు నవంబర్ 19 ప్రజా జ్యోతి

పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల పరిధిలోని గైగోళ్లపల్లి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు జిల్లా లాలు అనారోగ్య కారణాలతో హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ లు మంగళవారం పార్థీవ దేహాన్ని సందర్శించి ఎర్రజెండా





కప్పి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ సంగబత్తుల వెంకటరెడ్డి తో ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించారని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎర్రజెండాను వదలకుండా చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు గానే ఉన్నారని ఆయన అకాల మరణం ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి భూక్యా నరసింహ, జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్, సీపీఐ నేలకొండపల్లి మండల నాయకులు పాల్తియా శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మట్టే గురవయ్య, సీపీఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, శాఖ కార్యదర్శి తేలు పిచ్చయ్య, సహాయ కార్యదర్శి జిల్లా శంకర్, మండల నాయకులు కత్రోజు పందు రంగా చారి, సంగబత్తుల ఉపేందర్ రెడ్డి, జిల్లా సైదులు, జిల్లా బిక్షం, జిల్లా గురవయ్య,జిల్లా వెంకన్న, జిల్లా ఉపెందర్,జిల్లా హుస్సేన్, జిల్లా గోపి తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో అపరకర్మల భవనం కొరకు విజ్ఞాపన

ప్రజా జ్యోతి మధిర

మధిర మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో మధిర పట్టణంలో అపర కర్మల భవనం లేక చాలా ఇబ్బంది పడుతున్న



విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చి గతంలో శివాలయం రోడ్ లో ఉన్న కేతేపల్లి రాజేశ్వరరావు,జయలక్ష్మి పేరు మీద ఉన్న అపర కర్మల భవనాన్ని పునరుద్ధరించవలసిందిగా మనవి చేయటం అయినది. బీద ఆర్యవైశ్యులు అద్దెకు నివాసం ఉండే ఇళ్లల్లో అపరకర్మల కొరకు అనుమతించకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆర్యవైశ్యులే కాక హిందూ సమాజమంతా కూడా శ్రాద్ధ కర్మలు చేసుకొనుటకు అపరకర్మల సత్రం లేక చాలా ఇబ్బంది పడుతున్న విషయం అధికారుల దృష్టికి, మరియు రాజకీయ నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగింది. సదరు విషయాన్ని గమనంలోనికి తీసుకొని మున్సిపాలిటీ అధికారులు,రాజకీయ నాయకులు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి, కోశాధికారి చెడే రామకోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు మహంకాళి వెంకట శ్రీనివాసరావు, మధిర పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వంగవేటి రాజశేఖర్, కోశాధికారి వేములపల్లి శ్రీనివాసరావు, మాజీ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పల్లబోతు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐరిఫ్ ఫైనాన్స్ బ్యాంక్ బాధితురాలు ఆత్మహత్యయత్నం

ప్రజా జ్యోతి ఆర్సీ మధిర

ఐరిఫ్ ఫైనాన్స్ బ్యాంక్ ఏజెంట్ సతీష్ మాయమాటలు నమ్మి గుగ్గిళ్ళపు వెంకటేశ్వరరావు (లేటు) లోన్ తీసుకున్నారు ఆ సమయంలో ఆయన కూతురు కేతినేని రాజేశ్వరి లోన్లు వ్యతిరేకించారు రాజేశ్వరికి తండ్రికి తప్పుడు సమాచారం ఇచ్చి లోనుకు అంగీకరింప చేశారు ఇటీవల కాలంలో గుగ్గిలపు వెంకటేశ్వర్లు గత రెండు సంవత్సరాలుగా కిస్తీలు కడుతున్నారు బ్యాంకు ఏజెంట్లు చేస్తున్న ఒత్తిడికి అనారోగ్యానికి గురై కిస్తీలు చెల్లించలేనేమోనని భయంతో ఆత్మహత్య చేసుకున్నారు. ఆ తరువాత



ఫైనాన్స్ బ్యాంకు సిబ్బంది కిస్తీలను కేతినేని రాజేశ్వరి చెల్లించాలని ఒత్తిడి చేశారు తాను ఒంటరి మహిళలని తనకు చిన్న బాబు ఉన్నాడని తన కుటుంబం పోషించుకోవడమే కష్టంగా ఉందని లోనుకు నాకు సంబంధం లేదని మొరపెట్టుకుంది. అప్పుడు ఫైనాన్స్ బ్యాంక్ ఏజెంట్ లోను మీ నాన్నగారి పేరు మీద కాదు మీ పేరు మీదనే ఉందని మీ నాన్నగారికి ఇన్సూరెన్స్ లేదు నీకు మాత్రమే ఇన్సూరెన్స్ ఉంది నీవు చనిపోతే తప్ప ఇన్సూరెన్స్ రాదు అని కిస్తీలు తప్పనిసరిగా కట్టాలని వేధించడం మొదలు పెట్టారు ఈ వేధింపులకు నిరసనగా ది 18 నవంబర్ 2024 నా ఐరి బ్యాంక్ ఎదుట నిరసన చేయడం జరిగింది. ఆ సందర్భంగా హైరి ఫ్ ఫైనాన్స్ కంపెనీ ఉద్యోగులతో జరిగిన సంభాషణలో మీరు చనిపోయిన పర్వాలేదు కానీ కిస్తీలు మాత్రం తప్పనిసరిగా కట్టాల్సిందే చట్టబద్ధంగా మాకు అన్ని అనుకూలంగా ఉన్నాయి అంటూ మాట్లాడిన మాటలు ఆమెను మరింత కలిసి వేశాయి.

ఆమె చివరి కోరికగా తమ కంటూ ఆస్తి ఏమీ లేదని తాను ఎవరిని మోసం చేయలేదని తనని ఐ రి ఫ్ బ్యాంక్ వారు మోసం చేశారని తన మరణానంతరం ఉన్న ఇల్లును తన చిన్న బాబుకు వచ్చేటట్లు చూడాలని వేడుకుంటూ సిపిఎం మండల కార్యదర్శి మందా సైదులు వాట్సాప్ లో వాయిస్ మెసేజ్ పంపించారు వెంటనే సైదులు స్పందించి రాయపట్నం గ్రామంలోని పార్టీ కార్యకర్తలను వారి ఇంటికి పంపించి తలుపులు పగలగొట్టి ఫ్యాన్ కు వేలాడుతున్న ఆమెను కిందకు దింపి మధిర ప్రభుత్వ హాస్పటల్ తరలించడం జరిగింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఫైనాన్స్ బ్యాంకుల ఆగడాలను ఆపండి.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

### మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్

ఎల్లారెడ్డి నవంబర్, 19 (ప్రజా జ్యోతి )

పేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి గొప్ప వరమని ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలోని పలువురు అనారోగ్యంతో బాధపడుతుండడంతో



వారికి సీఎం సహాయ నిధి నుంచి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వైద్య ఖర్చులను మంజూరు చేయించి, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సంబంధించిన చెక్కులను చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. అన్నివర్గాలకు ప్రభుత్వం అండగా ఉంటోందన్నారు. ఎల్లారెడ్డిలో అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మందికి సీఎం సహాయ నిధి అందించినట్లు చెప్పారు. భవిష్యత్‌లో ఇంకా సాయం అందజేస్తానని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు స్థానికుల నాయకుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, కౌన్సిలర్ అల్లం శ్రీను కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాయాజోద్దీన్,విద్యాసాగర్, వెంకన్న, షేకవత్ అలీ,తిరుపతి,ప్రశాంత్ గౌడ్,ఇంతియాజ్, సజ్జత్,శంకర్, సుజిత్,అశోక్,రాములు, సాయిలు,యేసు,రాములు, ప్రసాద్,సిద్దు,భూమయ్య,సతీష్,మహేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఎల్లారెడ్డి నవంబర్ 19 (ప్రజా జ్యోతి )

ఎల్లారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్



నాయకులు నాగం రాజయ్య గారి తల్లి బాల కిష్టవ్వ సోమవారం మృతి చెందడంతో. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజుల సురేందర్ పార్టీ కార్యకర్తలతో కలిసి వారి కుటుంబానికి పరామర్శించారు. వారి కుటుంబానికి అన్ని విధాలు అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆదిమూలం సతీష్, ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, 4వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఎరుకల సాయిలు, కళ్యాణి మాజీ సర్పంచ్ రఘువీర్ గౌడ్, సురేందర్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ విజయోత్సవాల సందర్భం గా ఇందిరా గాంధీ వ్యవసాయ ప్రతిభ పురస్కారాలు

జహీరాబాద్, నవంబర్ 19( ప్రజా జ్యోతి న్యూస్ ) మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విజయోత్సవాల సందర్భంగా ఇందిరా గాంధీ వ్యవసాయ ప్రతిభ పురస్కారాలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వ్యవసాయంలో విశేష సేవలు అందించినట్టువంటి వారికి పురస్కారాలు రాష్ట్ర వ్యాప్తంగా నలుగురికి అందించినారు. దీనిలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ మహిళా



సంఘానికి చెందిన మహిళా రైతు చిరుధాన్య పంటల్కెనటువంటి కొర్ర, సజ్జ, సామ, జొన్న మొదల్కెన పంటలను పండించి నందుకు గాను ఈ అవార్డును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చ్కెర్మన్ యం.కొందండ రెడ్డి మరియు ప్రజా ప్రతి నిదులందరు కలిసి జడల చంద్రమ్మ బిడకన్నె గ్రామ కి సత్కరించడం జరిగింది. ఈ అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమంలో మెట్లకుంట గ్రామానికి చెందిన సూర్యకళ, అర్జున్ నాయక్ తాండకు చెందిన చాంది బాయి, డిడియస్ సిబ్బంది జనరల్ నర్సమ్మ మరియు టి.మంజుల పాల్గొన్నారు.

# హైదరాబాద్ జర్నలిస్టుల యూనియన్ సభ్యత్వ నమోదు ప్రారంభం

### - ఈనెల 30వరకు సభ్యత్వ నమోదు

హైదరాబాద్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్- రి.నెం బి 2794,(తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్- టీడబ్ల్యూజేఎఫ్ అనుబంధం) యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నేడు రాష్ట్ర సచివాలయంలో ప్రారంభమయింది. ఈ కార్యక్రమానికి టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెచ్ యూజే అధ్యక్షుడు బి.అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు హెచ్ యుజే సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, టీడబ్ల్యూజేఎఫ్ అనుబంధ యూనియన్ గా కొనసాగుతున్న హెచ్ యూజే చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టిడబ్ల్యూజేఎఫ్, హెచ్ యూజే యూనియన్లు నిరంతరం కృషి చేస్తున్నాయని చెప్పారు. హైదరాబాద్ నగరంలోని జర్నలిస్టుల సమస్యలపై నికరంగా పనిచేసే యూనియన్ హెచ్ యుజే మాత్రమేనని మామిడి



సోమయ్య అన్నారు. హెచ్ యుజే అధ్యక్షుడు అరుణ్ కుమార్ మాట్లాడుతూ, చారిత్రాత్మకమైన హెచ్ యుజేకు జర్నలిస్టుల మద్దతు సంపూర్ణంగా ఉన్నదని చెప్పారు. ఈనెల 30వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. టిడబ్ల్యూ జే ఎఫ్ ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, మాట్లాడుతూ హెచ్ యు జే టీం కు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

జర్నలిస్టుల్లో విశ్వాసం నింపేలా హెచ్ యు జే పని చేయాలని టిడబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ అకాంక్షించారు. టిడబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాధిక మాట్లాడుతూ, సంఘంలో మహిళా జర్నలిస్టుల ప్రాధాన్యత పెరగాల్సి ఉందనీ,ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. తొలి సభ్యత్వాన్ని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్యకు హెచ్ యు జే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, బి. జగదీష్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ యు జే నాయకులు రాజశేఖర్, నవీన్, పద్మరాజు, నాగవాణి, ప్రశాంత్, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్ లో దొంగతనాలు చేసిన నేరస్తులను పట్టుకున్న పోలీసులు

### 6 తులాల బంగారు, రూ. 3,50,000/- విలువైన వస్తువులు జప్తు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్19:

:నారాయణపేట జిల్లా మద్దూర్ గ్రామంలో నివాసం ఉంటున్న పోతుల



లత భర్త పోతుల కృష్ణ అను దంపతులు రోజువారి పనుల నిమిత్తం వెళ్ళిపోగా అద్దెకు నివాసం ఉంటున్న ఇంట్లో బీరువాలో దాచి పెట్టిన బంగారు ఆభరణాలు అందజ 6.5 తులాలు గుర్తు తెలియని దొంగలు మద్యహ్నం సమయంలో దొంగలించుకొని పోయినారని తేది: 21.10.24 నాడు మద్దూర్ పోలీసు స్టేషన్ లో ఎఫ్ ఐ ఆర్.నెం.192/2024 యూ/ఎస్ 331(3),305 బి ఎన్ ఎస్ చట్టం క్రింద కేసు నమోదు చేసినారు.ఇట్టి కేసులో అనుమానితులుగా వున్నా ఏ-1 బోయ, తలారి నర్సిములు తండ్రి. లక్ష్మన్న వయస్సు: 32 సం// రాలు కులం బిసి- బోయ, వృత్తి: వ్యవసాయం, నివాసం.తాటికుంట గ్రామం మల్దకల్ మండలం జోగులాంబ గద్వాల్ జిల్లా మరియు బోయ ఏ తలారి నర్సిములు తండ్రి రాములు, వయస్సు: 30 సంవత్సరాలు, కులం బిసి- బోయ వృత్తి: వ్యవసాయం, నివాసం: తాటికుంట గ్రామం మల్దకల్ మండలం జోగులాంబ గద్వాల్ జిల్లా సాంకేతిక ఆధారాలతో పై ఇద్దరు నిందుతులను పట్టుకొనగా వారి నుండి

1. బంగారు మంగళ సూత్రం ( నలపూసల దండ) 2 తులాలు
2. రెండు బంగారు చైన్స్ ఒక్కొక్కటి తొలం బరువు కలిగినవి.



3. ఒక బంగారు ఒంకి ఉంగరం 4 గ్రాములు కలిగినది.
4. బంగారు కమ్మలు మరియు మాట్టీలు ఒక జత 5.7 గ్రాముల బరువు కలిగినవి.
5. ఒక బంగారు ముచ్చల హారం 9 గ్రాములు

నిందితులు వాడిన 3 సెల్ ఫోన్ లు మరియు ఒక బజాజ్ కంపినీకి చెందిన 150 సిసి పల్సర్ బైక్ బి.నెం:టి ఎస్ 33 జి 2411 ను స్వాదీన పర్చుకోనైనది.

పై ఇద్దరు నిందుతులు గతంలో ధన్వాడ మరియు నారాయణపేట్ పోలీస్ స్టేషన్ పరిదిలలో నేరాలు చేసినట్లుగా ఒప్పుకున్నారు. ఎ-1 నిందితుడు బోయ ఏ తలారి నర్సిములు గతంలో కొత్తకోట పి ఎస్ నుండి పి డీ యాక్ట్ లో జైలుకు వెళ్లి నాడు. ఎ-1 గతంలో మల్దకల్, గట్టు, అయిజా, అడ్డకల్, పానగల్ మరియు దేవర కద్ర పోలీస్ స్టేషన్ పరిదిలలో సుమారుగా 20 కేసులలో నిందితుడుగా వున్నాడు మంగళవారం రోజు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

## ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

ఎల్లారెడ్డి నవంబర్ -19(ప్రజా జ్యోతి )

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి స్వీట్లు పంచి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కురుమ సాయిబాబా మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు



లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్,మండల యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్, మైనారిటీ మండల అధ్యక్షులు గఫ్ఫార్, నాయకులు షేకవత్ అలీ,ప్రకాష్,మహిపాల్, అజ్మీరా నగేష్, సుదా సంజీవులు,మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కళాయాత్ర ప్రారంభం

### జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ రాహుల్ రాజ్

### డిసెంబర్ -7 దాకా కొనసాగనున్న కళాయాత్ర ఉత్సవాలు

మెదక్ ( ప్రజాజ్యోతి )జిల్లా నవంబర్ -19

ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని



ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయగా, కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు.

ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19-11-2024 నుంచి డిసెంబర్ 07-12-2024 జిల్లాలోని మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీలు, 21 మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై ప్రచారం చేయనున్నారు. మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో, ప్రతి మండలం నుంచి మూడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కళాయాత్ర మెదక్ జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, ప్రజల జీవన విధానాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్యక్రమాన్ని ప్రజలలో తీసుకువెళ్లడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు ఆర్టీసీ ఉచిత ప్రయాణం ద్వారా ఒక కోటి 62 లక్షల మంది మహిళలు బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం పొందగా, 53 కోట్ల 24 లక్షల రూపాయలు లబ్ధి చేకూరిందన్నారుగృహ జ్యోతి కార్యక్రమం ద్వారా 200యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ఉచిత కరెంటు మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 01 లక్ష 25 వేల 737 మంది వినియోగదారులకు చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా జిల్లాలో 31 కోట్ల 36 లక్షల సబ్సిడీ అందజేసింది.రైతు రుణమాఫీ, ఎంప్లాయిమెంట్ కార్డు, ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు, అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా మరమ్మతులు చేయడం జరిగిందన్నారు.

4359 మహిళా స్వయం సహాయక సంఘాలకు సుమారు 354 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని, స్త్రీ నిధి ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 28 కోట్ల రూపాయల రుణం, మైక్రో ఎంటర్ప్రైజెస్ లను 51 కోట్ల 20 లక్షలు రూపాయల వ్యయంతో పూర్తి చేయబడినవి. రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఐదు లక్షల రూపాయలు ఉన్న , దానిని 10 లక్షల రూపాయలకు పెంచిందన్నారు. జిల్లాలో 13,393 పేదల చికిత్సలు పొందగలిగారని వివరించారు. ఇందుకుగాను 32 కోట్ల తొమ్మిది లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది అన్నారు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని చెప్పారు. మహిళలకు 500 రూపాయలు వంట గ్యాస్ సబ్సిడీ ద్వారా అందించడం జరిగిందని 01 లక్ష 22 వేల 672 మంది వినియోగదారులకు గాను ,02 లక్షల 53,000 గ్యాస్ సిలిండర్లు అందించి 07 కోట్ల 18 లక్షల సబ్సిడీ అందించడం జరిగిందన్నారు.ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి పాలనయంత్రాంగం నిరంతర కృషి చేస్తుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.జిల్లాల సమగ్ర కుటుంబ సర్వే 1, లక్ష 50 వేల కుటుంబాలు సర్వే పూర్తయిందని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కే రామచంద్ర రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీసీ డిఎం సురేఖ,సంబంధిత తెలంగాణ సాంస్కృతిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరకు ఘనంగా నివాళి

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నివాళులర్పించారు. ఢిల్లీలోని శక్తి స్థల్‌లో ఉన్న ఇందిరా గాంధీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం జరిగిన సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు.

సందర్భంగా రాహుల్ తన నానమ్మతో ఉన్న అపురూప ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. తన గ్రాండ్‌మా ధైర్యం, ప్రేమ రెండింటికీ ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. ఆమె నుంచి ఎన్నో నేర్చుకున్నట్లు తెలిపారు. ఆమెతో ఉన్న జ్ఞాపకాలే తన బలం అని.. ఎల్లప్పుడూ అవే తనకు మార్గం చూపుతాయంటూ రాహుల్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.కాంగ్రెస్ నేత, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా

ప్రధాని నరేంద్రమోడీ.. నివాళులర్పించారు. దేశ్యాప్తంగా దివంగత ప్రధాని ఇందిరకునివాళి అర్పించారు. భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, కమలా నెహ్రూ దంపతులకు 1917, నవంబర్ 19న ఇందిరాగాంధీ జన్మించారు. 1960లో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలిగా ఎంపికయ్యారు. 1964 నుంచి 1966 వరకు సమాచార, ప్రసారశాఖ మంత్రిగా పని చేశారు. తండ్రి మరణం తర్వాత 1966 జనవరి నుంచి 1977 మార్చి వరకు భారత ప్రధానిగా కొనసాగారు. ఇందిరాగాంధీ దేశానికి మొదటి మహిళా ప్రధాని కావడం విశేషం. 1984 అక్టోబర్ 31న ఇందిరాగాంధీని ఆమె బాడీ గార్డులే కాల్చి చంపారు.



## కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్,నవంబర్19(ప్రజాజ్యోతి): కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాకిచ్చింది. వారి రెగ్యులరైజేషన్ చెల్లదని తీర్పునిచ్చింది. రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు తెలంగాణ హైకోర్టు షాకిస్తూ... సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను తెలంగాణ హైకోర్టు మంగళవారం నాడు కొట్టివేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని హైకోర్టు స్పష్టం చేసింది. జీవో 16 ద్వారా గత బిఆర్ఎస్ ప్రభుత్వం వేలాది మందిని రెగ్యులరైజ్ చేసింది. ముఖ్యంగా విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించింది. తాజాగా హైకోర్టు సంచలన తీర్పుతో రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగుల భవితవ్యం మళ్లీ ఆందోళనలో పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేసిన ఉద్యోగులను తిరిగి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా కొనసాగించాల్సి ఉంటుందని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పిటిషనర్లు తెలిపారు. అయితే దీనిపై హైకోర్టు నుంచి తమకు ఆర్డర్ కాపీ వస్తే స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16ను కెసిఆర్ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు. ఎన్నో ఏళ్లుగా సగం జీతానికే సేవలు అందిస్తున్నట్లుగుర్తించిన గత ప్రభుత్వం వారి సేవలను గుర్తించి జివో 16 ద్వారా రెగ్యులరైజ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవల్ని గుర్తించి, వారి ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయడానికి సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16 తీసుకొచ్చింది. దీని ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను కేసీఆర్ ప్రభుత్వం పర్మినెంట్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపింది. అయితే నియామక పరీక్షలు నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలి కానీ, నేరుగా వారిని రెగ్యూలరైజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధం అంటూ దాఖలైన పిటిషన్లను ధర్మాసనం మంగళవారం విచారించింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని పర్మినెంట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను హైకోర్టు కొట్టివేసింది. దాంతో రెగ్యూలరైజ్ అయిన ఉద్యోగులు మళ్లీ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మారను న్నారు. ఏళ్ల తరబడి పడుతున్న వారి కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయని చెబుతున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్ ద్వారా నిరుద్యోగులుగా ఉన్న తమకు ఉద్యోగాలు దక్కకుండా పోయాయని నిరుద్యోగులు ఆరోపిస్తూ పిటిషన్ వేశారు.

## నింగిలోకి దూసుకుపోయిన జీశాట్-20

మొదటిపేజీ తరువాయి..

. దీంతో స్పేస్ ఎక్స్ ద్వారా ఇస్రో ప్రయోగించింది. జీశాట్-20 శాటిలైట్ 14 ఏళ్ల పాటు సేవలు అందించనుంది. వాణిజ్య పరంగా ఇస్రో, స్పేస్‌ఎక్స్ మధ్య ఇదే తొలి ప్రయోగం అని చెప్పాలి. భారత్‌లోని మారుమూల ప్రాంతాలు, అండమాన్ నికోబార్, లక్షద్వీప్ లాంటి ద్వీపాల్లోనూ ఇంటర్నెట్ సేవలను అందించడమే ఈ ఉపగ్రహం యొక్క ప్రధాన లక్ష్యం. అంతేకాకుండా అడ్వాన్స్‌డ్ బ్యాండ్ ఫ్రీక్వెన్సీ లక్ష్యంగా ఇస్రో దీన్ని తయారు చేసింది. జీశాట్-ఎన్2 శాటిలైట్ ద్వారా విమానాల్లో వై-ఫై సేవలు మరింత విస్తృతం కాబోతున్నాయి.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967